నిజాల నిగ్గు తేల్చే
# చర్చ
తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను

నిజాల నిగ్గు తేల్చే చర్చ తెలుగు దిన పత్రిక

ప్రజా సమస్యలపై స్పందించే తత్వం మీకుందా..? సమాజంలో జరుగుతున్న అన్యాయాలకు, అక్రమాలకు అక్షర రూపమిచ్చి బాధితులకు అండగా నిలబడే ధైర్యం మీకుందా..? మీకోసమే చర్చ ఎదురుచూస్తోంది. కలం బలంతో ముందుకు సాగుదాం. తెలంగాణ వ్యాప్తంగా చర్చ దినపత్రికలో రాష్ట్రం, జిల్లాలు, నియోజకవర్గ, మండలాల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఉత్సాహవంతులైన యువతి, యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 99666 41155

తెలంగాణ , సంపుటి : 24 సంచిక : 25
ఆదివారం, అక్టోబర్ 19, 2025 , పేజీలు - 12 వెల: 2/-

## గ్లోబల్ మార్కెట్‌కు భారత్ సవాల్..

### స్వదేశీ చిప్‌ను ప్రదర్శించిన అశ్విని వైష్ణవ్



- ఢిల్లీలో ఎన్డీటీవీ వరల్డ్ సమ్మిట్‌లో మాట్లాడిన కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్
- స్వదేశీయంగా తయారైన సెమీకండక్టర్ వేఫర్‌ను సభలో ప్రదర్శన
- భారతదేశ డేటా దేశ సరిహద్దుల లోపలే ఉండాలని స్పష్టీకరణ
- అత్యంత సంక్లిష్టమైన 2 నానోమీటర్ల చిప్‌లను డిజైన్ చేస్తున్న భారత్
- ప్రపంచ చిప్ డిజైనర్లలో 20 శాతం మంది మన దేశంలోనే ఉన్నారని వెల్లడి

ఢిల్లీ : భారతదేశపు సాంకేతిక సత్తాను ప్రపంచానికి చాటిచెబుతూ కేంద్ర ఐటీ, కమ్యూనికేషన్ల శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కీలక ప్రకటన చేశారు. అత్యంత సంక్లిష్టమైన 2 నానోమీటర్ల సెమీకండక్టర్ చిప్‌లను మన దేశంలోనే డిజైన్ చేస్తున్నామని, ఈ రంగంలో ప్రపంచ మార్కెట్‌ను శాసించే సత్తా భారత్‌కు ఉందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఢిల్లీలో జరిగిన 'ఎన్డీటీవీ వరల్డ్ సమ్మిట్'లో మిగతా 2లో...

## భారత్-పాక్ సరిహద్దుల్లో బండి సంజయ్ పర్యటన..

### పంజాబ్ వరద బాధితులకు హామీ

హైదరాబాద్,అక్టోబర్18: పంజాబ్ రాష్ట్రంలో వరదల కారణంగా తీవ్రంగా నష్టపోయిన ప్రాంతాల్లో కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ పర్యటించారు. పాకిస్థాన్ సరిహద్దుల్లోని గురుదాస్‌పూర్ జిల్లా నంగ్లీతో పాటు పలు గ్రామాల్లో ఆయన పర్యటించారు. పంజాబ్‌లో భారీ వర్షాలు, వరదల కారణంగా 2 వేలకు పైగా గ్రామాలు నీట మునిగాయి. మిగతా 2లో...






# తల్లిదండ్రులను పట్టించుకోని ఉద్యోగులపై చర్యలు

## త్వరలోనే చట్టం తీసుకుని వచ్చి వారిని ఆదుకుంటాం

- ఉద్యోగుల జీతాల్లో కోత విధించి తల్లిదండ్రులకు అందచేస్తాం
- త్యాగాల పునాదుల మీద ఏర్పడ్డ తెలంగాణ రైజింగ్‌లో భాగస్వాములు కండి
- గ్రూప్-2 అభ్యర్థులకు ఉద్యోగ పత్రాలు అందచేసిన సిఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్,అక్టోబర్18: నిస్సహాయకులకు సహాయం అందించడమే మన బాధ్యత అని గ్రూప్-2 ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. తల్లిదండ్రులు, పుట్టి పెరిగిన ఊరును అభివృద్ధి చేసుకోవడం మన బాధ్యత.. మీరందరూ అందుకు అంకితమవుతారని పూర్తి విశ్వాసం ఉందని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఉద్యోగార్థులు ఎవరైనా తల్లిదండ్రులను పట్టించుకోకపోతే .. మీ జీతంలో 10 నుంచి 15శాతం కోత విధించి తల్లిదండ్రుల ఖాతాలో వేస్తానని అన్నారు. ఒకటో తేదీ మీ జీతం ఎలా వస్తుందో.. అలాగే మీ తల్లిదండ్రుల అకౌంట్‌లో ఒకటో తేదీన పడుతుంది. దీని కోసం త్వరలో చట్టం తీసుకొస్తాం అని సీఎం రేవంత్ రెడ్డి సంచలన ప్రకటన చేశారు. హైదరాబాద్ శిల్ప కళావేదికలో జరిగిన కార్యక్రమంలో గ్రూప్-2 ఉద్యోగాలకు ఎంపికైన 783 మంది అభ్యర్థులకు సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మిగతా 2లో...

## ఎపి ఉద్యోగులకు దీపావళి కానుక

- పెండింగ్‌లో ఒక డిఎ ఇవ్వడానికి అంగీకారం
- ఉద్యోగాల సంఘాల నేతలతో భేటీలో చంద్రబాబు
- గత ప్రభుత్వం అన్నీ పెండింగ్‌లో పెట్టిందని విమర్శ



అమరావతి,అక్టోబర్ 18: రాష్ట్రాభివృద్ధిలో ఉద్యోగుల పాత్ర కీలకమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఉద్యోగ సంఘాల నేతలు, మంత్రులతో ఉండవల్లిలోని నివాసంలో సీఎం సమావేశమయ్యారు. అనంతరం సీఎం మీడియాతో మాట్లాడారు. ఉద్యోగులకు ఒక డీఏ ఇవ్వాలని నిర్ణయించాం. నవంబరు ఒకటిన వారి ఖతాల్లో జమ చేస్తాం. ప్రభుత్వంపై ప్రతి నెలా రూ.160 కోట్ల అదనపు భారం పడుతుంది. మిగతా 2లో...

## తెలంగాణలో వైద్య విద్యార్థులకు తీపి కబురు...

### భారీగా పెరిగిన ప్రభుత్వ పీజీ సీట్లు

- ప్రభుత్వ పీజీ వైద్య కళాశాలల్లో 102 ఎండీ సీట్ల పెంపు
- ఆమోదం తెలుపుతూ జాబితా విడుదల చేసిన ఎన్ఎంసీ
- మొత్తం 1376కు చేరిన ప్రభుత్వ పీజీ సీట్ల సంఖ్య
- అత్యధికంగా హైదరాబాద్ ఈఎస్ఐ లో 23 సీట్ల పెంపు
- ఆర్థోపెడిక్స్, పీడియాట్రిక్స్ వంటి కీలక విభాగాల్లో పెరిగిన సీట్లు
- మరో 50 డీఎన్‌బీ సీట్ల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు


2లో.

## భగ్గుమన్న పాక్-ఆఫ్ఘన్

### ఆఫ్ఘన్‌తో సంబంధాలు తెంచుకుంటున్నట్లు పాక్ ప్రకటన

- భారత్‌కు ఆఫ్ఘనిస్థాన్ తొత్తుగా మారిందన్న పాక్ రక్షణ మంత్రి
- పాక్‌లో నివసిస్తున్న ఆఫ్ఘన్లు వెంటనే దేశం విడిచి వెళ్లాలని ఆదేశం
- సరిహద్దు ఘర్షణలు, వైమానిక దాడుల నేపథ్యంలో ముదిరిన వివాదం

పాకిస్థాన్: పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు తారస్థాయికి చేరాయి. ఆఫ్ఘనిస్థాన్‌తో ఇకపై ఎలాంటి సంబంధాలు కొనసాగించబోమని పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ సంచలన ప్రకటన చేశారు. కాబూల్ ప్రభుత్వం.. భారత్, తెహ్రీక్-ఇ-తాలిబన్ మిగతా 2లో...



# బిసి బంద్ విజయవంతం



- ర్యాలీలు..రాస్తారోకోలతో ఆందోళన
- బస్ డిపోల ముందు నేతల బైఠాయింపు
- బస్సుల బందుతో ప్రయాణికుల ఇబ్బంది
- బంద్‌లో పాల్గొన్న రాజకీయ పార్టీల నేతలు

హైదరాబాద్,అక్టోబర్18 : బీసీలకు రిజర్వేషన్లలో న్యాయమైన వాటా కోసం బీసీ ఐకాస చేపట్టిన బంద్ తెలంగాణవ్యాప్తంగా ప్రశాంతంగా కొనసాగింది. అత్యవసర సేవలు రంగాలన్నీ బంద్ పాటించాయి. మిగతా 2లో...



## జీఎస్టీ సంస్కరణలతో దేశంలో కొనుగోళ్ల జోరు

- అనుకున్న దాన్ని మించి ప్రజలకు మేలు
- మీడియాతో ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్


2లో.

## సొంత నిర్ణయాలను పక్కన పెట్టండి

- ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా సాగండి
- విధి నిర్వహణలో అలసత్వం తగదని గుర్తించండి
- అధికారులకు సిఎం రేవంత్ హెచ్చరిక లాంటి సూచన


2లో.

# తెలంగాణలో వైద్య విద్యార్థులకు తీపి కబురు..

## భారీగా పెరిగిన ప్రభుత్వ పీజీ సీట్లు




తెలంగాణలో పోస్ట్-గ్రాడ్యుయేట్ (పీజీ) వైద్య విద్యను అభ్యసించాలనుకునే విద్యార్థులకు జాతీయ వైద్య కమిషన్ (ఎన్ఎంసీ) శుభవార్త అందించింది. రాష్ట్రంలోని 9 ప్రభుత్వ వైద్య కళాశాలల్లో కొత్తగా 102 ఎండీ సీట్లను పెంచుతూ శుక్రవారం కీలక ప్రకటన విడుదల చేసింది. ఈ నిర్ణయంతో ప్రభుత్వ కళాశాలల్లో మొత్తం పీజీ సీట్ల సంఖ్య 1,274 నుంచి 1,376కు పెరిగింది. ఇది వైద్య విద్య ఆశావహులకు గొప్ప అవకాశంగా నిపుణులు అభివర్ణిస్తున్నారు.
తాజాగా పెరిగిన సీట్లలో హైదరాబాద్‌లోని ఈఎస్ఐ ఆసుపత్రి కళాశాలకు అత్యధికంగా 23 సీట్లు కేటాయించారు. ఆ తర్వాత నల్గొండ వైద్య కళాశాలకు 19, రామగుండం, సూర్యాపేట కళాశాలలకు చెరో 16 సీట్లు లభించాయి. నిజామాబాద్, సిద్దిపేటలలో ఎనిమిది చొప్పున, ఉస్మానియా, నిమ్స్, మహబూబ్‌నగర్‌లలో నాలుగేసి చొప్పున సీట్లు పెరిగాయి. మొత్తం 16 ఎండీ కోర్సుల్లో ఈ సీట్ల పెంపు జరిగింది. ముఖ్యంగా ఆర్థోపెడిక్స్‌లో 16, పీడియాట్రిక్స్‌లో 14, అనస్థీషియాలో 12, గైనకాలజీలో 10 సీట్లు పెరిగాయి. ఉస్మానియా ఆసుపత్రిలో కొత్తగా ఎండీ హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ విభాగంలో 4 సీట్లకు అనుమతి లభించింది.
రాష్ట్ర ప్రభుత్వం వైద్య విద్యను బలోపేతం చేసేందుకు మరిన్ని చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా, ఈ ఏడాది మరో 50 డీఎన్‌బీ (డిప్లొమేట్ ఆఫ్ నేషనల్ బోర్డ్) పీజీ సీట్లను ఏర్పాటు చేయడానికి కసరత్తు ప్రారంభించింది. భద్రాచలం, గజ్వేల్, కింగ్‌కోఠి, మిర్యాలగూడ, పెద్దపల్లి ఏరియా ఆసుపత్రుల్లో రేడియాలజీ, జనరల్ మెడిసిన్ వంటి కీలక విభాగాల్లో ఈ సీట్లను తీసుకురావాలని వైద్య ఆరోగ్య శాఖ భావిస్తోంది. ఇదే క్రమంలో, వరంగల్‌లోని కాకతీయ మెడికల్ కాలేజీ (కేఎంసీ)లో సూపర్ స్పెషాలిటీ (డీఎం) సీట్ల పెంపునకు సంబంధించిన ప్రతిపాదనలు కూడా ఎన్ఎంసీకి పంపినట్లు తెలిసింది. వీటికి త్వరలోనే అనుమతి లభిస్తుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ చర్యల ద్వారా రాష్ట్రంలో స్పెషలిస్ట్ వైద్యుల కొరతను అధిగమించి, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించవచ్చని ప్రభుత్వం యోచిస్తోంది.

# గ్లోబల్ మార్కెట్‌కు భారత్ సవాల్..

**(మొదటి పేజి తరువాయి)**
ప్రసంగించిన ఆయన, స్వదేశీయంగా అభివృద్ధి చేసిన ఒక సెమీకండక్టర్ వేఫర్‌ను చేతిలోకి తీసుకుని ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ప్రపంచంలోని మొత్తం గ్లోబల్ చిప్ డిజైన్ ఇంజనీర్లలో ఇప్పటికే 20 శాతం మంది మన దేశంలోనే ఉన్నారు. ఇది మనకు ఒక ప్రత్యేకమైన బలాన్ని ఇచ్చింది. గతంలో 5 లేదా 7 నానోమీటర్ల చిప్‌లను డిజైన్ చేసేవాళ్ళం. కానీ ఇప్పుడు అత్యంత చిన్నవి, సంక్లిష్టమైనవి అయిన 2 నానోమీటర్ల చిప్‌లను ఇక్కడే డిజైన్ చేస్తున్నాం" అని వివరించారు. చిప్ తయారీ అనేది ఎంత క్లిష్టమైన ప్రక్రియో ఆయన సులభంగా పోల్చి చెప్పారు. "ఒక చిన్న వేఫర్‌పై ఒక పూర్తి నగరాన్ని నిర్మించడం లాంటిది ఈ ప్రక్రియ. దానికి దాని సొంత ప్లంబింగ్, హీటింగ్, ఎలక్ట్రికల్ నెట్‌వర్క్, సర్క్యూట్‌లు అన్నీ ఉంటాయి. చిప్‌లోని సర్క్యూట్‌లు మానవ వెంట్రుక కంటే 10,000 రెట్లు చిన్నవిగా ఉంటాయి" అని తెలిపారు. చిప్ తయారీ పరిశ్రమలో ఐదు నిమిషాలు విద్యుత్ సరఫరా నిలిచిపోతే 200 మిలియన్ డాలర్ల నష్టం వాటిల్లుతుందని ఒకరు తనతో చెప్పిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు.
అదేవిధంగా, డేటా సార్వభౌమాధికారం ప్రాముఖ్యతను వైష్ణవ్ నొక్కిచెప్పారు. "డేటాయే కొత్త ఆయిల్. డేటా సెంటర్లు కొత్త రిఫైనరీలు. నేటి ఆర్థిక వ్యవస్థలో రూపుదిద్దుకుంటున్న ఈ కొత్త ఆర్థికశక్తిపై మనకే నియంత్రణ ఉండాలి. మన దేశంలోని ప్రతిభావంతులకు ఇక్కడే అవకాశాలు లభించేలా చూడాలి" అని ఆయన స్పష్టం చేశారు. భారతదేశానికి సంబంధించిన డేటా భౌగోళికంగా దేశ సరిహద్దుల్లోపలే ఉండాలని ఆయన గట్టిగా చెప్పారు. డిజిటల్ క్రెడిట్, వేగవంతమైన మొబైల్ డేటా, లార్జ్ లాంగ్వేజ్ మోడల్స్ (ఎల్ఎల్ఎమ్) వంటివి భారతదేశ డిజిటల్ వృద్ధి ప్రస్థానంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని అశ్విని వైష్ణవ్ తన ప్రసంగంలో పేర్కొన్నారు.

# బిసి బంద్ విజయవంతం

**(మొదటి పేజి తరువాయి)**
ఈ బంద్‌కు రాష్ట్రంలోని కాంగ్రెస్, భాజపా, భారత రాష్ట్ర సమితి, సీపీఐ, సీపీఎం, టీజేఎస్, సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ, మావోయిస్టు పార్టీలతోపాటు ఎమ్మార్పీఎస్, మాలమహానాడు, ఆదివాసీ, గిరిజన, మైనార్టీ, విద్యార్థి, ప్రజాసంఘాలు మద్దతు ప్రకటించాయి. అయితే బస్సుల బందుతో ప్రయాణి కులు ఇబ్బంది పడ్డారు. గ్రామాలకు వెళ్లాలనుకున్న వారు ఇబ్బందులు పడ్డారు. దీంతో బంద్ పట్ల వారు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. బంద్‌కు మద్దతుగా బీసీ సంఘాలు నిరసన చేపట్టాయి. జిల్లా కేంద్రాల్లోని ఆర్టీసీ డిపోల ముందు బీసీ సంఘాలు ఆందోళనకు దిగాయి. డిపోల నుంచి బస్సులు బయటకు రాకుండా ఎక్కడికక్కడ నేతలు అడ్డుకుంటున్నారు. బంద్‌లో పాల్గొని దుకాణాలు, వ్యాపార సంస్థలు మద్దతు తెలుపుతున్నాయి. బంద్ కారణంగా హైదరాబాద్‌లో పలు చోట్ల ఆర్టీసీ బస్సులు డిపోలకే పరిమిత మయ్యాయి. ఉప్పల్, చెంగిచర్ల డిపోల నుంచి బస్సులు బయటకు రాకుండా నేతలు అడ్డుకున్నారు. కూకట్‌పల్లి బస్ డిపోలో దాదాపు 125 ఆర్టీసీ బస్సులు నిలిచిపోవడంతో ప్రజా రవాణా పూర్తిగా స్తంభించిపోయింది. బంద్ కారణంగా రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారాయి. బీసీ బంద్ నేపథ్యంలో దిల్‌సుఖ్‌నగర్‌లో ఉద్రిక్తత చోటుచేసుకుంది. దిల్‌సుఖ్‌నగర్‌లోని ఆర్టీసీ బస్ డిపోల ఎదుట, రోడ్లపై నేతలు బైఠాయించి బస్సులు నడవకుండా అడ్డుకున్నారు. కాంగ్రెస్ సహా ఇతర పార్టీల నేతలు, కులసంఘాల నేతలు, కార్యకర్తలు బంద్‌లో పాల్గొన్నారు. బీసీ సంఘాల నేతలు, పోలీసులకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. సికింద్రాబాద్‌లో బీసీ బంద్ కార్యక్రమంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే గణేశ్‌తో కలిసి మంత్రి కొండా సురేఖ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. సికింద్రాబాద్‌లోని జూబ్లీ బస్టాండ్ వద్ద జరిగిన ధర్నాలో భాజపా ఎంపీ ఈటల రాజేందర్ పాల్గొన్నారు. ఎంజీబీఎస్ వద్ద తెలంగాణ బీసీ ఐకాస నేతలు బైఠాయించి బస్సులను అడ్డుకున్నారు. మహబూబ్‌నగర్ ఆర్టీసీ డిపో ముందు ధర్నాలో భారత రాష్ట్ర సమితి నేత శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు. నిజామాబాద్, వికారాబాద్ ఆర్టీసీ డిపోల ముందు నేతలు ఆందోళనకు దిగారు. తెలంగాణ వ్యాప్తంగా బీసీ సంఘాల బంద్‌తో ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఆర్టీసీ బస్సులు డిపోలకే పరిమితమయ్యాయి. వరంగల్‌లో పలు బస్టాండ్లు వెలవెలబోయాయి. బంద్‌లో పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొని నిరసన వ్యక్తం చేశారు. బీసీ ఐకాస చేపట్టిన బంద్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ప్రశాంతంగా సాగింది. అత్యవసర సేవలు మినహా మిగతా రంగాలన్నీ బంద్ పాటించాయి. పలు చోట్ల నాయకులు నిరసనలు, ర్యాలీలు చేపట్టారు. మరోవైపు బంద్‌ను శాంతియుతంగా నిర్వహించుకోవాలని డీజీపీ సూచించడంతో ఎక్కడా అవాంఛనీయ ఘటనలు జరగలేదు. హైదరాబాద్ అంబర్‌పేట్ ప్రాంతంలో బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ.. బీసీ సంఘాల నాయకులు బంద్ చేపట్టారు. ఈ బంద్‌కు కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు ప్రకటించింది. అయితే బంద్
నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పార్టీ సీనియర్ నేత వి.హనుమంతరావు పాల్గొన్నారు. వి.హనుమంతరావుతో సహా కాంగ్రెస్ నేతలు బ్యానర్లు, ప్లకార్డులు పట్టుకుని నినాదాలు చేస్తూ.. ర్యాలీగా ముందుకు సాగారు. ఈ నేపథ్యంలో ర్యాలీలో వి.హనుమంతరావు ప్లెక్సీ పట్టుకుని నడుస్తుండగా.. అది అడ్డువచ్చి కిందపడిపోయారు. వెంటనే స్పందించిన కాంగ్రెస్ నేతలు వి.హనుమంతరావును పైకి లేపారు. అనంతరం ర్యాలీ యథావిధిగా కొనసాగింది. వి.హనుమంతరావు కొద్దిసేపు విశ్రాంతి తీసుకుని అనంతరం ర్యాలీలో పాల్గొన్నారు. కాగా, బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలి, కేంద్ర ప్రభుత్వం బీసీ బిల్లు పాస్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# జీఎస్టీ సంస్కరణలతో దేశంలో కొనుగోళ్ల జోరు

న్యూఢిల్లీ,అక్టోబర్18
ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త జీఎస్టీ సంస్కరణల వల్ల దేశంలో కొనుగోళ్లు పెరుగుతున్నాయని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. తాము అనుకున్న దానికన్న ఎక్కువగానే ప్రజలకు మేలు జరుగుతోందన్నారు. దసరా సమయంలో ప్రజలు రికార్డు స్థాయిలో చేసిన కొనుగోళ్ల ద్వారా సంస్కరణల ప్రభావం కనిపిస్తోందని చెప్పారు. జీఎస్టీ 2.0పై కేంద్రమంత్రులు నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. సెప్టెంబర్ 22న తీసుకువచ్చిన సంస్కరణల వల్ల వినియోగదారుల్లో కొనుగోలు శక్తి పెరిగిందన్నారు. జీఎస్టీ 2.0 ద్వారా ప్రజలు ఊహించిన దానికంటే ఎక్కువ పన్ను తగ్గింపులు చేపట్టామన్నారు. అందువల్లే వినియోగదారులు ఆశించిన దానికంటే ఎక్కువ ప్రయోజనాలను పొందుతున్నారన్నారు. జీఎస్టీ సంస్కరణలపై నిర్వహించిన కార్యక్రమంలో కేంద్ర మంత్రులు పీయూష్ గోయల్ (ఖతాబీబర ఉనాజీ), అశ్వినీ వైష్ణవ్ పాల్గొన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువచ్చిన జీఎస్టీ సంస్కరణలతో దేశమంతా పండగ వాతావరణం నెలకొందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సంస్కరణలు దేశ ప్రజలకు ప్రధాని మోదీ ఇచ్చిన దీపావళి కానుక అని పీయూష్ గోయల్ అన్నారు. జీఎస్టీ డబుల్ ధమాకాతో మోదీ దేశప్రజల ఇంటికి లక్ష్మీదేవిని తీసుకువచ్చారన్నారు. జీఎస్టీ సంస్కరణలు అన్ని రంగాల్లో ఉత్సాహాన్ని తీసుకువచ్చాయని..వీటితో దేశంలోని అన్ని రంగాలు లాభపడతాయని విశ్వాసం వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ జీఎస్టీ సంస్కరణ సమయంలో దేశంలో వినియోగం, డిమాండ్ ఎలా పెరుగుతుందనే దాని గురించి అనేక అంచనాలు రూపొందించినట్లు తెలిపారు. ఈ సంస్కరణల కారణంగా దేశంలో వినియోగం పెరుగుతోందని.. ఈ ఏడాది
దాదాపు రూ.20 లక్షల కోట్ల అదనపు వినియోగం జరిగే అవకాశం ఉందని అన్నారు. అమెరికాకు స్మార్ట్‌ఫోన్‌లను ఎగుమతి చేయడంలో భారత్ తన పొరుగు దేశాన్ని అధిగమించిందని చైనాను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఇది దేశం సాధించిన అతిపెద్ద విజయమన్నారు. స్మార్ట్‌ఫోన్లు తయారు చేసే పలు అతిపెద్ద కంపెనీలు వాటి తయారీలో దాదాపు 20శాతాన్ని భారత్‌లోనే చేపడుతున్నాయని పేర్కొన్నారు.

## తల్లిదండ్రులను పట్టించుకోని ఉద్యోగులపై చర్యలు

సీఎస్ రామకృష్ణారావు, మంత్రి పొన్నం ప్రభాకర్.. చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ...శ్రీకాంతాచారి, వేణుగోపాల్‌రెడ్డి, ఈషాన్‌రెడ్డి, యాదయ్య లాంటి యువ విద్యార్థులు తమ జీవితాలను ధారపోసి.. ఆత్మబలిదానాలతో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారు. యూనివర్సిటీల్లో ఉంటూ వేలాది మంది విద్యార్థులు తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారు. కానీ, ఆనాటి రాజకీయ పార్టీల నాయకులు.. నీళ్లు, నిధులు, నియామకాలనే నినాదాన్ని, తెలంగాణ ప్రజల బలమైన ఆకాంక్షను ఆయుధంగా మార్చుకొని పదేళ్లు రాష్ట్రంలో అధికారాన్ని చెలాయించారు. కానీ, నిరుద్యోగుల సమస్యలను పట్టించుకోలేదు. వాళ్ల కుటుంబ సభ్యులు, బంధువర్గాన్ని ఆగర్భ శ్రీమంతులు చేయటం కోసమే పదేళ్లు పరిపాలన సాగింది. ప్రజల గురించి ఆలోచించి ఉంటే కాళేశ్వరం..కూలేశ్వరం అయి ఉండేది కాదు. రూ.లక్ష కోట్లతో కట్టిన ఒక ప్రాజెక్టు మూడేళ్లకే కూలిన ఘటన ప్రపంచంలో ఎక్కడా జరగలేదన్నారు. తన ఫామ్‌హౌజ్‌లో ఎకరా పంటపై రూ.కోటి ఆదాయం వస్తుందని ఒక పెద్దాయన చెప్పారు. ఎకరాపై రూ.కోటి ఆదాయం వచ్చే విద్యను యువత, ప్రజలకు ఎందుకు ఇవ్వలేదో చెప్పాలన్నారు. అలాంటి ప్రయోగం రైతులకు చెబితే రైతులంతా బాగుపడేవారు కాదా అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ప్రాధాన్యం ఇచ్చింది. ప్రభుత్వ పాఠశాలలో చదివిన నేను ఈ స్థాయిలో ఉన్నానంటే మీ ఆశీర్వాదాలే కారణం. రూ.3కోట్లు తీసుకుని గ్రూప్-1 ఉద్యోగం ఇచ్చారని గత పాలకులు ఆరోపణలు చేశారు. పేదింటి బిడ్డలు రూ.3 కోట్లు ఇచ్చి ఉద్యోగం కొనగలరా? కష్టపడి చదివిన వారిని అవమానించేలా మాట్లాడారు. రాజకీయ చౌకబారు విమర్శలు విమర్శలు ఎదుర్కొన్నప్పుడు చాలా ఆవేదన కలిగింది. గతంలో ఎన్నడూ జరగని కులగణన.. కాంగ్రెస్ పోరాటం వల్లే త్వరలో సాధ్యం కానుందని రేవంత్‌రెడ్డి అన్నారు. అమరుల ఆశయ సాధనపై వాళ్లు ఆలోచన చేసి ఉంటే మీకు ఎనిమిదేళ్ల క్రితమే ఉద్యోగాలు వచ్చేవి. వాళ్ల కుటుంబంలో పదవులు భర్తీ చేసుకున్నారు తప్ప, గ్రూప్ 2 ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వలేదు. పదిహేనేళ్లుగా గ్రూప్ 1 ఉద్యోగాల భర్తీ జరగలేదంటే, ఇంతకంటే దౌర్భాగ్యం మరొకటి ఉంటుందా? ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే

## ఏపీ అభివృద్ధి అజెండాగా..

# మంత్రి లోకేశ్ ఆస్ట్రేలియా పర్యటన

**(మొదటి పేజి తరువాయి)**
ఆంధ్రప్రదేశ్‌లో మానవ వనరులు, సాంకేతిక రంగాల్లో అభివృద్ధిని ప్రశంసించిన ఆస్ట్రేలియా ప్రభుత్వం, తమ 'స్పెషల్ విజిట్స్ ప్రోగ్రామ్'లో పాల్గొనాల్సిందిగా మంత్రి లోకేశ్ ను ఆహ్వానించింది. ఈ మేరకు ఆస్ట్రేలియా హైకమిషనర్ ఫిలిప్ గ్రీన్ ఇటీవలే ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. ఈ పర్యటనలో భాగంగా మంత్రి లోకేశ్ ప్రధానంగా రెండు కీలక అంశాలపై దృష్టి సారించనున్నారు. నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖపట్నంలో జరగనున్న సీఐఐ భాగస్వామ్య సదస్సుకు పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో ఆస్ట్రేలియాలోని సిడ్నీ, మెల్‌బోర్న్ నగరాల్లో రోడ్ షోలు నిర్వహించనున్నారు. దీంతోపాటు అక్కడి ప్రముఖ విశ్వవిద్యాలయాలను సందర్శించి, అధునాతన విద్యావిధానాలు, నైపుణ్యాభివృద్ధి శిక్షణపై అధ్యయనం చేయనున్నారు. పర్యటనలో భాగంగా లోకేశ్ ఆస్ట్రేలియాలోని పలువురు కేంద్ర, రాష్ట్ర మంత్రులతో సమావేశమవుతారు. స్కిల్స్ అండ్ ట్రైనింగ్ మంత్రి ఆండ్రూ గిల్స్, ఇన్నొవేషన్ అండ్ టెక్నాలజీ మంత్రి అనౌలాక్ చాంతివోంగ్, విక్టోరియన్ స్కిల్స్ మంత్రి బెన్ కరోల్ వంటి ప్రముఖులతో భేటీ కానున్నారు. అలాగే, బిజినెస్ కౌన్సిల్ ఆఫ్ ఆస్ట్రేలియా, ఆస్ట్రేలియా ఇండియా బిజినెస్ కౌన్సిల్ ప్రతినిధులు, వివిధ రంగాల పారిశ్రామికవేత్తలతో సమావేశమై రాష్ట్రంలో పెట్టుబడి అవకాశాలను వివరిస్తారు. వీటితో పాటు యూనివర్సిటీ ఆఫ్ న్యూసౌత్ వేల్స్, వెస్ట్రన్ సిడ్నీ యూనివర్సిటీ, గ్రిఫిత్ యూనివర్సిటీ, యూనివర్సిటీ ఆఫ్ మెల్‌బోర్న్ వంటి ప్రముఖ విద్యాసంస్థలను సందర్శిస్తారు. రాష్ట్రంలో క్రీడా మౌలిక సదుపాయాల కల్పనపై కూడా ఈ పర్యటనలో దృష్టి సారించనున్నారు. ఏపీలో అత్యాధునిక స్పోర్ట్స్ స్టేడియం నిర్మాణంపై అక్కడి ప్రముఖ ఆర్కిటెక్ట్‌లతో చర్చలు జరపడంతో పాటు మెల్‌బోర్న్, విక్టోరియా క్రికెట్ మైదానాలను పరిశీలిస్తారు. ఈ నెల 19న సిడ్నీలో జరిగే తెలుగు ప్రవాసుల సమావేశంలో కూడా ఆయన పాల్గొంటారు. 24వ తేదీ రాత్రికి తన పర్యటన ముగించుకుని, 25న తిరిగి హైదరాబాద్ చేరుకుంటారు.

# సొంత నిర్ణయాలను పక్కన పెట్టండి

## అధికారులకు సిఎం రేవంత్ హెచ్చరిక లాంటి సూచన

**హైదరాబాద్,అక్టోబర్ 18:** సొంత నిర్ణయాలను పక్కన పెట్టండి, ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా సాగండి..విధి నిర్వహణలో అలసత్వం తగదని గుర్తించండి అంటూ అధికారులకు సిఎం రేవంత్ హెచ్చరిక లాంటి సూచన చేశారు. పథకాలు, అభివృద్ధి పనుల అమల్లో నిర్లక్ష్యాన్ని సహించేది లేదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటై రెండేళ్లు గడుస్తున్నా.. కొందరు అధికారుల పనితీరులో ఇంకా మార్పు రాలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. సీఎస్ రామకృష్ణారావు, సీఎంవో కార్యదర్శులతో సీఎం రేవంత్ శనివారం సమావేశమయ్యారు. కొందరు ముఖ్య కార్యదర్శులు, విభాగాధిపతుల పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇంకా పాతపద్ధతిలోనే పోతామంటే కుదరదని అన్నారు. అధికారులు అలసత్వం వీడి అభివృద్ధి పనులపై దృష్టిసారించాలని హితవు పలికారు. సొంత నిర్ణయాలతో అధికారులు ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకురావొద్దని సూచించారు. అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేస్తేనే పనులు వేగవంతమవుతాయని, ప్రజలకు మేలు జరిగే నిర్ణయాలు, కార్యక్రమాలకు ప్రాధాన్యమివ్వాలని దిశానిర్దేశర చేశారు. ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పించుకొని, పనుల పురోగతిని సమీక్షించాలన్నారు. కీలక దస్త్రాలు, పనులు ఎక్కడా ఆగిపోవడానికి వీల్లేదు. కేంద్రం నుంచి గ్రాంట్లు, నిధులు రాబట్టుకునే కార్యాచరణను వెంటనే చేపట్టాలి. ఇకపై సీఎస్, సీఎంవో అధికారులు ప్రతివారం నివేదికలు అందించాలని సీఎం ఆదేశించారు.

# భగ్గుమన్న పాక్-ఆఫ్ఘన్

**(మొదటి పేజి తరువాయి)**
పాకిస్థాన్ (టీటీపీ) ఉగ్రవాద సంస్థతో కలిసి తమ దేశంపై కుట్ర పన్నుతోందని ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. పాకిస్థాన్‌లో నివసిస్తున్న ఆఫ్ఘన్లందరూ తక్షణమే తమ స్వదేశానికి తిరిగి వెళ్లాలని ఆయన ఆదేశించారు. ఈ మేరకు ఖవాజా ఆసిఫ్ సోషల్ మీడియా వేదికగా మాట్లాడుతూ... "ఒకప్పుడు మా ఆశ్రయంలో తలదాచుకున్న కాబూల్ పాలకులు, ఇప్పుడు భారత్ ఒడిలో కూర్చుని మాపై కుట్ర చేస్తున్నారు. ఇకపై శాంతి చర్చలు, విజ్ఞప్తులు ఉండవు. ఉగ్రవాదం ఎక్కడి నుంచి పుట్టుకొచ్చినా, వారు భారీ మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుంది" అని హెచ్చరించారు. ఇటీవల తాలిబన్ విదేశాంగ మంత్రి అమీర్ ఖాన్ ముత్తఖీ భారత్‌లో ఆరు రోజుల పాటు పర్యటించిన నేపథ్యంలో పాక్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. ఇరు దేశాల మధ్య 48 గంటల కాల్పుల విరమణ ముగిసిన వెంటనే పాక్ మంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు. అయితే, ఉద్రిక్తతలను తగ్గించేందుకు ఇరు దేశాల ప్రతినిధులు ఖతార్‌లోని దోహాలో సమావేశం కానున్న నేపథ్యంలో కాల్పుల విరమణను పొడిగించినట్లు తెలుస్తోంది.

# ఎపి ఉద్యోగులకు దీపావళి కానుక

**(మొదటి పేజి తరువాయి)**
పోలీసులకు ఈఎల్.. ఒక ఇన్‌స్టాల్ మెంట్ ఇస్తాం. 60 రోజుల్లోపు ఉద్యోగుల మెడిక్లెయిమ్ సిస్టమ్ స్ట్రీమ్‌లైన్ చేస్తాం. ఆర్టీసీ ఉద్యోగులకు ఒక ప్రమోషన్ పెండింగ్‌లో ఉంది.. అది కూడా క్లియర్ చేస్తాం అని సీఎం తెలిపారు. రాష్ట్ర అభివృద్ధిలో ప్రభుత్వ ఉద్యోగులు ప్రధాన భాగస్వామ్యులు అని, అందుకే వారి సమస్యలను సానుకూల దృక్పథంతో పరిష్కరించే ప్రయత్నంచేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. రాష్ట్ర విభజన తర్వాత అనేక స్ట్రక్చరల్ చేంజెస్ వచ్చాయి.. కొన్నింటిని సరిదిద్దే సమయంలో ప్రభుత్వం మారడంతో సమస్యలు ఎక్కడివి అక్కడే ఉండిపోయాయి.. మొత్తం 7 వేల కోట్ల రూపాయల డిఎ పెండింగ్ లో ఉంది.. సరెండర్ లీవ్ కు రూ. 830 కోట్లు బకాయిలు ఉన్నాయి.. గత ప్రభుత్వ హయంలో జరిగిన విధ్వంసాన్ని సరిచేయడానికి 15 నెలలు పట్టింది.. ఉద్యోగులు ఉద్యోగ సంఘాలు రాష్ట్ర అభివృద్ది లో ప్రధాన భాగస్వాములు.. ఉద్యోగులు ఎక్కువ వచ్చారు ఆదాయం తగ్గింది.. ఉద్యోగులకు రూ. 34 వేల కోట్లు బకాయిలు ఉన్నాయి.. 4 డీఏలు పెండింగ్ ఉన్నాయి.. రూ. 7000 కోట్ల రూపాయలు డీఏ బకాయిలు వచ్చాయి.. రాష్ట్రాలు క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ పెంచి ఆదాయాలు పెంచుకుంటే మన వద్ద రివర్స్ అయ్యింది.. ఎక్సైజ్ లో భవిష్యత్తు ఆదాయంపైనా అప్పు తెచ్చారు అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఈ క్రమంలో నాలుగు పెండింగ్ డీఏలకు గాను ఒక డీఏను ఇవ్వడానికి ఒప్పుకుంది. నవంబర్ 1 నుంచి ఉద్యోగులకు ఒక డీఏ ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాం.. దీని కోసం ప్రతి నెలా రూ.160 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు సీఎం చంద్రబాబు చెప్పారు. అలాగే, మహిళా ఉద్యోగులకు చైల్డ్ కేర్ లీవ్ ను 180 రోజులు ఇస్తూ నిర్ణయం తీసుకున్నారు. రిటైర్ అయ్యేలోపు ఎప్పుడైనా ఈ చైల్డ్ కేర్ లీవ్ తీసుకునే అవకాశం కల్పించారు. అయితే, మొత్తం ఉద్యోగులకు కలిసి రాష్ట్ర రెవెన్యూలో 99.50 శాతం జీతభత్యాలకు పోతోంది అన్నారు. రూ. 51,200 కోట్లు ఉద్యోగుల జీతాలకు ఖర్చు చేయాల్సి వస్తుంది.. దాపరికం ఏమీ లేదు, ఎవరినీ పట్టించుకోని పరిస్థితి లేదు.. దక్షిణాది రాష్ట్రాల్లో ఎక్కడా ఇలాంటి పరిస్థితి లేదన్నారు. ఈ ఏడాది రూ. 51, 400 కోట్లు రాష్ట్ర ఆదాయం అయితే రూ. 51, 200 కోట్లు జీతాల రూపేణా ఇచ్చామన్నారు. మన రాష్ట్రంలో 99 శాతం రెవెన్యూ ఊఖీకే వెళ్తుందన్నారు. రాష్ట్రాల రెవెన్యూలో కేరళ 68 శాతం, తెలంగాణ 38 శాతం, తమిళనాడు 42, కర్ణాటక 38 శాతం జీతభత్యాలకు ఇస్తోంది అని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పుకొచ్చారు.

## భారత్-పాక్ సరిహద్దుల్లో బండి సంజయ్ పర్యటన..

**(మొదటి పేజి తరువాయి)**
నాలుగు లక్షల మందికి పైగా ప్రజలు నష్టపోయారు. బీఎస్ఎఫ్ సిబ్బంది సహాయక చర్యలు చేపట్టి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు.వరదల వలన తీవ్రంగా నష్టపోయిన గురుదాస్‌పూర్ జిల్లాలో పర్యటించిన అనంతరం బండి సంజయ్ ఈ విషయమై 'ఎక్స్' వేదికగా స్పందించారు.

నిజాలు నిగ్గు తేల్చే
చర్చ
తెలుగు దిన పత్రిక
ఆదివారం,
అక్టోబర్ 19, 2025



## సమస్యలపై హైకోర్టు న్యాయమూర్తికి 'బార్' వినతి



**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:** జిల్లా న్యాయ స్థానంలో నెలకొన్న పలు సమస్యలపై భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైకోర్టు న్యాయమూర్తి, జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి జే. శ్రీనివాస్ రావుకు వినతిపత్రం అందచేశారు. శనివారం కొత్తగూడెంకు వచ్చిన శ్రీనివాసరావుకు బార్ అసోసియేషన్ తరపున స్వాగతం పలికి, కొత్తగూడెం బార్ అసోసియేషన్ హాల్లో ఆయనను సన్మానించారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారం కోసం ప్రత్యేక కోర్టు, కుటుంబ న్యాయస్థానం,
జువైనల్ జస్టిస్ బోర్డు, కోర్టు స్థాపన, అన్ని కోర్టుల్లో తగిన న్యాయ సిబ్బంది నియామకం, కొత్త కోర్టు నిర్మాణాన్ని త్వరితగతిన ప్రారంభించడం, ఏజెన్సీ కోర్టులకు రెగ్యులర్ జడ్జిని నియమించాలని, జిల్లా వినియోగదారుల వివాద పరిష్కార కమిషన్‌ను స్థాపించాలని కోరుతూ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ ఆధ్వర్యంలో వినతిపత్రం అంది,చారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి పి. వసంత్, అదనపు జిల్లా జడ్జి సరిత, సీనియర్ జడ్జిలు ఎం. రాజేందర్, కే. కిరణ్ కుమార్, అదనపు



సీనియర్ సివిల్ జడ్జ్ కవిత, జూనియర్ జడ్జిలు కే. సాయి శ్రీ, బి. రవికుమార్, వి. శివ నాయక్, కీర్తి చంద్రికా రెడ్డి, భవాని, సూరెడ్డి, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు గోపికృష్ణ, ప్రధాన కార్యదర్శి భాగం మాధవరావు, సహాయ కార్యదర్శి కాసాని రమేష్, కార్యవర్గ సభ్యులు ఉప్పు అరుణ్, అడపాల పార్వతి, మాలోత్ ప్రసాద్, కె. చిన్నికృష్ణతోపాటు సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్లపై బిజెపి వైఖరి స్పష్టం చేయాలి

- సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్



**చర్చ :- కరీంనగర్ :** బంద్ సందర్భంగా రాస్తారోకో నిర్వహించి, బిజెపి,బిఆర్ఎస్ కు చెందిన బీసీ నేతల హోటళ్ళు మూసివేయించిన సిపిఐ నేతలు. 42 శాతం బీసీలకు రిజర్వేషన్ల అంశంపై కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ వైఖరి స్పష్టం చేయకపోవడం దుర్మార్గమని,ఆ పార్టీని బీసీలు నమ్మవద్దని సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ అన్నారు. శనివారం బీసీ రిజర్వేషన్లపై రాష్ట్ర వ్యాప్తంగా బీసీ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన బంద్ సందర్భంగా కరీంనగర్ లో సిపిఐ పార్టీ తెల్లవారుజామున బస్టాండ్ వద్ద బీసీ సంఘాలతో కలిసి బంద్ లో పాల్గొన్నదని, ఈ రిజర్వేషన్ల పై కేంద్ర ప్రభుత్వ విధానం స్పష్టం చేయాలని సిపిఐ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించడం జరిగిందని,బీసీ సామాజిక వర్గానికి చెందిన బిజెపి,బిఆర్ఎస్ నాయకుల హోటళ్ళు బంద్ పాటించకపోవడంతో వాటిని మూసివేయించడం జరిగిందని శ్రీనివాస్ తెలిపారుఈ సందర్భంగా పంజాల శ్రీని వాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పి అటు అసెంబ్లీలో ఇటు బయట ప్రకటించి దాన్ని అమలు చేసే దిశగా అసెంబ్లీలో అందరి ఆమోదం తెలిపితే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఎందుకు తాత్సారం చేస్తుందని, రిజర్వేషన్ల ఫలాలు బీసీలకు దక్కాలంటే తక్షణమే కేంద్ర ప్రభుత్వం 9వ షెడ్యూల్ లో చేర్చాలని శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బూర్జువా రాజకీయ పార్టీలు వారి వారి అవసరాలకు,ఓట్ల కోసం,సీట్ల కోసం మాత్రమే బీసీలను వాడుకుంటూ వదిలేస్తున్నారని, దేశ ప్రధాని నేను బీసీ బిడ్డనని, చాయ్ వాలానని గొప్పలు చెప్పడం తప్ప బీసీ జనాభాకు ఒరగబెట్టింది ఏమీలేదని, బిజెపి విధానాలను దేశ ప్రజలు మరీ ముఖ్యంగా బీసీలు గమనిస్తున్నారని రానున్న



రోజుల్లో బీసీలకు అన్యాయం చేసే వారికి తగిన గుణపాఠం చెప్పక తప్పదని శ్రీనివాస్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి, కసిరెడ్డి మణికంఠ రెడ్డి,నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి జిల్లా కార్యవర్గ,కౌన్సిల్ సభ్యులు కొయ్యడ సృజన్ కుమార్, కటికరెడ్డి బుచన్న యాదవ్ ,బామండ్ల పెల్లి యుగేందర్,బీర్ల పద్మ, మచ్చ రమేష్, రామారపు వెంకటేష్,నాయకులు చెంచల మురళి, మామిడిపల్లి హేమంత్ కుమార్,కేశబోయిన రాము,మాడిశెట్టి అరవింద్ కనకం సాగర్,తదితరులు పాల్గొన్నారు

## సిపిఆర్ పై అవగాహన కార్యక్రమం పెద్దపల్లి జిల్లా కోర్టు యందు నిర్వహణ

**చర్చ:- కరీంనగర్. పెద్దపల్లి :** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం ఆధ్వర్యంలో జిల్లా కోర్టు యందు ఈ రోజు సిపిఆర్ (కార్డియో పల్మనరీ రెసుసిటేషన్) పై అవగాహన కార్యక్రమం శ్రీమతి సునీత కుంచాల, ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి, పెద్దపల్లి సహకారంతో జిల్లా కోర్టు సిబ్బందికి, అడ్వకేట్ ల కొరకు నిర్వహించడం జరిగింది అని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వి. వాణిశ్రీ గారు అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య వక్తగా డా. మౌనిక, అసిస్టెంట్ ప్రొఫెసర్, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, రామగుండం పాల్గొని సిపిఆర్ చేసే విధానంపై ప్రాక్టికల్ డెమోన్స్ట్రేషన్ ఇచ్చారు. అనంతరం పాల్గొన్న వారితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా డా. వాణిశ్రీ మాట్లాడుతూ, "జీవన శైలి లో మార్పులు తెచ్చుకోవాలి. నిత్యం వ్యాయామం చేయాలి, తక్కువ క్రొవ్వు ఉన్న ఆహారం తీసుకోవాలి, ఉప్పు వాడకాన్ని తగ్గించాలి, అధిక బరువు నియంత్రణలో పెట్టు కోవాలి అని సూచించారు. " ఎవరికైనా గుండె ఆకస్మికంగా ఆగితే వెంటనే శ్వాస ఉన్నదో లేదో పరిశీలించాలి, నాడి పనిచేయడం లేదు అని గమనించిన



వెంటనే 108 కు సమాచారం ఇచ్చి, సిపిఆర్ చేయడం ద్వారా పునర్జీవితం కల్పించవచ్చు. ఈ పరిజ్ఞానం అందరూ నేర్చుకోవడం ద్వారా గుండె ఆగిన వారి గుండెను పునర్ పని చేసేలా చేసే ఒక ప్రక్రియ అని అన్నారు. జిల్లా జడ్జి శ్రీమతి కె.సునీత, గారు మాట్లాడుతూ కోర్టు సిబ్బంది, అడ్వకేట్ లు ఈ ప్రక్రియ యందు అవగాహన పెంపొందించు కోవాలి అని



అన్నారు. ఈ కాలంలో జీవన శైలి మార్పుల వల్ల గుండె స్ట్రోక్ చాలా మందికి వస్తుంది. ఎవరికైనా గుండె ఆగిన సందర్భం లో సరియైన సమయంలో స్పందించి సి పి ఆర్ చేసి ప్రాణాలను రక్షించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ లీగల్ సెల్ అథారిటీ, సెక్రటరీ శ్రీమతి కె.స్వప్న రాణి , ప్రోగ్రామ్ అధికారి డా. ఆర్. రాజమౌళి, డా. బి. కిరణ్ కుమార్, డా. మమత, న్యాయవాదులు మరియు జిల్లా న్యాయ స్థాన కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## దుర్శేడ్ లో ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజలో పాల్గొన్న సుడా చైర్మన్

- ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న మిగిలిన అర్హులకు కూడా ఇండ్లు మంజూరు చేస్తాం
- సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి వెల్లడి





**చర్చ :- కరీంనగర్ శనివారం:18 :** దుర్శేడ్ లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధి దారుల భూమి పూజలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలన్నింటినీ ఒక్కొక్కటిగా నెరవేర్చుతున్నదని పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో మోసం మాటల గారడి తప్ప వేరే ఏమీ లేదని విమర్శించారు. ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకొని మిగిలిపోయిన అర్హులకు ఇండ్లు మంజూరు చేస్తామని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాయిని తిరుపతి,మండల్ ప్రెసిడెంట్ కంరెడ్డి రాంరెడ్డి,గాజుల అంజయ్య, మీసాల సాయిలు, బుర్ర హరీష్ గౌడ్, పాలకుర్తి లక్ష్మన్గౌడ్,కాశిపాక మురళి కృష్ణ,గాజుల శివ,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్, బిజెపి నాయకులు మధ్య తీవ్ర ఘర్షణ

- కాంగ్రెస్ కార్యకర్తల దాడిలో గాయపడిన బిజెపి పట్టణ అధ్యక్షులు విజయ్





**చర్చ, సత్తుపల్లి:** తెలంగాణ రాష్ట్రంలో 56% ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన జీవోను హైకోర్టు రద్దు చేయడం పట్ల నిరసిస్తూ బీసీ సంఘాల ఆధ్వర్యంలో శనివారం చేపట్టిన బంద్‌లో ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయి. పట్టణంలో బీసీ సంఘం ఆధ్వర్యంలో గత రెండు రోజుల క్రితం రాజకీయ పార్టీలు కలిసి జేఏసీ ఏర్పాటుకు ప్రయత్నించగా బిజెపి, బీఆర్ఎస్ పార్టీని జేఏసీలో కలిపితే మేము మద్దతు నుంచి తప్పుకుంటామని కాంగ్రెస్ పార్టీ, వామపక్షాలు చెప్పాయి. బిజెపి, బీఆర్ ఎస్‌లకు సంబంధం లేకుండా వామపక్షాలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బంద్ నిర్వహించాలని ఏకగ్రీవ తీర్మానంతో బంద్ నిర్వహి స్తుండగా, బిజెపి నాయకులు పట్టణంలో బంద్‌కు మద్దతుగా ర్యాలీ నిర్వహిస్తుండగా కాంగ్రెస్ నాయకులు ఆ ర్యాలీని అడ్డుకున్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీనే బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటుందని, అటువంటిది రాష్ట్రంలో బీజేపీ ర్యాలీ నిర్వహించడం ఏంటని కాంగ్రెస్ నాయకులు ప్రశ్నించారు. దీంతో ఇరు పార్టీల నాయకుల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. బిజెపి, కాంగ్రెస్ పార్టీ నాయకుల మధ్య తోపులాట జరిగింది. విషయం తెలుసుకుని ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ఆందోళనకారులను చెదరగొట్టారు. కాంగ్రెస్ బిజెపి నాయకుల మధ్య జరిగిన తోపులాటలో బిజెపి పట్టణ అధ్యక్షులు విజయ్ తీవ్ర గాయాలతో అస్వస్థతకు గురికాగా సత్తుపల్లి ప్రభుత్వా సుప్ర తికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. దీంతో సత్తుపల్లిలో బీసీ బంద్‌తో రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది. దీంతో సత్తుపల్లిలో ఇప్పుడు ఏం జరుగు తుందోనని స్థానిక ప్రజల్లో ఆందోళన వ్యక్తం అవుతుంది.

## వేములవాడ ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాలలో మరో అరుదైన శస్త్ర చికిత్స

**చర్చ :-కరీంనగర్ వేములవాడ :** వేములవాడ ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాలలో ఈ రోజు ఒక అరుదైన ఆపరేషన్ నిర్వహించారు. కేవలం పెద్ద ఆసుపత్రులలో మాత్రమే నిర్వహించే ప్లాస్టిక్ సర్జరీ ఆపరేషన్ ను ఆర్థో వైద్యుడు డా. అనిల్ ఆధ్వర్యంలో నరసింహాచారి అను వ్యక్తికి తన కాలికి ఉన్న గాయానికి చర్మం పూర్తిగా పాడవడం వల్ల తన చర్మాన్నే వేరొకచోటి నుండి తీసి గాయానికి అతికించడం జరిగింది. ఇటువంటి అరుదైన ప్లాస్టిక్ సర్జరీ ఆపరేషన్లు హైద్రాబాద్ లాంటి ప్రభుత్వ ఆసుపత్రులలో ప్లాస్టిక్ సర్జన్ల ఆధ్వర్యంలో జరుగుతాయి. ఇక్కడ సూపరిండెంట్ డా. పెంచలయ్య ప్రోత్సాహంతో డా. అనిల్ మరియు మత్తు వైద్యులు డా. తిరుపతి సహకారంతో ఈ ఆపరేషన్ దిగ్విజయంగా పూర్తి చేశారు. ఇందులో పాల్గొన్న ఆసుపత్రి ఆపరేషన్ థియేటర్ సిబ్బంది మరియు ఇతరులకు డా. పెంచలయ్య అభినందనలు తెలిపారు. వీటి తో పాటు గత 24 గంటల్లో 2 సాధారణ కాన్పులు, 8 ఆపరేషన్ కాన్పులు, 5 ఆర్థోపెడిక్ ఆపరేషన్లు, 5 జనరల్ సర్జరీలు మొత్తం కలిపి 20 ఆపరేషన్లు జరిగాయి. సిరిసిల్ల జిల్లా ప్రజలు వేములవాడ ప్రాంతీయ ఆసుపత్రిలో ఉన్న





సౌకర్యాలను విరివిగా వినియోగించుకోవాలని ఆసుపత్రి సూపరిండెంట్ డా. పెంచలయ్య కోరారు.

## దీపావళి పండుగ సందర్భంగా సర్వాంగ సుందరంగా ముస్తాబవుతున్న శ్రీ మహాశక్తి దేవాలయం

- ఆకర్షణీయ విద్యుత్ కాంతులు, పూల అలంకరణలతో కనువిందు చేసేలా శ్రీ మహాశక్తి దేవాలయ ప్రాంగణంలో శరవేగంగా ఏర్పాట్లు
- 19న ధన త్రయోదశి, 20న నరక చతుర్దశి, దీపావళి పండుగ
- అక్టోబర్ 31 నుండి నవంబర్ 6 వరకు కార్తీక మాసంలో శ్రీ శివ వైభవ (పురాణం) ప్రవచనములు
- దీపావళి వేడుకల్లో పాల్గొననున్న కేంద్ర హోం శాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్





**చర్చ :- కరీంనగర్ :** దీపావళి పర్వదిన మహోత్సవానికి కరీంనగర్లోని మహిమాన్విత దివ్య క్షేత్రం శ్రీ మహాశక్తి దేవాలయం శరవేగంగా ముస్తాబవుతుంది. శ్రీ మహాదుర్గ, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతి అమ్మవార్ల కొలువుదీరిన మహిమాన్విత దివ్యక్షేత్రం శ్రీ మహాశక్తి దేవాలయంలో దీపావళి పండుగ కోసం ఏర్పాట్లు జరుగుతున్నాయి. శ్రీశ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ విద్యారణ్య భారతీ స్వాముల వారి ఆశీస్సులతో ఈనెల 19 నుండి 21 వరకు జరిగే దీపావళి పర్వదిన మహోత్సవ వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో పవిత్రతతో, అంగరంగవైభవంగా, కన్నుల పండుగగా నిర్వహించడానికి ఆలయ నిర్వాహకులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. సమస్త భక్తులకు శ్రీ మహాశక్తి దేవాలయం కనువిందు చేసేలా దేవాలయ ప్రాంగణాన్ని వివిధ రకాల పూల అలంకరణలతో, ఆకర్షణీయమైన విద్యుత్ దీపాలతో ముస్తాబు చేయిస్తున్నారు. అలాగే ఆలయ ప్రాంగణం ఆకట్టుకునే విద్యుద్దీపాల అలంకరణల వెలుగులతో విరజిమ్మేళ ఏర్పాట్లు చేస్తున్నారు. దీపావళి పర్వదిన మహోత్సవ వేడుకల్లో భాగంగా 19వ తేదీ ఆదివారం రోజున ధన త్రయోదశి సందర్భంగా సాయంత్రం 6 గంటలకు అమ్మవార్లకు నానాలతో పూజ, పుష్పాభిషేకం, రాత్రి 7.30 గంటల నుండి అమ్మవార్లకు మహాభిషేకం, మంగళ ద్రవ్యాభిషేకం , 20 తేదీ సోమవారం రోజున నరక చతుర్దశి, దీపావళి పండుగ సందర్భంగా ఉదయం 8 గంటలకు అమ్మవార్లకు మహాహారతి, ఉదయం 9 గంటలకు లక్ష్మి కుబేర హోమం పూర్ణాహుతి తదితర కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడానికి ఆలయ నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు.

### భక్తులకు కొంగుబంగారం... కోరిన కోరికలు తీర్చే శ్రీ మహాశక్తి అమ్మవార్లు

శ్రీ మహాశక్తి అమ్మవార్లు నిజంగా చల్లని తల్లులు. ముల్లోకాలకు మూలమైన శ్రీ మహాదుర్గ, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతి అమ్మవార్లు కొలువుదీరిన దివ్య క్షేత్రం. ఆ తల్లులను ప్రార్థిస్తే జ్ఞానం, ఐశ్వర్యం, సంతానం, కీర్తి ప్రతిష్టలు, ఇలా ఒకటేమిటి కోరిన కోరికలు తీర్చే కల్పవల్లులనే భక్తుల విశ్వాసం. శ్రీ మహాశక్తి దేవాలయంలో ఇటీవల జరిగిన శ్రీదేవి నవరాత్రి ఉత్సవాలు కనివిని ఎరగని రీతిలో అంగరంగ వైభవంగా , లక్షలాది భక్తుల రాక సందడితో కన్నుల పండుగగా కొనసాగాయి. అలాగే దీపావళి పర్వదిన వేడుకల్లో శ్రీ మహాశక్తి దేవాలయ శ్రీ మహాలక్ష్మి దర్శనం శుభం, లక్ష్మీప్రదం అయినందున సమస్త హిందూ బంధువులందరూ దీపావళి పర్వదిన మహోత్సవ పూజా కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవార్ల అనుగ్రహానికి పాత్రులు కాగలరని ఆలయ నిర్వాహకులు కోరారు.

### అక్టోబర్ 31 నుండి నవంబర్ 6 వరకు కార్తీక మాసంలో శ్రీ శివ వైభవ ప్రవచనములు

పవిత్ర కార్తీక మాస పంచపర్వాలలో అక్టోబర్ 31 నుండి నవంబర్ 6 వరకు ప్రతి రోజు సాయంత్రం 6 .30 నుండీ పౌరాణిక ప్రవర, ప్రవచన చక్రవర్తి, వేదమూర్తులు శ్రీ మల్లాది చంద్రకర శాస్త్రి గారి ప్రియశిష్యులు బ్రహ్మశ్రీ డా. గర్రెపల్లి మహేశ్వర శర్మ చే మహాశక్తి దేవాలయంలో శ్రీ శివ వైభవం (పురాణం) పై ప్రవచనములు జరగనున్నాయని ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొని ఆ పరమేశ్వరుని కృపకు పాత్రులు కాగరని కోరారు.

## పంచారామాలకు సత్తుపల్లి నుంచి ప్రత్యేక బస్‌లు



**చర్చ, సత్తుపల్లి:** కార్తీక మాసం సందర్భంగా ప్రయాణికులకు సత్తుపల్లి ఆర్టీసీ డిపో మేనేజర్ బంపర్ ఆఫర్ ప్రకటించారు. సత్తుపల్లి డిపో నుండి ప్రముఖ పుణ్యక్షేత్రాలైన అన్నవరం, పంచారామాలకు వెళ్లే యాత్రికులకు ప్రత్యేక డీలక్స్ బస్సులు ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ ఊటుకూరి సునీత తెలిపారు. శనివారం డిపో మేనేజర్ కార్యాలయంలో ఎంవిఐ శ్రీనివాస్‌తో కలిసి కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కార్తీక మాసంలో ప్రతి ఆదివారం రాత్రి 9 గంటలకు సత్తుపల్లి నుండి అన్నవరం, పంచారామాలకు డీలక్స్ బస్సు బయలుదేరి సోమవారం పుణ్యక్షేత్రాలకు చేరుకుంటుందని అన్నారు. అన్నవరంనకు పెద్దలకు రూ. 570, పిల్లలకు రూ. 330, పంచారామాలకు పెద్దలకు రూ. 1500, పిల్లలకు రూ. 770గా చార్జిలు నిర్ణయించినట్లు ఆమె వివరించారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా నవంబర్ 4న కూడా డీలక్స్ బస్సులు నడుపుతున్నట్టు చెప్పారు. 30 మంది భక్తులు ఎవరైనా ఉన్నట్లయితే వారికి ప్రత్యే కంగా బస్సు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. సత్తుపల్లి డిపో పరిధిలోని భక్తులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె భక్తులను కోరారు.
ఈ కార్యక్రమంలో అ సిస్టెంట్ మేనేజర్ పి విజయశ్రీ, మెకానికల్ ఇం జనీర్ ఎస్.సాహితి, సెక్యూరిటీ హెడ్ కా నిస్టే బుల్ రాములు, సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## భారత్-పాకిస్తాన్ సరిహద్దు ప్రాంతాల్లో బండి సంజయ్ పర్యటన

- పంజాబ్ లో వరద ముంపు ప్రాంతాల పరిశీలన
- గురుదాస్ జిల్లాలో వరదలకు తీవ్రంగా దెబ్బతిన్న గ్రామాలను సందర్శించిన కేంద్ర మంత్రి
- వరద దెబ్బకు పత్తాలేని సరిహద్దుల్లో పత్తా లేని పాకిస్తాన్ సైనిక సిబ్బంది
- సరిహద్దు ముంపు బాధితులకు నిరంతరంగా అండగా ఉన్న బీఎస్ఎఫ్
- సైనికుల ధైర్య, సాహసాలు, సేవలను కొనియాడిన కేంద్ర మంత్రి
- వారితో కలిసి ఫోటోలు దిగిన బండి సంజయ్
- బాధితులతో నేరుగా మాట్లాడి సమస్యలు తెలుసుకున్న బండి సంజయ్
- రావి నది వరదలతో వేలాది ఎకరాల్లో కిలోమీటర్ల మేర మేటలు వేసిన దృశ్యాలను పరిశీలించిన కేంద్ర మంత్రి
- 2 ఏళ్లపాటు సాగుకు కూడా పనికిరావని, సర్వం కోల్పోయామన్న రైతులు
- రాష్ట్ర మంత్రులు, అధికారులెవరూ ఇటువైపు కూడా కన్నెత్తి చూడలేదని వాపోయిన రైతులు
- కేంద్రమే ఆదుకోవాలని అన్నదాతల మొర
- పంజాబ్ ప్రజలకు మోదీ ప్రభుత్వం పూర్తిగా అండగా ఉంటుందని కేంద్ర మంత్రి బండి సంజయ్ వెల్లడి
- అన్నదాతలెవరూ ఆందోళన చెందవద్దన్న కేంద్ర మంత్రి
- పంజాబ్ కు కేంద్ర ప్రభుత్వం రూ.1600 కోట్ల తక్షణ సాయం ప్రకటించినట్లు వెల్లడి
- ఇవిగాక రూ.1200 కోట్ల ఎన్డీఆర్ఎఫ్ నిధులు రాష్ట్రం వద్దే ఉన్నాయని చెప్పిన కేంద్ర మంత్రి
- నిరాశ్రయులకు నెలకు సరిపడా బియ్యం, పప్పు, మసాలా దినసులతో కూడిన 'మోదీ కిట్ల'ను అందించిన బండి సంజయ్
- ఇండ్లు కోల్పోయిన వారందరికీ పీఎం ఆవాస్ యోజన కింద ఇండ్లు మంజూరు చేస్తామని ప్రకటన
- ఆస్థి, పంట నష్టంపై పూర్తి నివేదిక వచ్చాక సాయం అందిస్తామని హామీ







**చర్చ :- కరీంనగర్ :** కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఈరోజు పంజాబ్ రాష్ట్రంలోని భారత్-పాకిస్తాన్ సరిహద్దు ప్రాంతాల్లో పర్యటిస్తున్నారు. రెండ్రోజుల పర్యటనలో భాగంగా నిన్న పంజాబ్ లోని అమ్రుత్సర్ విచ్చేసిన కేంద్ర మంత్రి ఈరోజు ఉదయం నుండి సాయంత్రం వరకు గురుదాస్ పూర్ జిల్లాలోని భారత సరిహద్దుకు ఆనుకుని ఉన్న గ్రామాలను సందర్శించారు. ఇటీవల వచ్చిన భారీ వరదల పంజాబ్ రాష్ట్రం తీవ్రంగా నష్టపోయింది. రాష్ట్ర ప్రభుత్వ లెక్కల ప్రకారం దాదాపు 23 జిల్లాలు వరద ప్రభావితమయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా 2,097 గ్రామాలు వరద ముంపుకు గురయ్యాయి. 3,88,092 మంది ప్రజలు వరదలవల్ల నష్టపోయారు. 56 మంది మరణించారు. 5 లక్షల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లింది. ఇదులో దాదాపు 3 లక్షల ఎకరాల పంట పూర్తిగా దెబ్బతిన్నది. భారీగా ఆస్తి, పశు సంపద నష్టం సంభవించింది. 10 వేలకు పైగా ఇండ్లు ధ్వంసమయ్యాయి. రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయి.మరోవైపు పంజాబ్ లో వరదలతో గురుదాస్ పూర్ జిల్లా అత్యధికంగా నష్టపోయింది. ఈ జిల్లాలో 329 గ్రామాలు వరద ముంపుకు గురయ్యాయి. ఈ ఒక్క జిల్లాలోనే 1.45 వేల మంది ప్రజలు నిరాశ్రయులయ్యారు. 87 వేల 569 ఎకరాల్లో పంట పూర్తిగా దెబ్బతిన్నది. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ గురుదాస్ పూర్ జిల్లాలో పర్యటించారు. ప్రధానంగా ఈ జిల్లా భారత-పాకిస్తాన్ సరిహద్దులో ఉన్న 11 గ్రామాలను సందర్శించారు. డేరాబాబాద్ నానక్ ప్రాంతంలోని నంగ్లీ, ఘనియక్ బేట్, గురుచుక్, సమురాయ్, తపాలా, రన్ సేక్ తల్లాన్, డాబుర్జీ, ధర్, రహమద్ బాద్, మష్రాలా, నబీ నగర్, బర్రై గ్రామాలు ఇందులో ఉన్నాయి.తొలుత నంగ్లీ గ్రామంలో పర్యటించారు. ఈ గ్రామం పూర్తిగాట బీఎస్ఎఫ్ అధికారుల పహారాలో ఉంది. వరదలవల్ల ఈ గ్రామ ప్రజల ఇండ్లల్లోకి దాదాపు 20 అడుగుల మేరకు నీళ్లు వచ్చాయని, బాధితులందరికీ సురక్షితంగా పునరావాసా కేంద్రాలకు తరలించి భోజన, వసతిసహా కనీస సౌకర్యాలు కల్పిస్తున్నట్లు ఈ సదర్భంగా బీఎస్ఎఫ్ అధికారులు కేంద్ర మంత్రి బండి సంజయ్ కు వివరించారు. వారితో కలిసి దేశ సరిహద్దు ఫెన్సింగ్ వరకు వెళ్లారు. ఆ ప్రాంతంలో జరిగిన నష్టాన్ని అడిగి తెలుసుకున్నారు. బైనాక్యులర్స్ ద్వారా వరద ముంపు ద్రుశ్యాలను వీక్షించారు. ఫెన్సింగ్ అవతలి వైపు పాకిస్తాన్ సైనికులు ఎవరూ కన్పించకపోవడంతో ఇదే విషయాన్ని బీఎస్ఎఫ్ సిబ్బందిని అడిగారు. వరదలు రావడంతో సరిహద్దుకు ఆవతల గస్తీ కాస్తున్న పాకిస్తాన్ సైనికులు పత్తా లేకుండా పోయారని తెలిపారు. వెంటనే కేంద్ర మంత్రి స్పందిస్తూ వానలు, వరదలను లెక్క చేయకుండా నిరంతరం గస్తీ కాయడమే కాకుండా బాధితులను రక్షిస్తూ వారికి అన్ని విధాలా అండగా ఉన్న బీఎస్ఎఫ్ సిబ్బందిని అభినందించారు. ఈ సందర్భంగా బీఎస్ఎఫ్ సిబ్బందితో ముచ్చటించారు. వారి ధైర్యసాహసాలు, త్యాగాలను కొనియాడారు. వారితో కలిసి సెల్ఫీ దిగారు. అనంతరం నంగ్లీ గ్రామ రైతులను కలిశారు. వారి బాధలను విన్నారు. అక్కడి నుండి నేరుగా గురుచుక్ వెళ్లారు. రావి నది వరదలతో ఆ గ్రామంలోని పంటలన్నీ పూర్తిగా ధ్వంసమవడమే కాకుండా కిలోమీటర్ల మేరకు ఆ భూముల్లో మేటలు వేసి సాగుకు పనికి రాకుండా పోయిన ద్రుశ్యాలను చూశారు. గ్రామస్తులతో సమావేశం నిర్వహించి వారు పడుతున్న బాధలను, జరిగిన నష్టాన్ని స్వయంగా అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున మంత్రులు, అధికారులు ముంపు ప్రాంతాల్లో పర్యటించారా? లేదా? అని అడిగితే "ఒక్క మంత్రి, అధికారి కానీ ఇంతవరకు తమ గ్రామంలోకి అడుగు పెట్టలేదని స్థానిక రైతులు వాపోయారు. ఈ గ్రామంలో పర్యటిస్తున్న తొలి మంత్రి మీరేనని, కేంద్రమే ఆదుకోవాలని మొరపెట్టుకున్నారు. రెండేళ్లపాటు పంటలు సాగు చేసుకోవడానికి కూడా భూములు పనికిరావని, అన్ని విధాలా సాయం అందించాలని కోరారు. కేంద్ర మంత్రి పర్యటించిన ఇతర గ్రామాల్లోనూ ప్రజలంతా దాదాపు ఇదే బాధను వెలిబుచ్చారు. ఈ సందర్భంగా గురుచుర్, సమురయ్, ఘనియక్ బేట్, రన్ సేక్ తల్లాన్ గ్రామాల ప్రజలతో కేంద్ర మంత్రి మాట్లాడారు. ఆయా గ్రామాల్లోని వరద బాధితులకు నెలకు సరిపడా బియ్యం, పప్పు, మసాలా దినసులతో కూడిన 'మోదీ కిట్ల'ను కేంద్ర మంత్రి బండి సంజయ్ స్వయంగా అందజేశారు. అనంతరం ఆయా ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. వరద ముంపు బాధితులు తీవ్రమైన కష్టాల్లో ఉన్న విషయాన్ని కేంద్రం గుర్తించిందన్నారు. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ఆదేశాలతోనే పంజాబ్ ప్రజలకు భరోసా ఇచ్చేందుకే తాను ఇక్కడికి వచ్చినట్లు తెలిపారు. అన్నదాతలెవరూ ఆందోళన చెందవద్దన్నారు. నష్టపోయిన పంజాబ్ రైతులను ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం రూ.1600 కోట్ల తక్షణ సాయం విడుదల చేసినట్లు తెలిపారు. ఇవిగాకుండా రూ.1200 కోట్ల ఎన్డీఆర్ఎఫ్ నిధులు సైతం రాష్ట్రం వద్దే ఉన్నాయని గుర్తు చేశారు. వరదల్లో ఇండ్లు కోల్పోయిన వారందరికీ ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద ఇండ్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ఆస్థి, పంట, ఇతరత్రా నష్టాలపైనా పూర్తి నివేదిక వచ్చాక ప్రజలకు తగిన సాయం అందిస్తామని హామీ ఇచ్చారు. నిరాశ్రయులకు తక్షణ సాయంగా బియ్యం, పప్పు, ఉప్పు, మసాల దినుసులతో కూడిన 'మోదీ కిట్స్' ను అందిస్తున్నట్లు తెలిపారు. వరదలవల్ల పంజాబ్ కు ముఖ్యంగా గురుదాస్ పూర్ జిల్లాకు జరిగిన నష్టాన్ని ప్రధానమంత్రి నరేంద్రమోదీకి నివేదించబోతున్నట్లు పేర్కొన్నారు. కష్టకాలంలో రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోకపోవడం బాధాకరమన్నారు. అయినప్పటికీ పంజాబ్ ప్రజలు ఆధైర్యపడొద్దని, ఆందోళన చెందాల్సిన అవసరమే లేదన్నారు. మోదీ ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని, మోదీ ఆదేశాల మేరకు ఆ భరోసా ఇచ్చేందుకే తాను పంజాబ్ కు విచ్చేసినట్లు వివరించారు. మరోవైపు పంజాబ్ లో కేంద్ర మంత్రి బండి సంజయ్ పర్యటన సాయంత్రం పొద్దుపోయే వరకు కొనసాగనుంది.

## విద్యా సంస్థలను మూసివేయించిన పిడిఎస్‌యూ




**చర్చ, మణుగూరు:** 42 శాతం బీసీ రిజర్వేషన్‌లను అమలు చేయాలని రాష్ట్రవ్యాప్త బంద్ నేపథ్యంలో బంద్‌కు సంపూర్ణ మద్దతు ఇస్తూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో బంద్‌లో పాల్గొని పట్టణంలోని పలు విద్యాసంస్థలను మూసివేయించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వి.విజయ్, జె.గణేష్‌లు మాట్లాడుతూ పాలక పార్టీలు ప్రజలను కేవలం ఓటర్లుగా భావిస్తూ ఎన్నికల్లో తమ గెలుపోవటములను అంచనాలు వేసుకుంటూ పరిమితి లేని వాగ్దానాలతో ప్రజలను మోసం చేస్తున్నాయని విమర్శించారు. కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో కాంగ్రెస్ బీసీ రిజర్వేషన్ల పట్ల చిత్తశుద్ధి ప్రదర్శించడం లేదని, అందుచేతనే బీసీలకు న్యాయం జరగట్లేదన్నారు. తక్షణమే 42 శాతం రిజర్వేషన్ల కొరకు ప్రజా మద్దతు%ూ%ను గమనించి బిల్లుపై గవర్నర్ సంతకం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు చరణ్,యశ్వంత్, రామ్ చరణ్, కె ప్రమీల, పి సరోజిని, కేశవర్ధన్, నవ్య తదితరులు పాల్గొన్నారు.ం

## వామపక్షాల ఆధ్వర్యంలో బంద్



**చర్చ, ములకలపల్లి:** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని రాష్ట్రవ్యాప్త బంద్‌లో భాగంగా శనివారం మండల కేంద్రంలో వామపక్షాల ఆధ్వర్యంలో బంద్ నిర్వహించారు. అన్ని ప్రభుత్వ ప్రైవేటు సంస్థల కార్యకలాపాలు బంద్ చేయించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు, సిపిఐ మండల కార్యదర్శి ఎండి యూసఫ్, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు భాస్కర్ మాట్లాడుతూ బీసీలకు న్యాయమైన 42 శాతం రిజర్వేషన్లు కల్పించాల్సిందేనని, రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఆమోదించిన బిల్లును తక్షణమే కేంద్ర ప్రభుత్వం ఆమోదముద్ర వేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఊకంటి రవికుమార్, నిమ్మల మధు, సిపిఐ పార్టీ నాయకులు నరాటి రమేష్ ,మాస్ లైన్ నాయకులు ఎర్రగొర్ల రామారావు, నూప సరోజిని, వామపక్షాల నాయకులు అనుమాండ్ల సాయి, ఇమ్మానీలు బైరు ప్రసాద్, వినోద్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరులో బంద్ విజయవంతం

**చర్చ, మణుగూరు:** రిజర్వేషన్లలో బీసీలకు న్యాయమైన వాటా కోసం రాష్ట్రవ్యాప్త బంద్ ఫిలుపులో భాగంగా మణుగూరులో శనివారం నిర్వహించిన బంద్ విజయవంతమైంది. ఈ బంద్‌కు కాంగ్రెస్, బిజెపి, బీఆర్ఎస్, సిపిఐ, సిపిఎం, టిడిపి, న్యూడెమోక్రసీ, ఎమ్మార్పీఎస్, మాల మహానాడు సంఘాలు మద్దతు తెలిపాయి. మణుగూరులో ఆర్టీసీ బస్సులు డిపో కే పరిమితమయ్యాయి. పెట్రోల్ బంకులు, పాఠశాలలు, పట్టణంలో వ్యాపార సంస్థలు బంద్ పాటించాయి. సిపిఎం, బిఆర్ఎస్ పార్టీలు వేరువేరుగా నిరసనలు తెలిపాయి. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా డీఎస్పీ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో పినపాక సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై నగేష్ భద్రతా చర్యలు చేపట్టారు.

## బిసి రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్‌లో ఆమోదించాలి





**చర్చ, మణుగూరు:** బీసీ సంఘాల బంద్ పిలుపులో భాగంగా సిపిఐ, కాంగ్రెస్, టీజేసి, బీసీ సంఘాల ఆధ్వర్యంలో శనివారం అశ్వాపురంలో బంద్ విజయవంతమైంది. అన్ని సంఘాల ఆధ్వర్యంలో ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి అనంతనేని సురేష్ మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల సాధనకు తెలంగాణ ఉద్యమం తరహాలో ఒక సామాజిక ఉద్యమంగా ముందుకు సాగాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, మహిళలకు రావాల్సిన హక్కులను కాలరాస్తుందని ధ్వజమెత్తారు. బీసీల పట్ల బిజెపికి చిత్తశుద్ధి ఉంటే తొమ్మిదో షెడ్యూల్లో చేర్చేందుకు రాజ్యాంగ సవరణ చేయాలని, అవసరమైతే కేంద్ర ప్రభుత్వం తక్షణమే పార్లమెంటును సమావేశపరచాలని అన్నారు. గవర్నర్ వద్ద పెండింగ్ ఉన్న బిల్లులు నిర్ణీత కాల పరిమితిలోగా ఆమోదం లభించకపోతే నోటిఫై చేయవచ్చని తమిళనాడు కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పరిశీలించాలన్నారు. రాష్ట్రం నుండి ప్రతినిత్యం వహిస్తున్న బీజేపీ ఎంపీలు, మంత్రులు కేంద్రంపై ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఓరుగంట బిక్షమయ్య, సిపిఐ మండల సహాయ కార్యదర్శులు, మేలపుర సురేందర్ రెడ్డి, రాయపూడి రాజేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి, ఈనపల్లి పవన్ సాయి, కొండపర్తి ప్రసాద్, ముత్తబోయిన వెంకటేశ్వర్లు, మల్లెబోయిన లింగయ్య, ఇరుగు శ్రీకాంత్, ముత్తబోయిన చందర్‌రావు, శివ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, గాద కేశవరెడ్డి, టీజేసి నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మండుటెండలో సీపీఎం నిరసన



**చర్చ, సత్తుపల్లి:** బీసీ రిజర్వేషన్ బంద్ లో భాగంగా మండల పరిధిలోని మర్లపాడు గ్రామంలోగల చౌరస్తాలో మండుటెండను సైతం లెక్కచేయకుండా ప్రధాన రహదారిపై సీపీఎం నేతలు నిరసన వ్యక్తం చేశారు. మోడీ ప్రభుత్వం డౌన్ డౌన్ అంటూ దిక్కులు పిక్కటిల్లేలా నినదించారు. బీసీల మీద మోడీ సర్కారుకు ప్రేమ ఉంటే ఆర్డినెన్స్ తెచ్చి అయినా అమలు చేసేదని అన్నారు. ప్రజలను మోసం చేయడం కోసం బంద్‌లో బీజేపీ పాల్గొని తన కపట నీతిని వెళ్లగక్కిందని, బీజేపీకి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణరెడ్డి, జిల్లా కమిటి సభ్యులు మోరంపూడి పాండురంగారావు, మండల కార్యదర్శి అర్వపల్లి జగన్మోహన్ రావు, మల్లూరు చంద్రశేఖర్, ?
మోరంపూడి వెంకటేశ్వరరావు, డంకర శ్రీను, అర్వపల్లి వెంకటేశ్వరరావు, బొందల యాకోబు, కావూరి భగత్ సింగ్, ఎలిగినేని రాంబాబులు పాల్గొన్నారు.

## 42శాతం రిజర్వేషన్ ను అడ్డుకోవడం దుర్మార్గం




**చర్చ, హైదరాబాద్:** 42% బీసీల రిజర్వేషన్ బిల్లుపై బిజెపి టిఆర్ఎస్ దోబూచులాట ఆడుతున్నాయని బిల్లును ఆమోదించకుండా గవర్నర్ కాలయాపన చేస్తుంటే మరోవైపు పట్టించుకోవాల్సిన బిజెపి బాధ్యత లేకుండా సన్నాసుల్లా వ్యవహరిస్తున్నారని టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు ఆగ్రహం వ్యక్తం చేసారు. తెలంగాణ బిసి బంద్ పురస్కరించుకొని టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్ గౌడ్, సీతక్క, వాకిటి శ్రీహరి, విహెచ్ హనుమంత్ రావు, ఎమ్మెల్యే దానం నాగేందర్, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు , కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్,మంద కృష్ణ మాదిగ, జూజుల శ్రీనివాస్, రాజారాం యాదవ్, డీసీసీ అధ్యక్షులు రోహిన్ రెడ్డి, షాట్ ఛైర్మన్ శివసేన రెడ్డి లతో కలిసి హైదరాబాద్ లో పలు ఆందోళన కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

## బంద్‌లో పాల్గొన్న అన్ని వర్గాల ప్రజలు, పార్టీలు





**చర్చ, అశ్వారావుపేట:** రాజ్యాధికారంలో న్యాయమైన వాటా కోసం, స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు విద్యా, ఉద్యోగ రంగాలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు పార్లమెంట్ ద్వారా చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ బీసీ జెఏసి నాయకులు పిలుపునిచ్చిన రాష్ట్ర బంద్ దమ్మపేట మండలంలో విజయవంతమైంది. శనివారం మండల కేంద్రలో బీసీ జెఏసి నాయకులు, స్థానిక శాసనసభ్యులు, అఖిలపక్ష పార్టీ నాయకుల ఆధ్వర్యంలో సకల జనులు స్వచ్ఛందంగా సంపూర్ణ బంద్ నిర్వహించారు. అనంతరం అందరూ కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ బంద్‌కి బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు దొడ్డా రమేష్ పార్టీ నాయకులు, శ్రేణులతో కలిసి బంద్ కి సంపూర్ణ మద్దతు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ దారా మల్లిఖార్జున రావు,మండల నాయకులు జలగం వాసు, నాయక్%ూ%పోడు సంఘం జిల్లా అధ్యక్షులు రావుల శ్రీనివాసరావు, మండల ఉపాధ్యక్షులు గాజుబోయిన ఏసుబాబు, నియోజకవర్గ యువజన విభాగ అధ్యక్షులు యార్లగడ్డ శ్రీనివాసరావు, యార్లగడ్డ బాబు, రెడ్డిమాళ్ళ నాగయ్య, బేతిని నాగేశ్వరావు, చీపు వెంకటేశ్వరావు, అబ్దుల్ జిన్న, వల్లెపు నాగేశ్వరావు, పాకనాటి శ్రీనివాసరావు, మద్దెల పుల్లారావు, పాస్యం ప్రసాద్, యార్లగడ్డ చిట్టీ బాబు, శ్రీరాముల చక్రదరావు, మొగిలి కృష్ణ, తోలేం మల్లేశ్వరావు, గుమ్మడపు విష్ణు, కాకా శివ శంకర్ వరప్రసాద్, సున్నం నరేంద్ర, గాజుబోయిన శ్రీనివాసరావు (ఆటో యూనియన్ కార్యదర్శి), రామకృష్ణ, కొల్లి శేఖర్, పోలరావు, పిట్టల లాలు, శ్రీరాముల సుబ్బయ్య చారి, గణేష్, ఇరప వీరస్వామి, కనకం రంగయ్య, కొనకళ్ల సురేష్, కొంద్రు రంగా, సోయం సురేష్, సున్నం రాజులు, గుత్తి శ్రీనివాసరావు, చీపు వెంకటేశ్వరావు, మహేష్, రూప రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## వైద్యాధికారులు పనితీరు మెరుగుపరుచుకోవాలి

- పీహెచ్ సీల్లో ప్రసవాల సంఖ్య పెంచాలి
- కలెక్టర్ పమేలా సత్పతి




**చర్చ :- కరీంనగర్ :** ప్రభుత్వాసుపత్రులకు వచ్చే ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తూ పనితీరు మెరుగు పరుచుకోవాలని కలెక్టర్ పమేలా సత్పతి.. వైద్యాధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడేతో కలిసి జిల్లా వైద్యశాఖ అధికారులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచి.. ప్రసవాల సంఖ్య పెరిగేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పీహెచ్ సీల వారీగా ప్రసవాలు, ఎన్ఆర్సీ రిపోర్ట్, ఆరోగ్య మహిళ, ఎన్ సీడీ రిపోర్ట్ , డెంగీ కేసులు, శుక్రవారం సభ, టీబీ కేసులు, వ్యాక్సినేషన్, ఓపీ, ఐపీ కేసుల వివరాలను వైద్య అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎంతమందికి స్క్రీనింగ్ నిర్వహించారు.. హైపర్ టెన్షన్, డయాబెటిస్ కేసుల వివరాలు, ప్రైవేటు నుంచి ప్రభుత్వాసుపత్రులకు ఎంతమంది వచ్చారో తెలుసుకున్నారు.

పూర్తిస్థాయిలో ఇమ్యునైజేషన్ పూర్తి కాకపోవడం, ప్రసవాల సంఖ్య తగ్గడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఓపి,ఐపీ సేవలు పెంచితే ప్రసవాలు పెరుగుతాయని పేర్కొన్నారు.

గర్భిణీగా నిర్ధారణ అయినప్పటి నుంచి అన్ని రకాల పరీక్షలు నిర్వహిస్తూ సాధారణ ప్రసవం జరిగేలా కౌన్సెలింగ్ చేయాలన్నారు. వారి రిజిస్ట్రేషన్లు, వైద్య పరీక్షలు, సకాలంలో పూర్తి చేయాలన్నారు.ప్రతివారం ఆశాలు, ఏఎన్ఎంలు వైద్య సిబ్బందితో సమీక్ష నిర్వహించి అన్ని వివరాల డేటా నమోదు చేయించాలని మెడికల్ ఆఫీసర్లను ఆదేశించారు. నిక్షయ్ పోర్టల్ లో టీవీ వ్యాధిగ్రస్తుల వివరాలను నమోదు చేయిస్తే



ప్రభుత్వ సాయం అందుతుందని పేర్కొన్నారు. నోటీస్ బోర్డు ఏర్పాటు చేయాలి ప్రతి పీహెచ్సీలో జరిగిన ప్రసవాలు, వైద్యం పొందిన రోగుల సంఖ్యతో నోటీసు బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. ఆరేళ్ల లోపు చిన్నారులకు దగ్గు మందు రాయవద్దని వైద్య అధికారులకు సూచించారు. అంతకుముందు మాతామరణాలపై సమీక్ష నిర్వహించగా మెడికల్ ఆఫీసర్లు, ఐఎంఏ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డాక్టర్లు తప్పనిసరిగా ఎంసీపీ కార్డుపై, కేసు షీట్ పై సంతకాలు చేసి కేసు వివరాలు రాయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్వో వెంకటరమణ, పీఓ సనా, పీహెచ్ సీ వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

చర్చ
తెలుగు దిన పత్రిక
ఆదివారం,
అక్టోబర్ 19, 2025



## టెక్నికల్ సమస్యలను పరిష్కరించి





**చర్చ :- కరీంనగర్ :**టెక్నికల్ సమస్యలను పరిష్కరించి పెండింగ్ ఎల్ ఆర్ ఎస్ ధరఖాస్తులను పూర్తి చేసేలా చర్యలు తీస్కోవాలని కమీషనర్ ప్రఫూల్ దేశాయ్ అధికారులను ఆదేశించారు. కరీంనగర్ నగరపాలక సంస్థ కార్యాలయంలో టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులతో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అనాథరైజ్డ్ బోర్డింగ్స్, ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులు, కోర్టు కేసులు, ప్రభుత్వ స్థలాల డిమార్కేషన్ పెన్సింగ్, ప్రకటనల పన్నుల కలెక్షన్స్, యూసీ, డీటీఎఫ్ బిల్డింగ్ తదితర అంశాల పై సుదీర్ఘంగా చర్చించారు. అధికారలకు పలు సూచనలు చేస్తూ... ఆదేశాలు జారీ చేశారు. ఈ సంధర్భంగా కమీషనర్ ప్రఫూల్ దేశాయ్ మాట్లాడుతూ... ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల క్రమబద్ధీకరణ ప్రక్రియలో ఫీజు చెల్లించి షాట్ ఫాల్స్ ఉంటే అలాంటి దరఖాస్తు దారులు మళ్లీ డాక్యుమెంట్స్ సమర్పించాలని తెలిపారు. ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల క్రమబద్ధీకరణ ప్రక్రియలో ఎలాంటి టెక్నికల్ సమస్యలు ఉన్నా వాటిని పరిష్కరించి... దరఖాస్తులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. నగరపాలక సంస్థ కు చెందిన ఖాళీ స్థలాలు, పార్కులు, కార్పోరేషన్ అసెట్స్, కార్పోరేషన్ మేయింటేన్ చేస్తున్న అసెట్స్, వార్డు ఆఫీసులు, నగరపాలక సంస్థ షాపింగ్ కాంప్లెక్స్, డంపింగ్ యార్డుకు, మంచి నీటి రిజర్వాయర్లు, కమ్యూనిటి హాల్స్ , మార్కెట్లు తదితర ప్రాపర్టీలు ఏమున్నా ఫొటో గ్రాఫ్ తో డాక్యుమెంటేషన్ చేయాలని ఆదేశించారు. కోర్టు కేసుల్లో నగరపాలక సంస్థ కు అనుకూలంగా తీర్పు వచ్చిన యూసీ భవనాలు, ప్రభుత్వ స్థలాలు, రోడ్లు ఎక్రోజ్ మెంట్ అయిన భవనాలను డిమాలుషన్ కు సిద్దం చేయాలని ఆదేశించారు. డివిజన్ వారిగా రిపోర్టు తయారు చేయాలని అన్నారు. గుర్తించిన అనాథరైజ్డ్ హొర్డింగ్స్ ఉన్న ఏజెన్సీ లకు నోటీసులు ఇవ్వాలన్నారు. అంతే కాకుండా ప్రకటనల బోర్డులకు సంబంధించిన పన్నులు కట్టని ఏజెన్సీ కి నోటీసులు ఇవ్వాలని అన్నారు. ప్రకటనల బోర్డులకు సంబంధించిన బకాయి పన్నులను వసూలు చేయాలన్నారు. ఈ సమావేశంలో డీసిపి బషీరొద్దిన్, ఎసీపిలు వేణు, శ్రీధర్, టిపిఎస్ లు రాజ్ కుమార్, తేజస్వినీ, టీపిబివొలు సాయి చరణ్, సాయి కిరణ్, ఖాధర్ మొహియుద్దీన్, నధియా, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ సవరణతో అందరికీ న్యాయం

- 23న క్యాబినెట్, న్యాయ నిపుణులతో చర్చించి నిర్ణయం తీసుకుంటాం
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల









**చర్చ, సత్తుపల్లి:**భారతదేశం సర్వమత సమ్మేళనంతో కూడుకున్నదని, అలాంటి భారతదేశంలో రాజ్యాంగ ఫలాలు అందరికీ దక్కాలంటే రాజ్యాంగ సవరణతో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. బీసీ జేఏసీ ఆధ్వర్యంలో తలపెట్టిన రాష్ట్ర బంద్‌లో భాగంగా శనివారం సత్తుపల్లిలో జరిగిన బంద్ కార్యక్రమంలో మంత్రి పాల్గొని మాట్లాడారు. ఆనాడు రాహుల్ గాంధీ కన్యాకుమారి టు కాశ్మీర్ వరకు పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అన్ని కులాలు అన్ని మతాలకు న్యాయం జరిగేలాగా న్యాయబద్ధంగా రాజ్యాంగం కల్పించిన హక్కులతో తెలంగాణలో ఇంటింటా సర్వే నిర్వహించి బిసి సర్వే ఆధారంగా 56% జనాభా ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని సంకల్పించారన్నారు. అన్ని రాజకీయ పార్టీల మద్దతుతో క్యాబినెట్ ఆమోదం పొంది గవర్నర్, రాష్ట్రపతి ఆమోదాలకు బిల్లు పంపితే రాజ్యాంగబద్ధంగా వ్యవహరించాల్సిన గవర్నర్, రాష్ట్రపతి అధికార పార్టీకి మద్దతుగా నిలిచి బిల్లును పెండింగ్‌లో పెట్టారని విమర్శించారు. ఇప్పటికైనా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మనసు మార్చుకుని 56% జనాభా ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు రాజ్యాంగ సవరణ చేయాలన్నారు. ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలో చేపట్టిన బీసీ గణనను ఆదర్శంగా తీసుకున్న కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాలలో చేపట్టాలని నిర్ణయం తీసుకుందని అన్నారు. ఈనెల 23వ తేదీన మరోసారి 42 శాతం బీసీ రిజర్వేషన్ పై న్యాయ నిపుణులతో క్యాబినెట్‌లో చర్చించి న్యాయపరమైన ఇబ్బందులు లేకుండా అందరి ఆమోద యోగ్యమైన నిర్ణయం తీసుకుంటామని మంత్రి తుమ్మల అన్నారు, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ తప్పకుండా సాధించి తీరుతామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు,

### బిజెపి పార్టీ ద్వంద్వ వైఖరిని విడనాడాలి
### : ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్

కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ రాష్ట్రంలో ఒక లాగా కేంద్రంలో మరో లాగా వ్యవహరించటం తగదని, రాష్ట్రంలో ఉన్న బిజెపి నాయకులు 42 శాతం బీసీ రిజర్వేషన్ కు మద్దతు తెలుపుతూ కేంద్రంలో ఉన్న బిజెపి పార్టీ 42 శాతం రిజర్వేషన్లు అడ్డుకోవడం డబల్ ఇంజన్ సర్కార్ ద్వంద్వ వైఖరికి నిదర్శనమని ఎమ్మెల్యే మట్టా రాగమయి విమర్శించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని 42 శాతం రిజర్వేషన్ బిల్లును ఆమోదింప చేయాలని ఆమె కోరారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, ఖమ్మం జిల్లా బీసీ సంక్షేమ సంఘం నాయకులు నారాయణ వరకు శ్రీనివాసరావు, అఖిలపక్ష నాయకులు సిపిఐ సిపిఎం, ఎమ్మార్పీఎస్, మాల మహానాడు నాయకులు బీసీ రిజర్వేషన్‌పై సభను ఉద్దేశిoచి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, సిపిఎం, మాస్ లైన్, ఎమ్మార్పీఎస్, మాల మహానాడు, బీసీ సంఘం నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్మిక హక్కుల హక్కుల రక్షణకై ఐక్య పోరాటాలు ఉధృతం చేయాలి

- సిఐటియు జిల్లా అధ్యక్షుడు కే బ్రహ్మాచారి







**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:** కార్మిక వర్గ హక్కుల కోసం సంక్షేమం కోసం ఐక్య ఉద్యమాలు నిర్మించాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటాలను ఉధృతం చేయాలని సిఐటియు సీనియర్ నేత ఎం, ఎన్ రెడ్డి, సీఐటీయూ జిల్లా జిల్లా అధ్యక్షులు కే బ్రహ్మాచారి అన్నారు. సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సిఐటియు) కొత్తగూడెం పట్టణ మహాసభ మంచి కంటి భవన్లో శనివారం జరిగింది. మహాసభ ప్రారంభ సూచికంగా సిఐటియు జెండాను సీనియర్ కార్మిక నాయకులు ఎమ్ ఎన్ రెడ్డి ఆవిష్కరించగా, జిల్లా కమిటీ సభ్యుడు విజయగిరి శ్రీనివాస్ అధ్యక్ష వర్గంగా మహాసభను నిర్వహించారు. ఈ మహాసభలో ముఖ్యఅతిథిగా సిఐటియు సీనియర్ నేత ఎం.ఎన్.రెడ్డి, సీఐటీయూ జిల్లా జిల్లా అధ్యక్షులు కే బ్రహ్మాచారి మాట్లాడుతూ కార్మిక సంక్షేమాలు గాలికి వదిలేసి, జీతాలు పెంచకుండా, కనీస వేతనాలు అమలు చేయకుండా, కోర్టులు ఎన్ని నిర్ణయాలు చేసినప్పటికీ పాలకవర్గాలు అమలు చేయడం లేదని వారు అన్నారు. జీతాలు పెంచమని శాంతియుతంగా ఉద్యమాలు కొనసాగిస్తుంటే లాఠీలతో సమాధానం చెబుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. శ్రమ దోపిడీ చేసే వారికి అనుకూలంగా విధానాలు అవలంబిస్తున్నారని, అటువంటి విధానాలపై కార్మిక వర్గం చైతన్యంతో ఆలోచనలు చేసి పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సింగరేణి కాంట్రాక్టు కార్మికులు, హాస్టల్ ,డైలీ వేజ్ ,ఔట్సోర్సింగ్, అంగన్వాడి, మధ్యాహ్నం భోజనాలు, బేకరీ ,స్వచ్ఛ, మిత్ర ,ఆటో, బిఎస్ఎన్ఎల్ ఎల్ఐసి ,ఆర్టీసీ షాప్ ఎంప్లాయిస్ తదితర ప్రభుత్వ ప్రైవేటుసంస్థలలో పనిచేస్తున్న కార్మికులను పట్టించుకోకుండా, పర్మనెంట్ ఉద్యోగాలు భర్తీ చేయకుండా, కాంట్రాక్టు కార్మికులతోనే పనిని చేపిస్తూ అధిక లాభాలు గడిస్తున్న తీరుపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమాధానం చెప్పాలని వారన్నారు. కార్మిక వర్గ పోరాటాలకు పెద్దన్న పాత్ర పోషిస్తున్న సిఐటియు ఆధ్వర్యంలో నాలుగు లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా పోరాటాలు కొనసాగించిన చరిత్ర ఉందన్నారు. కేంద్ర రాష్ట్ర కార్మిక వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు సీనియర్ నాయకులు సదానందం, పొన్న ఉపేష్, సందకూరు లక్ష్మీ, జలాల్, సాగర్ సందేశం ఇవ్వగా, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్, విజయగిరి శ్రీనివాస్, నాయకులు లిక్కి బాలరాజు, జునుమాల నగేష్, అంబాల దుర్గమ్మ, రాజారావు సామ్యూల్ కళావతి, గంగ, బిగుగులోత్ సక్రం, నిహారిక, పాషా, నరసింహ, భక్తుల నాగేశ్వరరావు, గణేష్, రాజేశ్వరి, చంద్రశేఖర్, జమీల్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

## బహుజనుల ఆత్మగౌరవ బంద్..

- హంతకులే సంతాప సభను నిర్వహించటం బాధాకరం






**చర్చ, ఖమ్మం:** బీసీల 42% రిజర్వేషన్ కొరకు రాష్ట్రవ్యాప్తంగా శ్రామిక కులాలు బహుజన మేధావి వర్గం బందును కొనసాగిస్తున్న క్రమంలో గౌడ జన హక్కుల పోరాట సమితి (మోకు దెబ్బ) ముదిరాజ్ హక్కుల పోరాట సమితి, యాదవ, కూర్మ జేఏసీ, తెలంగాణ వీరనారి మహిళా సంఘం, విశ్వకర్మ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఖానాపురం ప్రాంతంలో బందును నిర్వహించి నిరసన వ్యక్తపరచడం జరిగినది. ఈ సందర్భంగా బహుజన పొలిటికల్ సెంటర్ రాష్ట్ర నాయకులు పొడకండి రాంబాబు మాట్లాడుతూ మొట్టమొదటిసారిగా ప్రపంచంలోనే శత్రువు ఎవరో చెప్పకుండా మన కోపం ఎవరి మీద తెలియపరచకుండా హంతకులతో కొన్ని శక్తులు కలిసి వేల సంవత్సరాల బానిసత్వాన్ని అజ్ఞానాన్ని అనుభవిస్తున్న బహుజన జాతిని మరింత అజ్ఞానులుగా మారుస్తున్నారన్నారు. బహుజనులకు శత్రువులు బ్రాహ్మణ, సూద్ర ఆధిపత్య కులాలేనని, వారే అన్ని పార్టీలలో నిర్ణయాలు చేసి అధికారంలో ఉండి వేల సంవత్సరాల నుంచి బహుజన జాతులను మోసపూరితంగా వంచించారని తీవ్రంగా ధ్వజమెత్తారు. ఆ ఆధిపత్య కులాలు పెట్టుకున్న పార్టీల నుండి బహుజన జాతులు ఇవి మా పార్టీలు కావనుకొని బయటికి వచ్చి బహుజన సమూహంగా ఏర్పడి బహుజన రాజ్యం సాధించుకుంటేనే మన విముక్తి కలుగుతుందన్నారు. ముదిరాజ్ రాష్ట్ర నాయకులు లింగన్నబోయిన లక్ష్మణ్ మాట్లాడుతూ బీసీల రిజర్వేషన్ సాధించుకునేంతవరకు ఉద్యమిస్తామని, రిజర్వేషన్ ద్వారానే కాస్తంత తమ బ్రతుకుల్లో మార్పు కలుగుతుందని అన్నారు. మోకు దెబ్బ జిల్లా అధ్యక్షులు బండి నాగేశ్వరరావు మాట్లాడుతూ 24వ తేదీన ఇందిరాపార్కు వద్ద బీసీ రిజర్వేషన్ ధర్నాకు శ్రామిక కులాలు హాజరుకావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ వీరనారి మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు పిఆర్ దేవి మాట్లాడుతూ దళిత బహుజన స్త్రీలు ఈ దేశంలో ఎంతో అణిచివేతకు గురవుతున్నారని అందుకు ఈ రిజర్వేషన్ లేపనంగా ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మల్లేష్ యాదవ్, మధు, ధర్మ సమాజ్ పార్టీ నాయకులు బసవయ్య, డక్కలి సంఘం రాష్ట్ర నాయకులు రామారావు, గడ్డం ఉపేందర్ తదిరులు పాల్గొన్నారు .

## బీసీల పట్ల కాంగ్రెస్ ది కపట ప్రేమ

- కామారెడ్డి డిక్లరేషన్లోని ఒక్క హామీ కూడా అమలు కాలేదు
- బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి



**చర్చ :- కరీంనగర్ :**
కామారెడ్డి బీసీ డిక్లరేషన్ హామీలను తుంగలో తొక్కిన కాంగ్రెస్ నేడు బీసీల పట్ల కపట ప్రేమను ప్రదర్శిస్తుందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి విమర్శించారు. బీసీ సంఘాలు ఇచ్చిన బంద్ పిలుపుమేరకు జిల్లా బిజెపి శాఖ బందుకు సంపూర్ణ మద్దతు తెలియజేసింది. జిల్లా వ్యాప్తంగా బిజెపి శ్రేణులు బంద్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గంగా డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో ఇచ్చిన ఒక్క హామీ కూడా నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వ మోసపూరిత వైఖరికి నిరసనగా ఈరోజు జరిగిన బీసీ బంద్‌కు బీజేపీ సంపూర్ణ మద్దతు ప్రకటించిందన్నారు. ముఖ్యంగా కామారెడ్డిడిక్లరేషన్లలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన బీసీ హామీలు ఇప్పటికీ కాగితాలకే పరిమితమయ్యాయి తప్ప అమలుకు నోచుకోలేదన్నారు. 60% జనాభా ఉన్న బీసీల పట్ల కాంగ్రెస్ వ్యవహరిస్తున్న తీరును బీసీలంతా గ్రహించాలన్నారు. ప్రధానంగా బీసీ సబ్‌ప్లాన్‌కి చట్టబద్ధత లేదని, బడ్జెట్‌లో కేటాయింపులు లేవని, 20 వేల కోట్ల హామీ గాల్లో కలిసిపోయిందని ఆయన ఘాటుగా విమర్శించారు. అన్ని కులవృత్తుల వారి బతుకులు రేవంత్ రెడ్డి సర్కార్ పాలనలో ఆగమయ్యాయని, తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ చేపట్టిన కులగణన సర్వే తప్పుల తడకగా చేశారనన్నారు. పులగన్న సర్వే అశాస్త్రీయంగా అప్రమాణికంగా రాజకీయ ఉద్దేశాలతో నిండిపోయిందని ఆయన విమర్శించారు. ఓవర్గం వారికి మేలు చేసేలా బీసీలకు అన్యాయం చేసేలా 42 శాతం రిజర్వేషన్లను తెరమీదికి తెచ్చి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాజకీయ డ్రామాలు చేస్తుందని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. 1931 తర్వాత అసలు కులగణన జరగకపోవడానికి ప్రధాన కారణం కాంగ్రెస్ పాలన అని, ఆరు దశాబ్దాల పాటు కేంద్రంలో ఉన్నా పట్టించుకోక నేడు రాజకీయ డ్రామాలు చేస్తుందని ఆయన మండిపడ్డారు. ఇక్కడ కులగనన సర్వే పూర్తి చేశాం అంటున్న కాంగ్రెస్ డేటా ను మాత్రం దాచేసిందని , ఇది పూర్తిగా బీసీలను మభ్యపెట్టే ప్రయత్నమేనన్నారు. బీసీల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని, బీసీల పట్ల చిత్తశుద్ధితో ఉంది కేవలం బిజెపిఅని చెప్పారు బీజేపీ ప్రభుత్వం ఓ బి సి కమిషన్‌కి రాజ్యాంగ హొదా ఇచ్చి చరిత్ర సృష్టించిందన్నారు. ఎన్నో పథకాలను తీసుకువచ్చి బీసీలకు అండగా నిలుస్తుంది కేవలం బిజెపి ప్రభుత్వం మాత్రమేనన్నారు. కులగణనపై మోడీ ప్రభుత్వం చారిత్రక నిర్ణయం తీసుకుందని, 75 ఏళ్ల తర్వాత దేశంలో 2027లో జరగబోయే దేశ జనగణన పూర్తిగా రాజ్యాంగబద్ధంగా, శాస్త్రీయ పద్ధతిలో, డిజిటల్ ఆధారాలతో నిర్వహించడానికి తగిన ఏర్పాట్లు చేస్తుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. మోదీ ప్రభుత్వ నిబద్ధత ఆధునిక, పారదర్శక జనగణన వైపు మరో అడుగు జనగణనలో సేకరించే నిజమైన గణాంకాలు భవిష్యత్తులో ఓ బి సి రిజర్వేషన్లు, సామాజిక న్యాయం, లక్ష్యబద్ధమైన సంక్షేమ పథకాలు రూపకల్పనకు ఆధారం కానున్నాయన్నారు.

## బీసీ సంఘాల బంద్ కు బిజెపి మద్దతు బంద్ లో పాల్గొన్న కరీంనగర్ బిజెపి శ్రేణులు

- బీసీలను మోసం చేసిన కాంగ్రెస్
- బిజెపి పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు

**చర్చ :- కరీంనగర్ :**బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం బీసీ సంఘాలు చేపట్టిన బంద్ కార్యక్రమానికి బిజెపి సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈమేరకు కరీంనగర్ బిజెపి శ్రేణులు బంద్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ పార్లమెంటు కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు మాట్లాడుతూ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో ఏ ఒక్క హామీని సక్రమంగా నెరవేర్చలేని కాంగ్రెస్ తీరును నిరసిస్తూ నేటి బంద్ కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా 42 శాతం రిజర్వేషన్ విషయంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం బీసీలను మోసం చేసిందన్నారు. దశాబ్ద కాలం దేశాన్ని రాష్ట్రాన్ని ఏలిన కాంగ్రెస్ ఆనాడు బీసీలకు రిజర్వేషన్లు ఎందుకు ఇవ్వలేకపోయిందని ఆయన ప్రశ్నించారు. నేడు రిజర్వేషన్ల అంశంతో బిజెపి పై బురద జల్లడానికి. పనికిమాలిన రాజకీయాలు చేస్తుందని ఆయన ఫైర్ అయ్యారు. బీసీలకు ప్రస్తుతం చట్టబద్ధంగా ఉన్న 27 శాతం ను 42 శాతం చేస్తామని ఆచరణ సాధ్యం కానీ , అమలుకు నోచుకోని హామీని కాంగ్రెస్ ఇచ్చి బీసీలను మభ్యపెట్టి మోసం చేసిందని ఆయన విమర్శించారు.
కాంగ్రెస్ ఇచ్చిన హామీని నెరవేర్చే ఆలోచన కంటే , రాజకీయాలనే నమ్ముకుందని ఆ దిశలోనే ఓ వర్గానికి మేలు చేసి , బీసీలకు అన్యాయం చేసే విధంగా రిజర్వేషన్లపై రాజకీయ నాటకాలు మొదలుపెట్టిందని ఆయన మండిపడ్డారు. శాస్త్రీయత లేని కులగనన సర్వే చేపట్టి చేతులు దులుపుకొని, అసంబద్ధమైన దస్త్రన్ని గవర్నర్ కు పంపి 42 రిజర్వేషన్ నుండి తప్పించికోవడానికి ప్రయత్నం చేసిందన్నారు. రాష్ట్రం లో హైకోర్టు, జాతీయ స్థాయిలో సుప్రీం కోర్టు లు సైతం రిజర్వేషన్లపై రాష్ట్ర ప్రభుత్వ తప్పు పట్టిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. జనాభా ప్రాతిపదికన బీసీలకు రిజర్వేషన్లు రావాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ ది కపట నాటకమేనని ఆయన విమర్శించారు.





# గూడెం' బంద్ సంపూర్ణం







**→ బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించాల్సిందే**

**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి:**బీసీలకు రాజ్యాంగబద్ధ న్యాయం చేయాలంటే స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ తప్పనిసరిగా కల్పించాలని పలు సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. బీసీ సంఘాల జేఏసీ బంద్ శనివారం కొత్తగూడెం



పట్టణంలో సంపూర్ణంగా జరిగింది. ఈ బంద్‌లో అన్ని వర్గాల ప్రజలు పాల్గొన్నారు. ప్రైవేటు స్కూల్స్, వ్యాపార, వాణిజ్య సముదాయాలు మూతపడ్డాయి. వివిధ పార్టీల నాయకులు కొత్తగూడెం పట్టణంలో ర్యాలీలు, ధర్నాలు నిర్వహించారు. కొత్తగూడెం రైల్వే స్టేషన్ వద్ద నిర్వహించిన ధర్నా, ర్యాలీలో మాజీ జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న, రాష్ట్ర నాయకులు ఆళ్ల మురళి, కోనేరు చిన్ని, తూము చౌదరి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చీకటి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తమిళనాడులో 69% రిజర్వేషన్లు అమలులో ఉన్నాయని, అదే విధంగా తెలంగాణకు ఎందుకు అడ్డంకులు అని ప్రశ్నించారు. కోర్టుల ద్వారా బీసీ రిజర్వేషన్లను అడ్డుకోవడమంటే బీసీల నోటికాడి ముద్దను లాక్కోవడమే అని మండిపడ్డారు.

**★ రిజర్వేషన్ల అమలుతోనే బీసీలకు సామాజిక న్యాయం: సిపిఐ**

సిపిఐ ఆధ్వర్యంలో మోటార్ సైకిల్ ర్యాలీ, నిరసనలు జరిగాయి. పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా మాట్లాడుతూ 42% రిజర్వేషన్ల అమలుతోనే బీసీ వర్గాలకు సామాజిక, రాజకీయ రంగంలో న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నేతలు వాసిరెడ్డి మురళి, వంగ వెంకట్, గెడ్డాడు నగేష్, కె.రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

**★ దొంగే దొంగ అన్నట్లుగా బీజేపీ వైఖరి: సిపిఎం**



బీసీ రిజర్వేషన్ బిల్లు విషయంలో బీజేపీ తీరును దొంగే దొంగ అన్నట్లుగా ఉందని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు తీవ్రంగా ఎద్దేవా చేశారు. ఒకవైపు కేంద్రంలో బీసీ రిజర్వేషన్ల బిల్లును అడ్డుకుంటూ, ఇంకోవైపు రాష్ట్ర బంద్‌కు మద్దతు ఇస్తూ కపట నాటకం ఆడుతుందని విమర్శించారు. సిపిఎం ఆధ్వర్యంలో మంచికంటి భవన్ నుండి బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు అన్నవరపు సత్యనారాయణ, లిక్కి బాలరాజు, రేపాకుల శ్రీనివాస్, కాళంగి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**★ సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో ధర్నా**

బీసీ సంఘాల బంద్‌కు మద్దతునిస్తూ సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్‌లో ధర్నా నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం వరకు ప్రదర్శనగా ర్యాలీ నిర్వహించి, అంబేద్కర్ విగ్రహం వద్ద వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు శౌరి, తెలంగాణ జాగృతి వీరన్న, సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ సతీష్, సింగరేణి ఓబిసి హక్కుల పరిరక్షణ సంఘం నాగేశ్వరరావు, సేవాలాల్ సమితి శివా నాయక్, పీడీఎస్‌యూ నాయకులు ప్రణయ్, పౌర హక్కుల సంఘం నాయకులు ఉపేందర్ రావు, ఇతర బీసీ సంఘాల నాయకులు రాజశేఖర్, వీరభద్రం, పలు సంఘాల నాయకులు నరేష్, రాజశేఖర్, సురేష్, కుమార్ రాము, సాగర్, శరత్ తదితరులు పాల్గొన్నారు.

**★ బంద్‌లో పాల్గొన్న బిఆర్ఎస్, పీడీఎస్‌యూ**

కొత్తగూడెం బస్ డిపో వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. బంద్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటించిన బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ బీసీల న్యాయమైన పోరాటానికి బీఆర్ఎస్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ తరపున బంద్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. బీసీ హక్కుల సాధన కోసం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని నాయకులు స్పష్టం చేశారు.పట్టణంలోని పలు విద్యాసంస్థలను పి.డి.ఎస్.యూ నేతలు బంద్ చేయించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు వి. విజయ్, కార్యదర్శి జె. గణేష్ మాట్లాడుతూ పాలక పార్టీలు ప్రజలను కేవలం ఓటర్లుగా మాత్రమే చూస్తున్నాయని అన్నారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీలు బీసీ రిజర్వేషన్ల విషయంలో చిత్తశుద్ధి ప్రదర్శించడం లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో చరణ్, యశ్వంత్, రామ్ చరణ్, కె. ప్రమీల, పి. సరోజిని, కేశవర్ధన్, నవ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆకట్టుకుంటున్న 'స్థంభాద్రి' ట్రేడ్ ఫెయిర్ ఎగ్జిబిషన్

**→ ప్రత్యేక ఆకర్షణగా కశ్మీర్ అందాలు.. జల కన్యలు విన్యాసాలు**

**→ సందడిగా గడుపుతున్న పిల్లలు, పెద్దలు**








**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:**పండుగ వేళ ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ పిల్లలు, పెద్దలను ఆకట్టుకుంటుంది. లక్ష్మీదేవిపల్లి మండలంలో స్థంభాద్రి ట్రేడ్ ఫెయిర్ ఎగ్జిబిషన్ అద్భుతమైన లైటింగ్స్, సంగీతం, రంగురంగుల అలంకరణలతో ప్రజలకు వినోదాన్ని అందిస్తోంది. ప్రతిరోజూ సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు నిర్వహిస్తున్న ఎగ్జిచబిషన్ ప్రజల రాకపోకలతో సందడిగా మారింది. ఎగ్జిబిషన్ నందు హిట్ ది గ్లాస్, బెలూన్ షూటింగ్, త్రో ఆన్ వంటి పలు రకాల ఆటలతోపాటు గృహోపకరణాలు, ఫ్యాషన్ దుస్తులు, హ్యాండ్‌క్రాఫ్ట్ ఐటమ్స్, ఫుడ్ స్టాళ్లు, పిల్లల ఆట వస్తువులు ఇలా 70కి పైగా ఏర్పాటు చేసిన స్టాల్స్ ఆకట్టుకుంటున్నాయి.

**★ ప్రత్యేక ఆకర్షణ ఇండోనేషియా జలకన్యలు**

ఎగ్జిబిషన్‌లోకి ప్రవేశించగానే కశ్మీర్ అందాలను తలపించే విధంగా డెకరేషన్లను ఏర్పాటు చేశారు. యాపిల్ వృక్షాలు, మంచు పర్వతాలు, జలపాతాల వద్ద ప్రజలు ఫొటోలు, సెల్ఫీలు తీసుకుంటూ సరదాగా గడుపుతున్నారు. అంతే కాకుండా ఎగ్జిబిషన్‌లో జలకన్యల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. ఇండోనేషియా దేశం నుంచి వచ్చిన జలకన్యల ప్రదర్శనలు సందర్శకులను మంత్ర ముగ్ధులను చేస్తోంది. సంగీతంతో, రంగురంగుల లైటింగ్‌తో ఈ ప్రదర్శనలు ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. పిల్లల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన జాయింట్ వీల్, జారుడు బల్లలు, మినీ రైడ్స్ వంటి ఆటలు చిన్నారుల్లో ఉత్సాహం నింపుతున్నాయి. కుటుంబ సమేతంగా వచ్చిన సందర్శకులు కొత్త ఉత్పత్తులను చూసి, నచ్చినవి కొనుగోలు చేసి, ఫుడ్ స్టాళ్ల వద్ద రుచికరమైన వంటకాలను ఆస్వాదిస్తున్నారు. పిల్లలతో కలిసి షాపింగ్, ఆటలు, భోజనం చేస్తూ మధురానుభూతి పొందుఉతున్నారు. కాశ్మీర్ సుందర దృశ్యాలను తలపించే వాతావరణం అద్భుతమైన లైటింగ్ డిజైన్లు, థీమ్ సెట్టింగ్స్, విదేశీ డిస్ప్లేలతో ఈ ఎగ్జిబిషన్ కాశ్మీర్ అందాలను ప్రతి ఒక్కరు తిలకించి ఆస్వాదించాలని నిర్వాహకులు కోరుతున్నారు.

## చర్చ' ఎఫెక్ట్ ఇళ్లలో చెత్త సేకరణకు వాహనాలు, సిబ్బంది ఏర్పాటు





**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:**కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని రామవరంలో ఇళ్లలోని చెత్తను సేకరించడానికి కార్పొరేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా వాహనాలు, సిబ్బందిని ఏర్పాటు చేశారు. 'ఇళ్లల్లో చెత్త సేకరణపై నిర్లక్ష్యం' అనే శీర్షికతో 'చర్చ' పత్రికలో ఈనెల 17వ తేదీన ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. చిత్త సేకరణ విషయంలో పారిశుద్ధ్య సిబ్బంది ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు, సూపర్వైజర్, పారిశుద్ధ్య సిబ్బందితో వాగ్వావాదానికి దిగిన విషయం తెలిసిందే. అయితే అధికారులు స్పందించి చెత్త సేకరించడానికి ప్రత్యేకంగా వాహనంతోపాటు సిబ్బందిని కేటాయించారు. దీంతో శనివారం ఇళ్ల నుంచి కార్పొరేషన్ సిబ్బంది చెత్తను సేకరించారు. ప్రతిరోజు ఇదే విధంగా చెత్తను సేకరించాలని, ప్రతిరోజు కుదరని పక్షంలో రెండురోజులకు ఒకసారైనా వాహనం రావాలని రామవరం ప్రాంత ప్రజలు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. తమ సమస్యను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించిన 'చర్చ' పత్రికకు స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## బిజెపి నేతపై దాడిని ఖండించిన పొంగులేటి



**చర్చ, సత్తుపల్లి:**బీసీ జేఏసీ బంద్‌లో పాల్గొన్న బిజెపి పట్టణ అధ్యక్షుడు బానోత్ విజయ్ కాంగ్రెస్ నాయకులు జరిపిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు బిజెపి సీనియర్ నాయకుడు పొంగులేటి సుధాకర్ రెడ్డి తెలిపారు. ప్రజాస్వామ్య దేశంలో ఇలాంటి దాడులు చేయడం పద్ధతి కాదని, సమస్యలను శాంతియుతంగా చర్చల ద్వారానే పరిష్కరిం చుకోవాలన్నారు. రిజర్వేషన్లు ప్రజాస్వామ్య పద్ధతుల్లో, చట్టబద్ధంగా, శాంతియుతంగా సాధించాలని, కొట్లాటలు, హింసాత్మక చర్యలతో సాధించేది ఏమీ లేదని స్పష్టం చేశారు.

దేశంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు పెద్దపీట వేస్తున్న ఏకైక పార్టీ బిజెపి అని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం దేశ ప్రధాని బీసీ వర్గానికి చెందినవారని, కేంద్ర కేబినెట్‌లో 27 మంది బీసీ మంత్రులు ఉన్నా రన్నారు. రాష్ట్రవ్యాప్తంగా బీసీల బంద్‌లో ఎక్కడా అపశ్రుతులు చోటుచేసుకోలేదని, కేవలం సత్తుపల్లిలోనే కొంతమంది కావాలనే బిజెపి కార్యకర్తలను లక్ష్యంగా చేసుకొని దాడులు చేశారని తప్పుపట్టారు.

## ఓట్ల రాజకీయం చేస్తున్న పార్టీలు

**→ ప్రజలను మోసం చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు**

**→ మెపా జిల్లా ప్రధాన కార్యదర్శి సాగర్ బండారి**



**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:**రిజర్వేషన్ల పేరుతో అన్ని పార్టీలు ఓట్ల రాజకీయాలు చేస్తున్నాయని, అధికారంలో ఉన్న పార్టీలు బంద్‌లు చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నాయని మెపా జిల్లా ప్రధాన కార్యదర్శి సాగర్ బండారి తీవ్రంగా విమర్శించారు. బీసీ లకు 42% రిజర్వేషన్ కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని, అది రాజ్యాంగ విరుద్ధం అని తెలిసి కూడా హామీ ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. బీసీల హక్కులు, మనోభావాలతో పార్టీలు చెలగాటమాడుతున్నాయన్నారు. రిజర్వేషన్ల సాధన కోసం బీసీ సంఘాలు ఇచ్చిన బంద్‌కు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో అధికారంలో ఉన్న పార్టీలు కూడా మద్దతునివ్వడం విడ్డూరంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం శాసన సభ, శాసన మండలిలో బిల్లు పాస్ చేసి గవర్నర్‌కు పంపించినా అది పెండింగ్‌లో ఉండటం, కోర్టుకు వెళ్తే 42 శాతం రిజర్వేషన్లకు వ్యతిరేకంగా తీర్పు రావడం చూస్తుంటే రాజకీయ పార్టీలు తమ పబ్బం గడుపుకునేందుకు బీసీలను పావులుగా వాడుకుంటుందని అర్థమవుతోందన్నారు. బీసీల బంద్‌కు మద్దతునిచ్చిన బీజేపీ పార్టీ కేంద్రంలో అధికారంలో ఉన్నప్పటికీ రాజ్యాంగ సవరణ ఎందుకు చేయడంలేదని ప్రశ్నించారు. అధికార పక్షం, విపక్షం కూడా బంద్‌లో పాల్గొనడంతో అసలు బంద్ ఎందుకు చేశామో కూడా తెలియని పరిస్థితిలో బీసీ సంఘాలు ఉన్నాయని ఎద్దేవా చేశారు. 42% రిజర్వేషన్ అమలు అయ్యే దాకా తమ పోరాటం మాత్రం ఆగదు అని సాగర్ బండారి హెచ్చరించారు.

## ధన త్రయోదశి రోజున సర్‌ప్రైజ్.. తగ్గిన బంగారం వెండి ధరలు



ధన త్రయోదశి రోజున వినియోగదారులకు సర్‌ప్రైజ్. బంగారం, వెండి ధరల్లో నేడు భారీ తగ్గుదల నమోదైంది. బంగారం ధరల్లో యథాప్రకారం తగ్గుదల కనిపించగా వెండి ధరలు మాత్రం భారీగా పతనమయ్యాయి %గుడ్ రిటర్న్స్ వెబ్ సైట్ ప్రకారం, ఈసారి ట్రెండ్‌కు భిన్నంగా ధన త్రయోదశి రోజున వెండి ధరల్లో భారీగా కొత నమోదైంది. ముంబైలో ఇటీవల దాదాపు రూ.2 లక్షలకు చేరువైన కిలో వెండి ధర ప్రస్తుతం రూ.1.72 లక్షలకు చేరుకుంది. నిన్నటితో పోలిస్తే ఏకంగా రూ.13 వేల మేర ధరల్లో కోత పడింది. గత 72 గంటల్లో ఏకంగా రూ.19 వేల మేర ధర తగ్గింది. ఢిల్లీలో కూడా వెండి ధర రూ.1.72 లక్షలుగా ఉంది. ఇక హైదరాబాద్‌లో మాత్రం కిలో వెండి ధర కూడా రూ.1,90,000 వద్ద తచ్చాడుతోంది.ఢిల్లీ, ముంబై, చెన్నై మహానగరాల్లో బంగారం ధరల్లో నేడు తగ్గుదల నమోదైంది. 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రూ.1,30,086కు చేరుకుంది. నిన్నటితో పోలిస్తే రూ.1910 మేర ధర తగ్గింది. ఇక 22 క్యారెట్ 10 గ్రాముల ఆర్నమెంటల్ గోల్డ్ ధర కూడా రూ.1750 మేర తగ్గి రూ.1,19,950గా ఉంది. హైదరాబాద్‌లో కూడా దాదాపు ఇదే స్థాయిలో పసడి ధరల్లో తగ్గుదల కనిపించింది.

నిజాల నిగ్గు తేల్చే
# చర్చ
తెలుగు దిన పత్రిక

ఆదివారం,
అక్టోబర్ 19, 2025



## బీసీలను మోసం చేస్తున్న బిజెపి బంద్ లో పాల్గొనడం సిగ్గుచేటు

- 42 శాతం రిజర్వేషన్ల ను తొమ్మిదో షెడ్యూల్లో ఎందుకు చేర్చడం లేదు
- బంద్ జయప్రదం చేసిన ప్రజలకు అభినందనలు





**సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి** :రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ లు అమలు కోసం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి, రాష్ట్ర గవర్నర్ కు బిల్లు పంపి 6 నెలలు గడుస్తున్నా బిల్లును ఆమోదించకపోవడం మూలంగా స్థానిక సంస్థల ఎన్నికల్లోబీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, బీసీలను మోసం చేసింది ముమ్మాటికి బిజెపి పార్టీ అని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర బంద్ విజయవంతం చేసిన ప్రజానీకానికి అభినందనలు తెలిపారు. పార్లమెంట్లో చట్టం చేయకుండా బీసీలను మోసం చేస్తూ కాలయాపన చేస్తున్న బిజెపి బందులో పాల్గొనడం సిగ్గుచేటు అన్నారు.
సిపిఎం, ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా కమిటీలు ఆధ్వర్యంలో ఉదయం ఐదు గంటలకే స్థానిక బస్టాండ్ వద్దకు చేరుకొని బస్ డిపో ముందు నిరసన కార్యక్రమం చేపట్టారు.అనంతరం బస్టాండ్ నుండి తెలంగాణ చౌక్ మీదుగా మార్కెట్ వరకు భారీ నిరసన ప్రదర్శన చేపట్టారు.ఈసందర్భంగా మిల్కురి వాసుదేవ రెడ్డి, అంబటి జ్యోజి రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఒకవైపు బీసీ బిల్లు ఆమోదించకుండా దొంగే దొంగ దొంగ అని అర్చినట్లు బీసీల పట్ల మొసలి కన్నీరు కారుస్తుందన్నారు.స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్ బిల్లుపై హైకోర్టులో స్టే రావడం, సుప్రీంకోర్టులో కూడా నిరాశే ఎదురుకావడం బలహీనవర్గాలను నిరాశపరిచిందని ఆందోళన వ్యక్తం చేశారు. 42 శాతం బీసీ బిల్లుని తొమ్మిదో షెడ్యూల్లో చేర్చాలని కేంద్ర బిజెపి సర్కార్ స్పందించాలని డిమాండ్ చేశారు.రాష్ట ప్రభుత్వం అసెంబ్లీలో బిల్లు ఆమోదించి, ప్రత్యేక ఆర్డినెన్స్ గవర్నర్ కు పంపి మూడు నెలలుగా గడిచినా కూడా సంతకం చేయకుండా కాలయాపన చేయడంతో బీసీ రిజర్వేషన్ల బిల్లు జీ.వో 9 ద్వారా అమలు చేయడానికి ప్రయత్నం చేస్తే అది నిలబడకుండా పోయిందని దీనికి పూర్తి బాధ్యత కేంద్ర బిజెపి ప్రభుత్వం వహించాలని అన్నారు. సిపిఎం నగర కార్యదర్శి గుడికందుల సత్యం బీసీల పట్ల బిజెపి వైఖరి ని ఖండిస్తూ తలకిందకు, కాళు పైకి పెడుతూ వినూత్న గా నిరసన తెలిపారుకార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గిట్ల ముకుంద రెడ్డి, గుడికందుల సత్యం,జి.బీమా సాహెబ్, జిల్లా కమిటీ సభ్యులు డి.నరేష్ పటేల్, నాయకులు తిప్పారపు సురేష్, జి.తిరుపతి,గజ్జల శ్రీకాంత్,కొంపల్లి అరవింద్, పుల్లెల మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సంజీవ్ మరణవార్త తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది

- గండు సంజీవ్ మరణించడం కాంగ్రెస్ పార్టీకీ తీరని లోటు
- మంత్రి శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్
- పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు







**చర్చ :- కరీంనగర్** :జూలపల్లి మండల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గండు సంజీవ్ శుక్రవారం రోజున హైదరాబాద్ లోని ప్రైవేటు ఆసుపత్రి చికిత్స పొందుతూ గుండెపోటుతో మరణించటంతో శనివారం రోజున జూలపల్లి మండలం కాచపూర్ గ్రామంలోని వారి నివాసానికి వెళ్లి వారి ప్రార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన తదుపరి వారి కుటుంబ సభ్యులను కలిసి తన ప్రగాఢ సానుభూతి సంతాపన్ని తెలిపి పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ.చింతకుంట విజయరమణ రావు అనంతరం మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలిసి గండు సంజీవ్ అంతిమ యాత్రలో పాల్గొని తన పాడే మోసిన ఎమ్మెల్యే విజయరమణ రావు ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్లు, డైరక్టర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరీషుని సేవలో..బ్యాట్ మెంటన్ పీవీ సింధు..



**యాదాద్రి భువనగిరి జిల్లా:సెంటర్:యాదగిరిగుట్ట** :తెలంగాణ ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఐన యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహ స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు, బ్యాట్ మెంటన్ఒలంపిక్ ఛాంపియన్ పీవీ సింధు...ఆలయానికి వచ్చిన సమయంలో మొదటగా వారికి ఆలయ సంప్రదాయం ప్రకారం స్వాగతం పలికారు ఆలయ అర్చకులు, గర్భాలయంలో స్వయంభూ మూర్తులను దర్శించుకుని,శ్రీ స్వామి వారి నిత్య కల్యాణ మహోత్సవం లో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు..... ఆలయ ముఖ మండపంలో సువర్ణ పుష్పార్చన పూజల్లో పాల్గొన్నారు, వేద ఆశీర్వాదం చేసిన ఆలయ అర్చకులు, స్వామి వారి లడ్డు ప్రసాదం అంద చేసిన ఆలయ అధికారులు,..దర్శనంతదుపరి కృష్ణ శిల ఆలయాన్ని సందర్శించారు.

## కరీంనగర్ రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీ కుందారపు మహేశ్వర్ జన్మదిన వేడుకలు



**చర్చ :- కరీంనగర్** :కరీంనగర్ రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీ కుందారపు మహేశ్వర్ జన్మదిన వేడుకలు ఈరోజు కరీంనగర్ ఆర్డీవో కార్యాలయంలో ఎంప్లాయిస్ జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమాన్ని జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి, కన్వీనర్ మడిపల్లి కాళీచరణ్ నేతృత్వంలో నిర్వహించగా, వివిధ శాఖల ఉద్యోగులు, నాయకులు పాల్గొని ఆర్డీవో మహేశ్వర్ గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ "మహేశ్వర్ గారు పరిపాలనలో నిబద్ధత, నిజాయితీకి ప్రతీక. ఆయన నాయకత్వం ఉద్యోగులకు ప్రేరణగా నిలుస్తోంది. ప్రజా సమస్యల పరిష్కారంలో అనునిత్యం శ్రమిస్తూ, ఉద్యోగ సంఘాలకు వెన్నుముకగా నిలుస్తున్న ఆ అధికారి నూరేళ్ల ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షిస్తున్నాం" అని అన్నారు.జేఏసీ కన్వీనర్ మడిపల్లి కాళీచరణ్ మాట్లాడుతూ "ఆర్డీవో గారి సహకారం, మార్గదర్శనం వల్ల కార్యాలయ వాతావరణం సానుకూలంగా మారింది. ఉద్యోగుల ఉత్సాహం మరింత పెరిగింది" అని పేర్కొన్నారు.తదుపరి ఆర్డీవో కే. మహేశ్వర్ గారు అందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ, "ఉద్యోగులు ప్రజాసేవలో అంకితభావంతో కొనసాగాలని" ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో టీఎన్జీవో, టీజీవో నాయకులు, జిల్లా అధికారులు, ఉద్యోగులు పాల్గొని కేక్ కట్ చేసి వేడుకలను ఆనందంగా జరుపుకున్నారు.కార్యక్రమంలో సరస్వతి, సబిత, నరేందర్, సుధాకర్, టీఎన్జీవో జిల్లా కోశాధికారి కిరణ్ కుమార్ రెడ్డి, కేంద్ర సంఘం నాయకులు నాగుల నరసింహస్వామి, ప్రభాకర్ రెడ్డి,
రాగి శ్రీనివాస్, టీజీవో జిల్లా కార్యదర్శి అరవింద్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు మారుపాక రాజేష్ భరద్వాజ్, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం నాయకులు కోట రామస్వామి, కార్యదర్శి శంకర్, ఇరమల్ల శారద, బారి శ్రీనివాస్, రాజేశ్వరరావు, జగన్ గౌడ్, గిరిధర్ రావు, జీవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పెనుబల్లిలో విశ్వ ప్రగామి ట్రస్ట్ కేంద్రాలు ప్రారంభం





**చర్చ, సత్తుపల్లి:**యునైటెడ్ పాస్టర్స్ అసోసియేషన్ విశ్వ ప్రగామి ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం పెనుబల్లి మండలంలో 6 కేంద్రాలు ప్రారంభించినట్లు ఆ సంస్థ ప్రతినిధి రాజచంద్ర తెలిపారు. సంస్థ ఏర్పాటు చేసిన 6 కేంద్రాల ద్వారా చదువు నేర్చుకోవడానికి ఆసక్తి ఉన్న వారికి కావలసిన పరికరాలు బోర్డులు, పలకలు, లైట్లు, మొక్కలు, పుస్తకాలు పంపిణీ చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. అనంతరం పెనుబల్లి మండల యునైటెడ్ పాస్టర్ అసోసియేషన్ వ్యవస్థాపకులు కొత్తపల్లి మిషక్ మాట్లాడుతూ మండలంలో విశ్వ ప్రగామి ట్రస్ట్ సేవలను కొనియాడారు. ఈ సామాజిక సేవా సంస్థ ద్వారా 6 గ్రామాలలో వయోజన విద్య అభివృద్ధి జరుగుతుందని, నిరుపేద కుటుంబాలకు లబ్ధి చేకూరుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ట్రస్టు సేవల ద్వారా సామాజిక, ఆర్థిక, ఆరోగ్య, విద్యారంగాలలో నిరుపేదలు అభివృద్ధి చెందుతారని సంస్థ ప్రతినిధి రాజచంద్ర, మిషక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ కె.ప్రభాకర్, ఏఎల్ టీచర్ శిరోమణి, దివ్య, జయమ్మ, విజయమ్మ, వరలక్ష్మి, ఇజ్రాయేల్, పలు గ్రామాల ప్రజలు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపికి బీసీల పట్ల చిత్తశుద్ధి ఉంటే..42 శాతం రిజర్వేషన్ కల్పించాలి

- ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంబటి జోజి రెడ్డి..
- కరీంనగర్ లో నిరసన కార్యక్రమంలో పాల్గొన్న అంబటి జోజి రెడ్డి..





**చర్చ :- కరీంనగర్** :బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు కోరుతూ తెలంగాణ బంద్ లో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని బంద్ కార్యక్రమాన్ని పాల్గొనడం జరిగింది..కరీంనగర్ బస్టాండ్ వద్ద తెలిపిన నిరసన కార్యక్రమంలో వామపక్ష పార్టీలు, బీసీ సంఘాల నాయకులతో కలిసి ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంబటి జోజి రెడ్డి ఆర్టీసీ బస్సులు బయటకు రాకుండా డిపోల ముందు బైఠాయింపు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్టుయిుంలో బీసీ సంఘాలుచే నిర్వహించిన బంద్ (42 శాతం రిజర్వేషన్ కోసం) ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ పూర్తి మద్దతు తెలుపుతోంది అని ఈ బంద్ ద్వారా
బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు ఆమోదించేలా కేంద్ర ప్రభుత్వం కృషి చేయాలని అన్నారు.. కేంద్ర క్యాబినెట్లో బీసీ బిల్లుకు చట్టబద్ధత కల్పించి వెంటనే తెలంగాణలో స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహించాలని కోరారు.
స్థానిక సంస్థ ఎన్నికలు లేకపోవడంతో గ్రామపంచాయతీలు మున్సిపాలిటీలు అధ్వానంగా మారాయని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ 42 శాతం అమలుపరిచే విధంగా కేంద్ర ప్రభుత్వం పై కాంగ్రెస్ ప్రభుత్వం ఒత్తిడి తేవాలి అని కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు నాయకులు రాష్ట్రంలో ఆందోళన కార్యక్రమాలు చేయడం కాదు అని ఢిల్లీలో బిజెపి ఆఫీస్ ముందు రేవంత్ రెడ్డి నాయకత్వంలో పార్లమెంటు ముందు అన్ని పార్టీలను కలుపుకుపోయి ఆందోళన కార్యక్రమాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. బిజెపి పార్టీకి బీసీల పట్ల చిత్తశుద్ధి కేంద్రంలో ప్రత్యేక పార్లమెంట్ ఏర్పాటు చేసి బీసీల రిజర్వేషన్ ఆమోదించాలని అన్నారు.బీసీలను మోసం చేయడం కోసమే రాష్ట్రంలో బీజేపీ పార్టీ కొత్త డ్రామాలు తెలంగాణ లో ఆడుతున్నాయని,
వెంటనే తెలంగాణలో ఉన్న బిజెపి బీసీ ప్రజా ప్రతినిధులు వారి పదవులకు రాజీనామా చేసి బిసి ఉద్యమంలో పాల్గొనాలి అని అన్నారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించకపోతే మరిన్ని రాష్ట్రవ్యాప్తంగా ఆల్ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ తరఫున పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు తెలుపుతామని జోజి రెడ్డి అన్నారు..ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ కరీంనగర్ నగర అధ్యక్షుడు సత్య రావు,శ్రీనివాస్,ప్రసాద్,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

## యువతకు మంచి అవకాశాలు కల్పించడమే నా ధ్యేయం: ఎమ్మెల్యే జారె





**చర్చ, అశ్వారావుపేట:** విద్యార్థులు భవిష్యత్తులో మంచి అవకాశాలను అందిపుచ్చుకునేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అన్నారు. శనివారం ములకలపల్లి మండల కేంద్రంలోగల ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఎమ్మెల్యే సందర్శించారు. కళాశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలించి, త్వరలోనే అవసరమైన వసతి సదుపాయాలు కల్పించి విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా మండలంలో క్రీడా అభివృద్ధి కోసం మినీ స్టేడియం ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. ఈ మేరకు అవసరమైన క్రీడా స్థలాన్ని మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు.

## కరీంనగర్ లో నిర్వహించిన బీసీల బంద్ లో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ





**చర్చ:- కరీంనగర్** :ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ కరీంనగర్ జిల్లా కమిటీ, ఆల్ ఇండియా యూత్ లీగ్ బండారి శేఖర్, రావుల ఆదిత్య ఆధ్వర్యంలో బిసి లకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలనీ బీజేపీ వైఖరికి నీరసంగా పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. బైక్ ర్యాలీని కామన్ నుండి, తీగల బ్రిడ్జి, బైపాస్ , ఎన్టీఆర్ చౌరస్తా, కలెక్టరెట్, బస్టాండ్, తెలంగాణ చౌరస్తా %=ఒదీ% చౌరస్తా మీదిగా పెద్ద ఎత్తున ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ కరీంనగర్ జిల్లా కమిటీ, ఆల్ ఇండియా యూత్ లీగ్ ఆధ్వర్యంలో బండారి శేఖర్, రావుల ఆదిత్య ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది.
కరీంనగర్ జిల్లాల్లో బైపాస్ ఏరియాలో కాకతీయ టాయోట, హీరో , రాయల్ ఇంఫిల్డ్ షోర్ రూమ్ లు ,సిట్రోజన్ ఓపెన్ ఉంటే ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్. ఆల్ ఇండియా యూత్ లీగ్ రాష్ట్ర కన్వినర్ రావుల ఆదిత్య లు ఆధ్వర్యంలో బంద్ నిర్వహించడం జరిగింది. ఆర్ట్స్ కాలేజి, తెలంగాణ చౌరస్థలో వైన్స్ ను కూడా దగ్గర ఉండి బంద్ పెట్టించడం జరిగింది. అనంతరం ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్యాక్ పార్టీ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్. ఆల్ ఇండియా యూత్ లీగ్ రాష్ట్ర కన్వినర్ రావుల ఆదిత్య లు మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని బీజేపీ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీ సంఘాల నాయకుడు బిజెపి రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య కేంద్ర ప్రభుత్వం తో మాట్లాడి పార్లమెంట్లో బిల్లు పాస్ అయ్యే విధంగా ఒత్తిడి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే బీజేపీ రాజ్యసభ సభ్యత్వనికి రాజీనామాచేసి 42 శాతం రిజర్వేషన్ కోసం ఉద్యమాలు నిర్వహించాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించి స్థానిక సంస్థ ఎన్నికలకు వెళ్లాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి బీసీ రిజర్వేషన్ బిల్లు పార్లమెంటులో ఆమోదం అయ్యేవిధంగా పోరాటం చేయాలని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేంతవరకు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ పోరాటం చేస్తుందని తెలిపారు. బీసీ సంఘాలతో కలుపుకొని రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో కోహెడ వేణు, సాయి, అనురాగ్ , సాయిరాం, మహేష్ , సాయికిరణ్ రెడ్డి, పవన్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ నిధులు ప్రజలకు ఉపయోగపడేలా చూడాలి: ఎమ్మెల్యే జారే



**చర్చ, అశ్వారావుపేట:** గ్రామాల అభివృద్ధి కోసం ప్రభుత్వం కేటాయించిన నిధులను సద్వినియోగం చేసుకుంటూ, ప్రతి పథకం ప్రజలకు ఉపయోగపడేలా చూసుకోవాలని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అధికారులకు సూచించారు. శనివారం ములకలపల్లి సబ్ డివిజన్ పరిధిలోని ములకలపల్లి, అన్న పురెడ్డిపల్లి, చంద్రుగొండ మండలాల పంచాయతీరాజ్ పనుల పురోగతిపై గండుగులపల్లిలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రహదారులు, తాగునీటి పథకాలు, డ్రైనేజీ, గ్రామీణ అభివృద్ధి పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ డీఈ సైదులు రెడ్డి, ఏఈలు శ్రీనివాస్, సురేష్, వర్క్ ఇన్స్పెక్టర్ శ్యామ్ పాల్గొన్నారు.

## మోదీ వికసిత్ భారత్, చంద్రబాబు విజన్ ఆంధ్రతో మంచి ఫలితాలు



**అమరావతి:** కేఎల్ విశ్వవిద్యాలయం నుంచి మూడు శాటిలైట్లు లాంచ్ కావడం ఆనందంగా ఉందని కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ అన్నారు. యూనివర్సిటీ విద్యార్థుల నైపుణ్యం. సృజనాత్మకత ఎలాంటిదో శాటిలైట్లు తెలియజేస్తా యని తెలిపారు. విద్యార్థులు రెండేళ్ల క్రితమే.. కేఎల్‌శాట్ 1 లాంచ్ చేశారని గుర్తు చేశారు. (శనివారం) లాంచ్ చేసిన కాన్‌శాట్, ఇస్రో సహకారంతో లాంచ్ అయిందని పేర్కొన్నారు.కేఎల్ యూనివర్సిటీ నుంచి లాంచ్ అవుతున్న శాటిలైట్లు వాతావరణం, ఓజోన్ పొర, హెల్త్ ఇలా వివిధ అంశాలకు సంబంధించి డేటా అందిస్తాయని భూపతిరాజు శ్రీనివాస వర్మ తెలిపారు. ప్రధాని మోదీ వికసిత్ భారత్, సీఎం చంద్రబాబు విజన్ ఆంధ్ర.. కలిసి మంచి ఫలితాలు ఇస్తున్నాయని పేర్కొన్నారు. ప్రతి కళాశాల ప్రయోగశాలగా మరాల్సిన అవసరం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతి కాలేజీ, యూనివర్సిటీలో ప్రయోగాలు జరగాలని సూచించారు. విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను ఉపాధ్యాయులు వెలికి తీయాలన్నారు. భారత్ టెక్నాలజీలో అనేక దేశాలతో పోటీ పడుతోందని కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ వెల్లడించారు.

## హెూంమంత్రి పేరుతో బురిడీ మోసపోయిన శ్రీవారి భక్తులు




**తిరుమల, అక్టోబర్ 18:** కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవారి దర్శనం కోసం పెద్దసంఖ్యలో భక్తులు తరలివస్తుంటారు. ఆ శ్రీనివాసుడిని కనులారా వీక్షించి పునీతులవుతుంటారు భక్తులు. ఏడాదిలో ఒక్కసారన్నా తిరుమలకు రావాలని తపించిపోతుంటారు. అయితే తిరుమల శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తుల పట్ల కొందరు మోసపూరితంగా వ్యవహరిస్తుంటారు. శ్రీవారి దర్శనం టికెట్లు ఇస్తామని.. దగ్గరుండి శ్రీవారి దర్శనానికి ఏర్పాట్లు చేస్తామంటూ భక్తులను నమ్మబలుకుతారు. వీరి మాయమాటలు నమ్మిన కొందరు భక్తులు త్వరగా శ్రీవారి దర్శనం అవుతుందని భావించి వారికి డబ్బులు ఇస్తుంటారు. తీరా తిరుమలకు వెళ్లాక సదరు వ్యక్తి మోహం చాటేయడంతో తాము మోసపోయినట్లు గుర్తించి లబోదిబోమంటుంటారు. ఇప్పుడు తాజాగా ఇలాంటి ఘటనే తిరుమలలో చోటు చేసుకుంది. శ్రీవారి సేవా టికెట్ల పేరుతో మోసానికి పాల్పడ్డాడు దళారి.శ్రీవారి సేవా టిక్కెట్లు ఏర్పాటు చేస్తామని ఓ దళారీ భక్తులను మోసం చేశాడు. ఏకంగా హెూంమంత్రి, టీటీడీ ఉద్యోగుల పేరు చెప్పి భక్తులను బురిడీ కొట్టించాడు దళారి అశోక్. ఇతడి మాటలు నమ్మిన భక్తులు బాగానే సమర్పించారు. గూగుల్ పే, ఫోన్ పే ద్వారా భక్తుల నుంచి దాదాపు 4 లక్షల 10వేల రూపాయలు వరకు వసూలు చేశాడు దళారీ. అయితే డబ్బులు తీసుకున్న వెంటనే ఫోన్ ఆఫ్ చేసి దళారీ పరారయ్యాడు. అయితే దళారీ చేతిలో మోసపోయమని గ్రహించిన తెలంగాణకు చెందిన బజ్రంగ్ అమన్ గోయల్.. విజిలెన్స్ వింగ్‌ను ఆశ్రయించాడు. దళారీ మోసం గురించి ఈ మెయిల్ ద్వారా టీటీడీ విజిలెన్స్ వింగ్ అధికారులకు ఫిర్యాదు చేశాడు భక్తుడు. విజిలెన్స్ వింగ్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇలాంటి దళారీల పట్ల శ్రీవారి భక్తులు అప్రమత్తంగా ఉండాలని టీటీడీ అధికారులు సూచిస్తున్నారు.

## బీజేపీకి ఒక మతాన్ని అంటకట్టడం కరెక్ట్ కాదు: పి.వి.ఎన్.మాధవ్



**అమరావతి, అక్టోబర్ 18:** బీజేపీ పార్టీకి ఒక మతాన్ని అంటకట్టడం కరెక్ట్ కాదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్.మాధవ్ అన్నారు. తిరుపతి పట్టణంలో ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడారు. సర్వధర్మ సమభావన, హైందవ ధర్మం నిత్యనూతనమనేది బీజేపీ నినాదమని స్పష్టం చేశారు. లోకాకళ్యాణార్ధ%శీ%..అన్ని వర్గాల ప్రజల క్షేమం కోసం దేశవ్యాప్తంగా యాగాలు నిర్వహిస్తామని చెప్పారు. వివక్ష గురవుతున్న సమాజంలో వారి గుర్తింపు, గౌరవాన్ని పెంచుతామని చెప్పారు.క్షురకులు అంటే సమాజంలో చిన్నచూపు ఉందని.. నాయిబ్రాహ్మణులు బలహీనులు కాదు, బలవంతులని తెలియచెప్పడమే బీజేపీ ఉద్దేశ్యమని తెలిపారు సంజీవిని, స్వరం కార్యక్రమాన్ని బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నామని ప్రకటించారు. నాయిబ్రాహ్మణులకు నాదస్వరం, ధన్వంతరి ఆయుర్వేదం రెండూ తెలుసు అని వ్యాఖ్యానించారు.

## ఉద్యోగ సంఘాలతో సర్కార్ కీలక చర్చలు




**అమరావతి, అక్టోబర్ 18:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుఆదేశాలతో ఉద్యోగ సంఘాలతో మంత్రి వర్గ ఉపసంఘం (శనివారం) సమావేశమైంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మంత్రుల స్థాయిలో తొలిసారి సమావేశం ఏర్పాటు చేశారు. మంత్రులు పయ్యావుల కేశవ్, నాదెండ్ల మనోహర్, సత్యకుమార్ యాదవ్.. ఉద్యోగ సంఘాలతో చర్చలు జరపనున్నారు. ఏపీ జేఏసీ అమరావతి అధ్యక్షుడు బొప్పరాజు, ఏపీ ఎన్జీవో అధ్యక్షుడు విద్యాసాగర్, ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సూర్యనారాయణ, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరయ్యారు. దీపావళికి ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త సర్కారు నుంచి ఆశిస్తున్నామని ఉద్యోగ సంఘాల నేతలు తెలిపారు. ఉద్యోగ సంఘాలతో ప్రభుత్వం చర్చలు జరపటాన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు. నాలుగు డీఏలు చెల్లించాలని కోరతామని.. అవి ఈరోజు కాకపోయినా దశల వారీగా అయినా చెల్లించాల్సిందే అని స్పష్టం చేశారు. 12వ పీఆర్సీ కమిషన్‌ను వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులకు ఇచ్చే హెల్త్ కార్డులు ఆసుపత్రుల్లో సక్రమ అమలుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న ఆర్థిక, ఆర్థికేతర అంశాలపై నేటి ఓ రూట్ మ్యాప్ వస్తుందని ఆశిస్తున్నామని ఉద్యోగ సంఘాల నేతలు ఆశాభావం వ్యక్తం చేశారు.

# వైసీపీవి అన్నీ కలలే త్వరలోనే వాస్తవాలు బయటకు




**విజయవాడ, అక్టోబర్ 18:** సీఎం చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిపై ప్రపంచ వ్యాప్తంగా చర్చ జరుగుతోందని మంత్రి పార్థసారథిఅన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ. గోబెల్స్ సిగ్గుపడేలా అభివృద్ధి జరుగుతోందన్నారు. వైసీపీ అసత్య ఆరోపణలు చేస్తోందని మండపడ్డారు. గత ఐదేళ్లు ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారని. ప్రజలు ఎలా బుద్ధి చెప్పారో ఎన్నికల్లో చూశామ న్నారు మంత్రి. మద్యం కుంభకోణాల్లో వాస్తవాలు బయటపడుతు న్నాయని. దీనితో కల్తీ మద్యం పేరిట డైవర్ట్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆరోపించారు. నాటి వైసీపీ పాలనలో మద్యంలో కూడా హానికర పదార్థాలు ఉన్నాయని రిపోర్ట్ వచ్చిందని వెల్లడించారు. అయితే ఈరోజు మద్యం పరీక్షల్లో హానికర పదార్థాలు లేవని రిపోర్ట్ వచ్చిందని. అది కూటమి ప్రభుత్వ నిస్పక్ష ధోరణి అని చెప్పుకొచ్చారు.కల్తీ మద్యంపై ఉక్కుపాదం మోపుతున్నామని తెలిపారు. టీడీపీ నేతలున్నా పార్టీ నుంచి ఇప్పటికే సస్పెండ్ చేశామని అన్నారు. కల్తీ మద్యాన్ని అరికట్టాలని ప్రభుత్వ సురక్ష యాప్ తీసుకొచ్చిందని తెలిపారు. యాప్ ద్వారా హెూలో గ్రామ్ నుంచి సమాచారం తెలుసుకోవచ్చుని.. దీనిపై తప్పుడు సమాచారం ప్రచారం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. వైసీపీ హయాంలో స్కూటర్స్‌లో మద్యం డోర్ డెలివరీ చేశారని.. నేడు నేతి బీరకాయ మాటలు చెప్పటం హాస్యాస్పదమంటూ ఎద్దేవా చేశారు. డిజిటల్ పేమెంట్స్ కే ఎక్కువ ప్రాధాన్యత అని తేల్చిచెప్పారు. ప్రభుత్వ అధికారులతో తాము మద్యం అమ్మడం లేదని స్పష్టం చేశారు. తక్కువ ధరకు లిక్కర్‌ను అన్ని నియోజకవర్గాల్లో అందిస్తున్నామని అన్నారు. బార్లలో 15 శాతం ఎక్కువ ట్యాక్స్‌తో లిక్కర్ అమ్మే దానిపై కమిటీ వేయనున్నట్లు తెలిపారు.పీపీపీ విధానంపై వైసీపీకి చిత్తశుద్ధి ఉంటే అసెంబ్లీలో మాట్లాడేవారన్నారు. చంద్రబాబు నాయకత్వంలో కుంభకోణాలు లేకుండా పాలన సాగుతోందన్నారు. తక్కువ ధరకు నాణ్యమైన మద్యాన్ని అందిస్తున్నామని చెప్పారు. అధికారుల మనోధైర్యం దెబ్బ తీసేలా వైసీపీ ప్రవర్తిస్తోందని విమర్శించారు. చట్టపరంగా పని చేసే అధికారులకు అండగా ప్రభుత్వం ఉంటుందని తెలిపారు. వైసీపీ అధికారంలోకి వస్తామని కలలు కంటోందని ఎద్దేవా చేశారు. దళిత, బడుగు వర్గాల అధికారులే టార్గెట్‌గా వైసీపీ వ్యవహరి స్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సిట్ త్వరలో కల్తీ మద్యంపై వాస్తవాలుబహిర్గతం చేస్తుందని మంత్రి పార్థసారథి పేర్కొన్నారు.

## నిధుల కొరత వాస్తవమే అయినప్పటికీ: మంత్రి నారాయణ



**విజయవాడ, అక్టోబర్ 18:** నగరంలో నిర్వహించిన స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..తూర్పు నియోజకవర్గంలో నిర్వహించిన స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొనటం జరిగిందని.. ఈ కార్యక్రమాన్ని 2014లో సీఎం చంద్రబాబు ప్రారంభించినట్లు గుర్తుచేశారు. పీఎం మోదీ ఏ నిబంధనలు అయితే పెట్టారో అవే స్వచ్ఛాంధ్రలో ఉన్నాయని తెలిపారు. ప్రతి నెల 3వ శనివారం స్వచ్ఛాంధ్ర కార్యక్రమం ఉంటుందని.. ప్రతి నెల ఒక థీమ్‌తో ముందుకు వెళు న్నామన్నారు. కాలుష్య నివారణ , సోలార్, గ్రీన్ ఎనర్జీ, సూర్య ఘర్ వంటి వాటిపై అవగాహన కల్పించడం జరుగుతుందని వెల్లడించారు. సూర్య ఘర్‌లో ప్రతి ఒక్కరికి సబ్సిడీ ఉంటుందని పేర్కొన్నారు.ఎస్సీ, ఎస్టీలకు పూర్తి స్థాయిలో సబ్సీడీ అందిస్తున్నామని తెలిపారు. డ్రైనేజ్ వాటర్‌ను కాల్వలోకి మళ్ళించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. 2014, 2019 లో అనేక స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలు చేపట్టామని.. కానీ 2019, 2024 మధ్య స్వచ్ఛాంధ్రను పక్కన పెట్టారని మండిపడ్డారు. మళ్ళీ 2024లో కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత తిరిగి స్వచ్ఛాంధ్రను పట్టాలు ఎక్కించడం జరిగిందన్నారు. మున్సిపలిటీలో లైట్స్, రోడ్డుపై దృష్టిపెట్టామని చెప్పారు. నిధుల కొరత ఉన్న మాట వాస్తవమని.. గత ప్రభుత్వం చేసిన 10 లక్షల కోట్ల అప్పులు ఉన్నందున కొంత ఇబ్బంది ఉందన్నారు. అన్నిం టినీ అధిగమిస్తూ ముందుకు వెళ్తున్నామని మంత్రి నారాయణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి నారాయణతో పాటు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు పాల్గొన్నారు.

# ఆస్ట్రేలియా పర్యటనకు మంత్రి లోకేష్



**అమరావతి, అక్టోబర్ 18:** ఏపీ విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఆస్ట్రేలియాలో పర్యటించనున్నారు. ఈనెల 19 నుంచి 24 వరకు ఆరు రోజులపాటు ఆస్ట్రేలియాలో లోకేష్ పర్యటిస్తారు. ఈ మేరకు మంత్రి ఆస్ట్రేలియా పర్యటన షెడ్యూల్ ఖరారైంది. ఇందులో భాగంగా ఆస్ట్రేలియా వర్సిటీల్లో అధునాతన బోధనా పద్ధతులపై అధ్యయనం చేయనున్నారు మంత్రి. సీఐఐ పార్ట్‌నర్ షిప్ సమ్మిట్ విజయవంతంపై రోడ్ షోలకు మంత్రి లోకేష్ హాజరుకానున్నారు.కాగా..ఏపీకి భారీ పెట్టుబడులను తీసుకురావడమే లక్ష్యంగా మంత్రి లోకేష్ ఇప్పటికే వివిధ దేశాల్లో పర్యటించిన విషయం తెలిసిందే. ఆయా పర్యటనలు విజయవంతమై అనేక కీలక పెట్టుబడులను రాష్ట్రానికి తీసువచ్చారు. తాజాగా ఇప్పుడు ఆస్ట్రేలియాలో మంత్రి లోకేష్ పర్యటించనున్నారు. (ఆదివారం) నుంచే ఈ పర్యటన కొనసాగనుంది. ఆస్ట్రేలియా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే స్పెషల్ విజిట్స్ ప్రోగ్రామ్‌లో పాల్గొనాలని లోకేష్‌కు ఢిల్లీలోని ఆస్ట్రేలియా హైకమిషనర్ ఫిలిప్ గ్రీన్ ప్రత్యేక ఆహ్వాన లేఖను పంపిన విషయం తెలిసిందే.మానవ వనరులు, సాంకేతిక, ఆర్థికాభివృద్ధి రంగాల్లో మంత్రి లోకేష్ నాయకత్వాన్ని ప్రశంసించిన ఆస్ట్రేలియా ప్రభుత్వం ఈ మేరకు ఎస్‌వీపీలో భాగస్వామ్యం కావాలని ఆహ్వాన లేఖలో పేర్కొంది. ఈ క్రమంలో రేపటి నుంచి ఈనెల 24 వరకు ఆ దేశానికి వెళ్లి మంత్రి లోకేష్ పర్యటించనున్నారు. మరోవైపు విశాఖ వేదికగా వచ్చే నెల (నవంబర్) 14, 15 తేదీల్లో సీఐఐ సదస్సు జరుగనుంది. ఈ సదస్సులో పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా సిడ్నీ, మెల్‌బోర్న్‌లలో మంత్రి లోకేష్ రోడ్ షోలను నిర్వహించనున్నట్లు తెలుస్తోంది.

## విశాఖలో గూగుల్ పెట్టుబడులతో లక్ష ఉద్యోగాలనేది అవాస్తవం




**విశాఖపట్నం:** విశాఖపట్నంలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు మీద అధికార టీడీపీ, విపక్ష వైసీపీ మధ్య సోషల్ మీడియా వేదికగా మాటల యుద్ధం జరుగుతోంది. కూటమి ప్రభుత్వం ప్రత్యేక చొరవతో విశాఖలో గూగుల్ సంస్థ లక్షా 33 వేల కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిందని కూటమి శ్రేణులు, కార్యకర్తలు పేర్కొంటున్నారు. ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక అభివృద్ధి దిశగా ఇదో కీలకమైన, చరిత్రాత్మక ఒప్పందంగా అభివర్ణిస్తున్నారు. గూగుల్ ఏఐ హబ్ ద్వారా విశాఖ ఏఐ సిటీగా రూపాంతరం చెందుతుందంటున్నారు. విశాఖలో గూగుల్ పెట్టుబడుల ద్వారా మరిన్ని సంస్థలు వైజాగ్ వైపు దృష్టి సారిస్తాయంటున్నారు.అయితే వైసీపీ మాత్రం ఇదంతా కేవలం ప్రచారం మాత్రమేనంటోంది. గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు వలన భారీగా ఉద్యోగాలు రావని చెప్తోంది. గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు వలన వచ్చే ఉద్యోగాలు తక్కువేనని మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ వంటి నేతలు అభిప్రాయపడుతున్నారు. ఇన్ని కొన్ని ఉద్యోగాల కోసం ఏపీ ప్రభుత్వం.. గూగుల్ సంస్థకు ఏకంగా రూ.22 వేలకోట్లు రాయితీలు, ప్రోత్సాహకాలు ఇస్తోందని ఆరోపిస్తున్నా రు.ఈ క్రమంలోనే బీజేపీ సీనియర్ నేత, ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు విశాఖలో గూగుల్ పెట్టుబడులపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. విశాఖలో గూగుల్ డేటా సెంటర్ వలన లక్షా 80 వేల ఉద్యోగాలు వస్తాయనే మాట అవాస్తమని అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడిన విష్ణు కుమార్ రాజు.. గూగుల్ ద్వారా ఎన్ని ఉద్యోగాలు వస్తాయని చాలా మందికి అనుమానాలు ఉన్నాయన్నారు, డేటా సెంటర్ అంటే కాల్ సెంటర్ కాదని అన్నారు. సమాచారాన్ని స్టోర్ చేస్తుందని తెలిపారు. గూగుల్ సంస్థలో1.80 లక్షల ఉద్యోగాలు వస్తాయనేది సరైంది కాదని అభిప్రాయపడ్డారు. ప్రత్యక్షంగా అన్ని ఉద్యోగాలు రావన్నారు. డేటా సెంటర్ వలన ఎక్కువ ఉద్యోగాలు రావన్న విష్ణుకుమార్ రాజు. అయితే ఇక్కడ ఉద్యోగాలు సమస్య కాదని చెప్పుకొచ్చారు. దీంతో విష్ణు కుమార్ రాజు వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరిం చుకున్నాయి.ఉచిత బస్సు ప్రయాణంపై విష్ణు కుమార్ రాజు కీలక వ్యాఖ్యలమరోవైపు ఏపీ ప్రభుత్వం స్త్రీ శక్తి పథకం పేరుతో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం కల్పిస్తున్న సంగతి తెలిసిందే. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమం ఆగస్ట్ 15 నుంచి అమలవుతోంది. గుర్తింపు కార్డులు చూపించి మహిళలు ఐదు రకాల బస్సులలో ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని పొందుతున్నారు. అయితే ఉచిత బస్సు పథకంపైనా విష్ణు కుమార్ రాజు కీలక వ్యాఖ్యలు చేశారు. ఉచిత బస్సు పథకంతో ప్రయాణంలో మహిళల డామినేషన్ ఎక్కువైందని అభిప్రాయపడ్డారు.బస్సులో టికెట్ ఉన్న మగవాళ్లను కూడా మహిళలు బస్ నుంచి దించేస్తున్నరని అన్నారు. ఈ విషయాన్ని ఆర్టీసీ యూనియన్ నాయకులే చెప్తున్నారన్న విష్ణు కుమార్ రాజు.. మగవాళ్లు ఇబ్బంది పడుతున్నారని అభిప్రాయపడ్డారు. సూపర్ సిక్స్ పథకాల అమల్లో కొన్ని ఇబ్బందులు ఉన్నాయని విష్ణు కుమార్ రాజు అభిప్రాయపడ్డారు.

# ఏలూరు జిల్లా పోలీసుల నయా హిస్టరీ




**ఏలూరు బ్యూరో:** ఏలూరు జిల్లాలో 59 కేసుల్లో పోలీసులు స్వాధీనం చేసుకున్న సుమారు మూడున్నర టన్నుల గంజాయిని ధ్వంసం చేయటానికి సన్నద్ధమయ్యారు. గుంటూరు జిల్లా మంగళగిరి సమీపంలోని జిందాల్ అర్బన్ వేస్ట్ మేనేజ్‌మెంట్ సెంటర్ కు ఈ గంజాయిని తరలించారు.వివరాలు ఇలా ఉన్నాయి. ఏలూరు జిల్లాలో 58 కేసులలో పోలీసులు స్వాధీనం చేసుకున్న 3403.753 కిలోల గంజాయి నీ పర్యావరణ అనుకూల పద్ధతిలో ధ్వంసం చేస్తున్నామని ఏలూరు జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ తెలిపారు. ఏలూరు జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటి ఆధ్వర్యంలో జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లో పట్టుకున్న గంజాయిను ధ్వంసం చేసే కార్యక్రమం చేపట్టారు. ఆంధ్రప్రదేశ్ ఈగల్ ఐజీ రవి కృష్ణ, ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ ఈ ప్రక్రియను పర్యవేక్షించారు.సాధారణంగా గంజాయిని దహనంతో కాలుష్యం ఏర్పడుతుంది. పర్యావరణాన్ని దృష్టిలో ఉంచుకుని గంజాయిని జిందాల్ అర్బన్ వేస్ట్ మేనేజ్‌మెంట్ సెంటర్ లోని ప్రత్యేక , అధునాతన యంత్రాలలో దహనం చేసే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ పద్ధతిలో దహనం చేయడంతో కాలుష్యం అతి తక్కువగా ఉండేలా జాగ్రత్తలు తీసుకున్నారు, ఈ సందర్భంగా ఈగల్ ఐజీ రవి కృష్ణమాట్లాడుతూ, రాష్ట్రంలో మాదక ద్రవ్యాల నియంత్రణపై ఆంధ్రప్రదేశ్(పోలీస్ శాఖ ఉక్కు పాదం మోపిందన్నారు. గంజాయిని ధ్వంసం చేసి, మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయదారు లకు గట్టి హెచ్చరిక పంపించామన్నారు.యువత ప్రజలు డ్రగ్స్, గంజాయి వంటి వాటికి దూరంగా ఉండాలని, లేని పక్షంలో చట్ట ప్రకారం కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. సాధారణంగా గంజాయిని దహనంతో కాలుష్యం ఏర్పడుతుంది. అర్బన్ వేస్ట్ మేనేజ్‌మెంట్ సెంటర్ లోని ప్రత్యేక , అధునాతన యంత్రాలలో దహనం చేసే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ పద్ధతిలో దహనం చేయడంతో కాలుష్యం అతి తక్కువగా ఉండేలా జాగ్రత్తలు తీసుకున్నారు, ఈ సందర్భంగా ఈగల్ ఐజీ రవి కృష్ణమాట్లాడుతూ, రాష్ట్రంలో మాదక ద్రవ్యాల నియంత్రణపై ఆంధ్రప్రదేశ్(పోలీస్ శాఖ ఉక్కు పాదం మోపిం దన్నారు.ఏలూరు జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్మాట్లాడుతూ, గంజాయి అక్రమ రవాణాపై పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని, స్వాధీనం చేసుకున్న గంజాయిని చట్ట ప్రకారం, పారదర్శకంగా ధ్వంసం చేస్తున్నట్టు తెలిపారు..

# పాక్‌లో ప్రతి అంగుళం బ్రహ్మోస్ రేంజ్‌లో ఉంది

**లక్నో:** దాయాది దేశం పాకిస్థాన్‌కు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ గట్టి వార్నింగ్ ఇచ్చారు. పాక్‌లోని ప్రతి అంగుళం బ్రహ్మోస్ క్షిపణుల రేంజ్‌లోనే ఉందని అన్నారు. ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోలోని బ్రహ్మోస్ ఏరోస్పేస్ యూనిట్‌ను ఆయన శనివారం నాడు సందర్శించారు. ఇక్కడ తొలివిడత తయారైన బ్రహ్మోస్ క్షిపణులను సైన్యానికి ఆయన అప్పగించారు.ఈ సందర్భంగా ఆపరేషన్ సిందూర్‌ను విజయవంతం చేసిన భారత సాయుధ బలగాలను రాజ్‌నాథ్ ప్రశంసించారు. అయితే ఇది కేవలం ట్రయిలర్ మాత్రమేనని అన్నారు. దేశంలోని క్షిపణి సామర్థ్యాల నుంచి శత్రుదేశాలు తప్పించుకోలేవన్నారు.'విజయం ఇకపై మనకు చిన్న సంఘటన కాదని ఆపరేషన్ సిందూర్ నిరూపించింది. విజయం మన అలవాటుగా మారింది. మన శత్రువులు ఇకెంతమాత్రం



బ్రహ్మోస్ నుంచి తప్పించుకోలేరనే ధీమా దేశ ప్రజల్లో కలిగింది. ఇప్పుడు పాక్‌లో అణువణువు బ్రహ్మోస్ రేంజ్‌లోనే ఉంది' అని రాజ్‌నాథ్ స్పష్టం చేశారు.బహ్మోస్ కేవలం ఒక క్షిపణి మాత్రమే కాదని, దేశంలో పెరుగుతున్న స్వదేశీ సాంకేతికత, సామర్థ్యాలకు నిదర్శనమని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. వేగం, కచ్చితత్వం, శక్తి ముప్పేటగా రూపొందిన ప్రపంచంలోనే ఉత్తమ క్షిపణి ఇదని అభివర్ణించారు. భారత సాయుధ బలగాలకు బ్రహ్మోస్ 'వెన్నెముక'గా మారిందన్నారు.ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, భారత రక్షణ అవసరాలను తీర్చే స్వావలంభనకు బ్రహ్మోస్ క్షిపణి ప్రతీకని అన్నారు. సొంత రక్షణ అవసరాలను మాత్రమే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న మిత్ర దేశాల రక్షణావసరాలను తీర్చగలిగే సామర్థ్యాన్ని భారత్ సంతరించుకుందని చెప్పారు.

# సరైన సమయంలో జమ్మూకశ్మీర్‌కు రాష్ట్ర హోదాను పునరుద్ధరిస్తాం

**జమ్మూకశ్మీర్:** జమ్మూకశ్మీర్‌కు తగిన సమయంలో రాష్ట్ర హోదాను పునరుద్ధరిస్తామని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా హామీ ఇచ్చారు. లద్ధాఖ్ కేంద్రపాలిత ప్రాంత ప్రజలు లేవనెత్తిన డిమాండ్లకు మంచి పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. పట్నాలో జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడిన అమిత్ షా, జమ్మూకశ్మీర్?పై కీలక వ్యాఖ్యలు చేశారు."ఆర్టికల్? 370 రద్దు తరువాత, ఉగ్రవాద ప్రభావిత జమ్మూకశ్మీర్? మంచి మలుపు తీసుకుంది. గత తొమ్మిది నెలల్లో ఒక్క స్థానిక వ్యక్తి కూడా ఉగ్రవాద గ్రూప్?లో చేరలేదు. 1990ల నుంచి వేర్పాటవాదం చెలరేగుతూ ఉన్న జమ్మూకశ్మీర్?లో చూసిన గుణాత్మక మార్పు ఇది. గతంలో పాకిస్థాన్ మన సరిహద్దుల్లోకి వారి ఉగ్రవాదులను పంపాల్సిన అవసరం లేదని భావించేది. పాక్ మన పిల్లల చేతుల్లో ఆయుధాలు ఉంచి, మనకే వ్యతిరేకంగా పనిచేసేలా చేసేది. కానీ ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోయింది. జమ్మూకశ్మీర్ ప్రజలు తాము భారతదేశం మొత్తానికి చెందిన వారమని, దేశం మొత్తం తమదని భావిస్తున్నారు. ఇప్పుడు జమ్మూకశ్మీర్?లో ప్రజాస్వామ్యం పునరుద్ధరించబడింది. ఇప్పటికే పంచాయితీ, మున్సిపల్, శాసనసభ ఎన్నికలు కూడా జరిగాయి. రాజ్యసభ ఎన్నికలు కూడా కొంతకాలం తరువాత జరుగుతాయి."- అమిత్ షా, కేంద్ర హోంశాఖ మంత్రిప్రమాణ స్వీకారం చేసి ఏడాది గడిచినా రాష్ట్ర హోదా పునరుద్ధరించకపోవడంపై జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా చేసిన వ్యాఖ్యలపై కూడా అమిత్? షా స్పందించారు. "అతను (ఒమర్? అబ్దుల్లా) రాజకీయపరమైన ఒత్తిడి వల్ల అలా చెబుతుండవచ్చు.



కానీ జమ్మూకశ్మీర్?కు రాష్ట్ర హోదా తగిన సమయంలో పునరుద్ధరించబడుతుంది. అది కూడా అతనితో చర్చల తర్వాతనే జరుగుతుంది" అని అమిత్ షా స్పష్టం చేశారు.కాస్త ఓపికగా ఉండండి!మరోవైపు లద్ధాక్?లో ఇటీవల జరిగిన ఆందోళనల గురించి అమిత్ షా మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం "లేహ్, కార్గిల్ కమిటీలతో చర్చలు" జరుపుతోందని అన్నారు. "ప్రజలు కాస్త ఓపికగా ఉండాలని మేము కోరుతున్నాం. వారి న్యాయమైన డిమాండ్లు అన్నింటికీ మంచి పరిష్కారం లభిస్తుంది" అని పేర్కొన్నారు. లద్ధాక్ రాజకీయ, పౌర సమాజాలకు ప్రాతినిధ్యం వహించే లేహ్ అపెక్స్ బాడీ, కార్గిల్ డెమొక్రటిక్ అలయన్స్? సంయుక్త నాయకత్వంను ఉద్దేశించి ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.వాంగ్ చుక్ పరిస్థితి ఏమిటికొందరు నిరసనకారులు లేహ్?లోని బీజేపీ కార్యాలయాన్ని తగలబెట్టడం, కొన్ని ఇతర ప్రభుత్వ భవనాలను ధ్వంసం చేయడం లాంటి పనులు చేశారు. వారిని సోనమ్ వాంగ్‌చుక్ రెచ్చగొట్టారని పేర్కొంటూ పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకున్నారు. దీని గురించి కేంద్ర హోంమంత్రిని ప్రశ్నించగా, "ప్రజల డిమాండ్ల గురించి నేను మాట్లాడగలను. కానీ వ్యక్తి గురించి మాట్లా డలేను. వాంగ్‌చుక్ కేసు ప్రస్తుతం కోర్టు ముందు ఉంది. ఆధారాల ఆధారంగా న్యాయ స్థానం తగిన నిర్ణయం తీసుకుంటుంది" అని అన్నారు. మావోయిస్టులను అంతం చేస్తాం!"గిరిజన ప్రాంతాలను బలవంతంగా అభివృద్ధికి దూరం చేయడం పాపం" అని అల్ట్రా-వామపక్ష భావజా లాన్ని అమిత్?షా దుయ్యబట్టారు. ప్రభుత్వం మావోయిస్టు తిరుగుబాటును కచ్చితంగా అణచివేస్తుందని స్పష్టం చేశారు. "ప్రధాని మోదీ అధికారంలో ఉన్న 11 ఏళ్లలో మేము కనీసం 600 మావోయిస్టు శిబిరాలను కూల్చేశాం. వాటి ఆర్థిక వనరులను నాశనం చేశాం. వారికి ఆయుధాలు చేరకుండా చేశాం. 2026 డిసెంబర్ 31 నాటికి మావోయిజాన్ని పూర్తిగా తుడిచిపెట్టేస్తాం" అని అమిత్?షా పేర్కొన్నారుత్వరలోనే రాష్ట్ర హోదా వస్తుందని ఆశిస్తున్నా: ఒమర్ అబ్దులాజమ్మూకశ్మీర్‌కు రాష్ట్ర హోదా తప్పక వస్తుందని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఆశాభావం వ్యక్తం చేశారు. "పార్లమెంట్?లో మూడు దశలు ఉన్నాయని చెప్పారు. డీలిమిటేషన్?, ఎన్నికలు, రాష్ట్ర హోదా. మొదటి రెండు పూర్తి అయ్యాయి. ఇక మూడోది కూడా జరుగుతుందని ఆశిస్తున్నాం. అయితే రాష్ట్ర హోదా పునరుద్ధరణ కోసం బీజేపీతో పొత్తు పెట్టుకోం. ఎందుకంటే ఇతరులు చేసిన తప్పులను నేను పునరావృతం చేయాలని అనుకోవడం లేదు" అని ఒమర్ అబ్దుల్లా పేర్కొన్నారు.

# అవినీతిపరులు బీజేపీలో చేరగానే వైట్ వాష్ ఎలా అవుతున్నారు

**తమిళనాడు :** కేంద్ర ప్రభుత్వంపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ ధ్వజమెత్తారు. అవినీతిపరులు బీజేపీలో చేరగానే కడిగిన ఆణిము త్యాల్లా వైట్ వాష్ ఎలా అవుతున్నారని ఆయన ప్రశ్నించారు. తమిళనాడు ఆర్థిక మంత్రి తంగం తెన్నరసుతో పాటు యావత్ దేశ ప్రజల మనసుల్లో ఇంకా చాలా ప్రశ్నలు మెదులుతున్నాయని స్టాలిన్ తెలిపారు. వాటిలో కొన్ని ప్రశ్నలను తాను ఇప్పుడు కేంద్ర ప్రభుత్వాన్ని అడుగుతున్నానని చెప్పారు. బీజేపీ కూటమి అనే వాషింగ్ మెషీన్ అవినీతిపరులు, లంచగొండులను మరక లేని తెలుపు రంగులోకి ఎలా మారుస్తోందో చెప్పాలని మోదీ సర్కారును సీఎం నిలదీశారు. జాతీయ ప్రాముఖ్యత కలిగిన ప్రాజెక్టులు, చట్టాలకు హిందీ, సంస్కృత భాషల్లోనే పేర్లు పెట్టే అహంకార భావాన్ని ఎన్‌డీఏ ప్రభుత్వం ఎందుకు ప్రదర్శిస్తోందో క్లారిటీ ఇవ్వాలన్నారు. ఈమేరకు 'ఎక్స్' వేదికగా స్టాలిన్ ఒక పోస్ట్ పెట్టారు.తమిళనాడు ప్రాచీనతను ఎందుకు గుర్తించరు"కేంద్ర మంత్రులు దేశంలో మూఢనమ్మకాలను వ్యాపింపజేస్తూ పిల్లల ఆలోచనా శక్తికి అడ్డుకట్ట ఎందుకు వేస్తున్నారు సైన్సుకు వ్యతిరేకంగా ఆ మంత్రుల వ్యవహార శైలి ఉంది. విపక్షపాలిత రాష్ట్రాల్లో గవర్నర్ల ద్వారా భయాందోళనలను సృష్టించి రాజకీయ ప్రయోజనాన్ని పొందేందుకు కేంద్రం ఎందుకు యత్నిస్తోంది? ఇటీవలే బిహార్‌లో ఓటర్ల జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను ఎందుకు నిర్వహించారు ఓట్లను చోరీ చేసి బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీని గెలిపించేందుకే ఎస్ఐఆర్‌ను నిర్వహించారా? తమిళ



నాడులోని కీలడి, శివగలై వంటి పలు ప్రాచీన పట్టణాల్లో 5,300 ఏళ్ల క్రితమే ఇనుప వస్తువులను వినియోగించిన సాక్ష్యాలతో కూడిన 'కీలడి నివేదిక'ను గుర్తించడానికి కేంద్రం ఎందుకు సిద్ధంగా లేదు? కీలడి నివేదికను తొక్కిపెట్టేందుకు కేంద్రం ఎందుకు యత్నిస్తోంది? ఈ ప్రశ్నలన్నింటికీ ప్రభుత్వం దగ్గర సమాధానాలు ఉన్నాయా? లేదంటే మునుపటిలాగే వాట్సాప్ యూనివర్సిటీ వేదికగా తప్పుడు ప్రచారానికి తెరతీస్తారా" అని సీఎం స్టాలిన్ ప్రశ్నలను సంధించారు.రాజకీయ దురుద్దేశంతోనే తమిళనాడుకు అన్యాయం ఇటీవలే కేంద్ర సర్కారుపై తమిళనాడు ఆర్థిక మంత్రి తంగం తెన్నరసు తీవ్ర ఆరోపణలు చేశారు. ధర్మబద్ధంగా తమిళనాడు రాష్ట్రానికి ఎన్ని నిధులు అందాలో, అన్ని నిధులను కేంద్రం ఇవ్వడం లేదని ఆయన ఆరోపించారు. రాజకీయ దురుద్దేశంతోనే తమిళనాడుకు కేంద్ర సర్కారు ఇలాంటి అన్యాయం చేస్తోందన్నారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి తగినన్ని నిధులను సాధించేందుకు తన నిరసనలను కొనసాగిస్తానని తంగం తెన్నరసు తేల్చి చెప్పారు. విద్యాహక్కు అమలు కోసం తమిళనాడుకు రూ.4వేల కోట్లను కేటాయించాల్సి ఉండగా, రూ.450 కోట్లనే కేంద్రం ఇచ్చిందన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకం జల్ జీవన్ మిషన్ ద్వారా తాగునీటి ప్రాజెక్టులను నిర్మించి నిర్వహిస్తుంటామని, దానికి నిధులు అందకపోవడంతో శుద్ధిచేసిన తాగునీటి పంపిణీ ప్రశ్నార్థకంగా మారిందన్నారు. రాష్ట్రంలోని జల్ జీవన్ మిషన్ ప్రాజెక్టులకు కేంద్రం నుంచి ఇంకా రూ.3,407 కోట్ల బకాయిలు రావాల్సి ఉందని తమిళనాడు ఆర్థిక మంత్రి వివరించారు.ఎక్స్‌ప్రెస్ వేలు, రైల్వే ప్రాజెక్టుల్లోనూ మొండిచెయ్యిదేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాలకు 8 కొత్త ఎక్స్‌ప్రెస్ వేలను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసింది. వీటి నిర్మాణానికి రూ.50,655 కోట్లను వెచ్చించనున్నారు. అయితే వీటిలో ఒక్క ఎక్స్‌ప్రెస్ వేను కూడా తమిళనాడుకు మంజూరు చేయకపోవడం గమనార్హం. కొత్త ఎక్స్‌ప్రెస్ వే ప్రాజెక్టుల కేటాయింపులో ఉత్తర్?ప్రదేశ్ (రూ.11,800 కోట్లు), గుజరాత్ (రూ.10,500 కోట్లు), మహారాష్ట్ర (రూ.17,800 కోట్లు) ప్రాధాన్యాన్ని పొందాయి. ఇవన్నీ బీజేపీ పాలిత రాష్ట్రాలే కావడం గమనార్హం. రైల్వే ప్రాజెక్టులకు నిధుల కేటాయింపులోనూ ఉత్తర్?ప్రదేశ్ రాష్ట్రమే ముందంజలో నిలిచింది. ఆ రాష్ట్రానికి ఒక్క ఏడాదిలోనే రూ.19,858 కోట్లను మంజూరు చేశారు. అయితే తమిళనాడులోని రైల్వే ప్రాజెక్టులకు మూడేళ్లకుపైగా వ్యవధిలో రూ.19,068 కోట్లను కేటాయించారు.

# పండుగల సీజన్‌లో ఆర్థిక వ్యవస్థ పుంజుకోవటానికి జీఎస్‌టీ 2.0 ప్రధాన కారణం

**న్యూ ఢిల్లీ :**జీఎస్‌టీ సంస్కరణలు భారత్ ఆర్థిక వ్యవస్థపై గణనీయమైన ప్రభావాన్ని చూపాయని, తద్వారా ఆశించిన ప్రయోజనాలను వినియోగదారులకు చేరుతున్నాయని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. కొనుగోళ్లు భారీగా పెరిగాయని పేర్కొ న్నారు. శనివారం ఢిల్లీలో కేంద్ర ఐటీ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్, కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పియూశ్ గోయల్‌తో సంయుక్తంగా నిర్వహించిన మీడియా సమావేశంలో నిర్మలా సీతారామన్ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు.నవరాత్రి వేడుకల తొలిరోజు జీఎస్‌టీ శ్లాబ్‌ల తగ్గింపు అమల్లోకి వచ్చినట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. ఈ నిర్ణయాన్నిప్రజలు స్వాగతిస్తున్నట్లు చెప్పారు. 'జీఎస్‌టీ సంస్కరణల




ఫలితంగా కొనుగోళ్లు పెరిగాయి. ప్రతి ఉత్పత్తి విషయంలో వినియోగదారులకు ప్రయోజనాలు అందిస్తున్నాయని మేం విశ్వసిస్తున్నాం. కొన్ని వస్తువుల విషయంలో వ్యాపార సంస్థలు జీఎస్?టీ రేటు తగ్గింపుతో వచ్చిన లాభాలను అంతకంటే ఎక్కువ మొత్తంలో వినియోగదారులకు అందించాయి. జీఎస్?టీ అనుగుణంగా ధరలు తగ్గించకపోవడంపై వినియోగదారుల వ్యవహారాల శాఖకు 3,169 ఫిర్యాదులు వచ్చాయి. ఇందులో 3,075 ఫిర్యాదులను సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఇన్డైరెక్ట్ టాక్సెస్ అండ్ కస్టమ్స్ లోని నోడల్ అధికారులకు పంపించారు. మొత్తం 94 ఫిర్యాదులను ఆ శాఖ పరిష్కరించింది. వినియోగదారుల ఫిర్యాదులను మరింత వేగంగా పరిష్కరించేందుకు గ్రీవెన్స్ రిపోర్టింగ్ పోర్టల్‌లో కొత్త ఫీచర్‌ను తీసుకురానున్నాం. దీని ద్వారా ఫిర్యాదులు ఆయా ప్రాంతాల చీఫ్ కమిషనర్లకు నేరుగా చేరతాయి' అని నిర్మలా సీతారామన్ తెలిపారు తెలిపారు.

# తీరుమారని పాక్ ఆర్మీ చీఫ్ మళ్లీ అణు బెదిరింపు వ్యాఖ్యలు

**ఇస్లామాబాద్:** భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'తో తోక ముడిచిన పాక్ ఇప్పటికీ తన వక్రబుద్ధిని మార్చుకోవడం లేదు. ఓవైపు అఫ్గనిస్థాన్ తాలిబన్లు ముచ్చెమటలు పట్టిస్తున్నా, సొంతింట్లో తిరుగుబాట్ల కుంపటి రగులుతున్నా మేకపోత గాంభీర్యం ప్రదర్శిస్తోంది. పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్ తాజాగా మరోసారి భారత్‌ను అణ్వాయుధాల పేరుతో బెదిరించే ప్రయత్నం చేశారు.కాకుల్‌లోని పాకిస్థాన్ మిలటరీ అకాడమీ జరిగిన ఒక కార్యక్రమంలో ఆసిమ్ మునీర్ రెచ్చగొట్టే ప్రసంగం చేశారు. అణ్వాయుధ ప్రపంచంలో పోరాటాలకు తావులేదని అంటూనే భారత్‌పై విషం కక్కారు. భారత్ నుంచి రెచ్చగొట్టే చర్యలు చిన్నగా ఉన్నా పాకిస్థాన్ ఊహించని విధంగా నిర్ణయాత్మకమైన జవాబు ఇస్తుందని అన్నారు. పాక్ తన శక్తి సామర్థ్యాలను పెంచుకుంటోందని, భారత భౌగోళిక భద్రతను



దెబ్బతీయగలమని అన్నారు. యుద్ధం తర్వాత పరిణామాలకు భారత్ బాధ్యత వహించాల్సి ఉంటుందని చెప్పారు.ఆసిమ్ మునీర్ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం ఇదే మొదటిసారి కాదు. జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంపై ఉగ్రదాడికి ముందుకూడా ఆయన కశ్మీర్ తమ 'జీవనాడి' అంటూ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. పహల్గాం ఉగ్రదాడిలో 26 మంది టూరిస్టులు ప్రాణాలు కోల్పోయారు. ఇందుకు ప్రతిగా 'ఆపరేషన్ సిందూర్' పేరుతో భారత బలగాలు పాక్ లోపలకు చొచ్చుకెళ్లి 9 ఉగ్రవాద శిబిరాలను భారత బలగాలు నేలమట్టం చేశాయి. 100 మందికి పైగా ఉగ్రవాదులను మట్టుబెట్టాయి.

# పోలింగ్ రోజున ఉద్యోగులు, కార్మికులకు పెయిడ్ హాలిడే



**బిహార్:** బిహార్‌లో రాష్ట్రవ్యాప్తంగా జరగనున్న అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల సంఘం (ఈసీఐ) కీలక నిర్ణయం తీసుకుంది. నవంబర్ 6, 2025 (గురువారం) మొదటి దశ, నవంబర్ 11, 2025 (మంగళవారం) రెండవ దశ పోలింగ్ రోజుల్లో అర్హులైన అందరు ఓటర్లకు పెయిడ్ హాలిడే ప్రకటించారు. ఇది 1951 రిప్రెజెంటేషన్ ఆఫ్ ది పీపుల్స్ యాక్ట్‌లోని సెక్షన్ 135బీ ప్రకారం అమలు చేస్తారు. ఈ నియమం హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో పాల్గొనే ఓటర్లకు కూడా వర్తిస్తుంది.ఎవరికి ఈ సౌలభ్యం ఉంటుంది.. అనే విషయానికొస్తే, వివిధ సంస్థల్లో పనిచేసే ఉద్యోగులు, కార్మికులకు ఈ వెసులుబాటు ఉంటుంది. వ్యాపారాలు, వాణిజ్య సంస్థలు, పరిశ్రమలు, ఇతర సంస్థల్లో పనిచేసే అర్హులైన ఓటర్లకు ఆయా రోజులలో ఉదయం నుంచి సాయంత్రం వరకు పెయిడ్ లీవ్ లభిస్తుంది.డైలీ వేజ్, క్యాజువల్ వర్కర్లకు కూడా శాలరీ కటింగ్ లేకుండా చూస్తారు. ఎవరైనా సంస్థలు, కంపెనీల యాజమాన్యాలు ఈ నిబంధనలు ఉల్లంఘిస్తే, వారికి జరిమానా విధించబడుతుంది. తమ కాన్‌స్టిట్యూన్సీలోనే కాకుండా, ఇతర ప్రాంతాల్లో పనిచేసే (ఉదా: ఇండస్ట్రియల్ లేదా వ్యాపార సంస్థల్లో) ఓటు హక్కు ఉన్నవారికి కూడా ఈ హాలిడే వర్తిస్తుంది. ఇది.. ఆర్థిక నష్టం కలుగకుండా, తమ సొంత ఊళ్లకి వెళ్లి ఓటు వేయడానికి అవకాశం కల్పిస్తుంది.

# లొంగిపోయేందుకు సిద్ధం ఛత్తీస్‌గఢ్ గరియాబంద్ నక్సలైట్ ఏరియా కమిటీ లేఖ

**గరియాబంద్:** ఛత్తీస్‌గఢ్‌లో శుక్రవారంనాడు పెద్దఎత్తున నక్సలైట్లు ఆయుధాలు విడిచి లొంగిపోయిన క్రమంలో గరియాబంద్ జిల్లాలోని ఉదంతి ఏరియా కమిటీ కూడా ఆ బాట పట్టింది. ఇందుకు సంబంధించి తాజాగా ఒక లేఖ విడుదల చేసింది. ఆయుధాలు విడిచిపెట్టేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపింది. ఈ విషయాన్ని గరియాబంద్ ఎస్పీ నిఖిల్ రఖేఛా ధ్రువకరించారు. వారి నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని చెప్పారు. ఉదంతి కమిటి రాసిన లేఖను పరిశీలిస్తున్నట్టు తెలి పారుహింసను వీడి జనజీవన స్రవంతిలో కలవాలనుకోవడం సానుకూల పరిణామమని, గరి యాబంద్ ప్రాంతంలో చురుకుగా ఉన్న అనేక మంది నక్సలైట్లు లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలవాలని మీడియా ద్వారా నిరంతరం విజ్ఞప్తులు చేస్తూనే ఉన్నామని ఎస్పీ తెలిపారు.గోబ్రా, సీతానది, శక్తి సారన్‌గఢ్, రాయ్‌గఢ్ ప్రాంతాల్లో చురుకుగా ఉన్న మావోయిస్టులు వీలైనంత త్వరగా లొంగిపావాలని ఆయన కోరారు. ఏమాత్రం సంకోచం లేకుండా తనను నేరుగా సంప్రదించవచ్చని, ముందుగా లొంగిపోయే నక్సలైట్ల బాధ్యత పూర్తిగా తాము తీసుకుంటామని నిఖిల్ రఖేఛా అన్నారు.



# ఢిల్లీలో ఎంపీలకు కేటాయించిన ఫ్లాట్లలో భారీ అగ్నిప్రమాదం

**ఢిల్లీ, అక్టోబర్ 18:** రాజధాని ఢిల్లీలో ఎంపీలకు కేటాయించిన ఫ్లాట్ల సముదాయంలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. భారీ మంటలు, పెద్దఎత్తున పొగలు ఆకాశాన్ని తాకాయి. ఈ ఘటనకు కారణం ఇంకా తెలియలేదు. చుట్టు పక్కల ప్రాంతమంతా దట్టమైన పొగలు వ్యాపించడంతో స్థానికులు భయభ్రాంతులకు లోనయ్యారు. ఢిల్లీ ఫైర్ సర్వీసెస్ శాఖ అధికారులు వెంటనే రంగంలోకి దిగి సహాయక చర్యలు తీసుకుంటున్నారు. పదిహేనుకు పైగా ఫైర్ ఇంజన్లు ఘటనా స్థలానికి చేరుకుని, మంటల్ని అదుపులోకి తెచ్చేందుకు కృషి చేస్తున్నాయి.ప్రాథమిక సమాచారం ప్రకారం, ఈ అగ్నిప్రమాదంలో ఎవరూ గాయపడినట్టు తెలియరాలేదు. రెస్క్యూ ఆపరేషన్లు కొనసాగుతున్నాయి. మంటలు వేగంగా వ్యాపించాయని, పొగ విషపూరితమా, లేదా? అని తనిఖీ చేస్తున్నామని అగ్నిమాపక అధికారులు తెలిపారు. ఈ ఫ్లాట్లు ఎంపీలకు ప్రత్యేకంగా కేటాయించబడినవి కావడంతో, ఈ ఘటన రాజకీయ వర్గాల్లోనూ చర్చనీయాంశమైంది.ఢిల్లీలోని ఎంపీల నివాస సముదాయమైన బ్రహ్మపుత్ర భవనంలో ఈ భారీ అగ్నిప్రమాదం సంభవించింది. అనేక ఎంపీల అపార్ట్‌మెంట్లకు మంటలు అంటుకున్నాయి. ఈ భవనంలో చాలా మంది లోక్‌సభ, రాజ్యసభనివాసంఉంటున్నారు. దీంతో ప్రమాదానికి గల కారణాలపై పెద్దఎత్తున దర్యాప్తు మొదలైంది.



# రష్యా నుంచి భారత్ ఇంధనం కొనుగోలు చేయదు: ట్రంప్

**వాషింగ్టన్:** రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేయదు అని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ మరోసారి స్పష్టం చేశారు. ఇదే అంశాన్ని ఆయన గతంలోనూ పేర్కొన్న విషయం తెలిసిందే. భారత్ ఇప్పటికే వెనక్కి తగ్గిందని, రష్యా నుంచి ఆయిల్ కొనడాన్ని ఆపేసిందన్నారు. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో శుక్రవారం జరిగన భేటీ తర్వాత ట్రంప్ మీడియాతో మాట్లాడారు. ఆ సమయంలో కొన్ని కీలక వ్యాఖ్యలు చేవారు. రష్యా నుంచి భారత్ ఇంధనాన్ని కొనుగోలు చేయదని, ఆ నిర్ణయాన్ని వాళ్లు వెనక్కి తీసుకున్నారని, ఇప్పటికే రష్యా నుంచి 38 శాతం ఆయిల్‌ను భారత్ కొనుగోలు చేసిందని, ఇక భవిష్యత్తులో ఇంధన కొనుగోలు ఉండదని ట్రంప్ అన్నారు.కొన్ని రోజుల క్రితం వైట్‌హౌజ్‌లో ట్రంప్ మీడియాతో మాట్లాడుతూ.. రష్యా నుంచి ఆయిల్ కొనుగోలు చేయడం లేదని ప్రధాని నరేంద్ర మోదీ హామీ ఇచ్చినట్లు చెప్పారు. రష్యా నుంచి భారత్ ఇంధనాన్ని కొనుగోలు చేయడం పట్ల సంతోషంగా లేనని, ఆయన హామీ ఇచ్చారని, అదో పెద్ద నిర్ణయం అని ట్రంప్ అన్నారు. ఈ అంశంలో ట్రంప్, మోదీ మధ్య ఫోన్ సంభాషణ జరిగినట్లు వచ్చిన వార్తలను భారత సర్కారు ఖండించింది.



# పొట్ట చెత్తబుట్ట కాదు

మీ పొట్ట చెత్తబుట్ట కాదు. అడ్డమైన చెత్త పదార్థాలతో దాన్ని నింపేయకండి. అది ఒక దేవాలయం లాంటిది. బతుకు చక్రం నడవడానికి కావాల్సిన శక్తి అక్కడ ఉత్పత్తి అవుతుంది. ఆ రహస్యాన్ని అర్థం చేసుకోండి. దాని ప్రయోజనాలను గుర్తించండి. ఈ అంశాన్ని నిర్లక్ష్యం చేశారంటే వ్యాధులు దాడిచేస్తాయి. అప్పుడు మందులనే ఆహారంగా తీసుకోవలసిన దుర్గతి పడుతుంది. మీ పొట్ట చెత్తబుట్ట కాదు. అడ్డమైన చెత్త పదార్థాలతో దాన్ని నింపేయకండి. అది ఒక దేవాలయం లాంటిది. బతుకు చక్రం నడవడానికి కావాల్సిన శక్తి అక్కడ ఉత్పత్తి అవుతుంది. ఆ రహస్యాన్ని అర్థం చేసుకోండి. దాని ప్రయోజనాలను గుర్తించండి. ఈ అంశాన్ని నిర్లక్ష్యం చేశారంటే వ్యాధులు దాడిచేస్తాయి. అప్పుడు మందులనే ఆహారంగా తీసుకోవలసిన దుర్గతి పడుతుంది. అందుకే.. 'ఏం తింటున్నాం? ఎంత తింటున్నాం' అన్న స్పృహతో ఉండాలి. మన పెద్దలు చెప్పిన ఆహార నియమాలను పాటించాలి. పౌష్టికాహార నిపుణుల సూచనలతో ముందుకు సాగాలి. జీవిత రథయాత్ర సాఫీగా సాగిపోవడానికి అనుసరించాల్సిన ఆహార నియమాల గురించి అవగాహన ఉండాలి.



### చిన్న చిన్న భోజనాలు

శరీరం సమతుల్యంగా ఉండటానికి అందులో కార్బొహైడ్రేట్లు, కొవ్వులు, ప్రొటీన్లు, మినరల్స్, లవణాలు, విటమిన్లు అనే ఐదు భాగాలు సరైన మొత్తంలో ఉండాలి. ఒక వ్యక్తి ఎంత ఆహారం తీసుకోవాలనేది ఆ వ్యక్తి బరువు, ఎత్తు, జెండర్, అతను చేసే పనిపైన ఆధారపడి ఉంటుంది. శారీరక శ్రమ చేసేవాళ్లు కొంచెం అధికంగా ఆహారం తీసుకుంటారు. సాధారణమైన అంచనాల ప్రకారం రోజూ పురుషులు 2,500 క్యాలరీలు, స్త్రీలు 2,000 క్యాలరీలు, పిల్లలు 1200 నుంచి 1400 క్యాలరీల ఆహారం తీసుకోవాలి. ఒకేసారి భారీగా తినటం కంటే చిన్న చిన్న భోజనాలు రోజులో ఎక్కువసార్లు తినటం వల్ల శరీరంలో కొవ్వు పెరగకుండా ఉంటుంది. అలాగే మధ్యాహ్నం, రాత్రి భోజనాల మధ్య ఆరుగంటల విరామం ఉండేలా చూసుకోవాలి. ఇలా చేయటం వల్ల ఆహారం జీర్ణం కావటానికి తగినంత సమయం దొరుకుతుంది.

### సంప్రదాయ విధానాలు

గతంలో ఆహారం తినటానికి అరటి ఆకులను, తామర ఆకులను, మోదుగు ఆకులను వాడేవాళ్లు. ఈ ఆకుల్లో తినటం వల్ల అవి పరోక్షంగా లాలాజాలాన్ని ఉత్పత్తి చేసేవి. ఫలితంగా జీర్ణక్రియ వృద్ధి అయ్యేది. అలాగే ఇప్పటి మాదిరిగా డైనింగ్ టేబుల్ మీద కూర్చుని భోజనం చేయటం ఉండేది కాదు. అందరూ హాయిగా నేల మీద కూర్చుని భోజనం చేసేవాళ్లు. దీనివల్ల పొట్టలో మూడింట రెండు వంతుల భాగం వంగుతుంది. ఫలితంగా మన ఉదరం నాలుగు లీటర్ల నీటిని తనలో ఇముడ్చుకోగలుగుతుంది. ఉష్ణగతికశాస్త్రం.. అంటే లా ఆఫ్ థెర్మోడైనమిక్స్ ఇక్కడ పనిచేస్తుంది. అది అద్భుతాలను చేస్తుంది. దానివల్ల కొవ్వు దూరమవుతుంది. ఊబకాయం తగ్గుతుంది. కాబట్టి, పద్మాసనం వేసుకుని భోజనం చేయాలి.

### ఏడు తెల్లటి పదార్థాలకు దూరం

రకరకాల కాయగూరలతో ఆహారాన్ని రంగుల మయంగా చేసుకోవాలి. అన్నట్టు ఏడు రకాలైన తెల్లటి పదార్థాలకు దూరంగా ఉండాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. మనం దూరం పెట్టాల్సిన ఆ ఏడు తెల్లటి పదార్థాలు ఏవంటే.. చక్కెర, ఉప్పు, పాస్తా, మైదా, చక్కెరలు జోడించిన పాల పదార్థాలు, బాగా మరపట్టిన బియ్యం ,ఆలుగడ్డ చిప్స్. ప్రముఖ క్రీడాకారులు, సినిమా నటులు, ఇతర సెలెబ్రిటీలు ఎక్కువ కార్బొహైడ్రేట్లు కలిగిన పాలిష్డ్ బియ్యానికి దూరంగా ఉంటారు. ఉదాహరణకు ప్రముఖ క్రికెటర్ విరాట్ కోహ్లీ ఎక్కువగా కూరగాయలు, కినోవా, పాలకూర ఉన్న ఆహారం తింటాడు. ఉడికించి, ఆవిరిలో వండిన మిరియాలపొడి,ఉప్పు, నిమ్మరసంతో కూడిన ఆహారం ఎక్కువగా తింటాడు.

### మొలకలు మంచివేనా?

గోధుమలు, మక్కజొన్న, రాగి, ఇతర రకాల పప్పులు, తృణధాన్యాలు, బార్లీ, పెసర, శనగ, పల్లీ, బటానీ, సోయాబీన్ వంటి వాటిని మొలకలుగా ఉపయోగించుకోవచ్చు. ఆల్ఫాల్ఫాను మొలకలన్నిటిలో రారాజుగా చెప్పుకోవచ్చు. ఇందులో అత్యధికస్థాయిలో ఖనిజాలు, ఎ, బి, సి, ఇ, కె విటమిన్లు, అమైనో ఆమ్లాలు ఉంటాయి. మొలకలు తయారు చేసుకోవడం చాలా సులువైన ప్రక్రియ. మనం ఎంచుకున్న గింజలను శుభ్రమైన నీరున్న పాత్రలో నానబెట్టాలి. తగినంత గాలి పోయే విధంగా ఏర్పాటుచేసి మూతపెట్టాలి. దాదాపు 8 నుంచి 12 గంటల తర్వాత, నీటిని మొత్తం తొలగించాలి. అంతే మొలకలు సిద్ధం. పోషక విలువలు యథాతథంగా అందాలంటే మొలకలను పచ్చిగానే తీసుకోవాలి.

### రోజుల్లో కిలోలు కరుగుతాయా?

పదిహేను రోజుల్లో 2 నుంచి 5 కిలోల బరువు తగ్గే చిట్కా ఉంది. 'ఇది శాస్త్రీయమా? ఆయుర్వేదం లేదా అలోపతి వైద్యవిధానాలు సిఫారసు చేశాయా?' అనే ప్రశ్నలు తలెత్తడం సహజం. అయితే, దీని వెనక ప్రాచీన భారతీయ సంప్రదాయ రుజువులు ఉన్నాయి కొన్ని తరాల వారు దాన్ని ఆచరించి మంచి ఫలితాలను అందుకున్నారు. అవసరమైన వాళ్ల ప్రయత్నించి చూడొచ్చు. ప్రకృతి మనకు 32 దంతాల అమరికను ఊరకే ఇవ్వలేదు. కానీ, మనం దాని ప్రయోజనాన్ని విస్మరిస్తున్నాం. జంతువులా ఆహారాన్ని గబుక్కున మింగేస్తున్నాం. దాని వల్ల అది అరగ టానికి ఎక్కువ శక్తిని వెచ్చిస్తున్నాం. జంతు వులకు నెమరు వేసుకునే వెసులుబాటు ఉంది. మనుషులకు ఆ సౌలభ్యం లేదు. కానీ ఆహారాన్ని బాగా నమిలి తింటే అది బరువు తగ్గటానికి ఉపకరించే ప్రక్రి యగా మారుతుంది. మీరు నో ట్లో పెట్టుకునే ప్రతి ముద్దనూ దవడలకు రెండు వైపులకీ తీసికెళ్లి 32 సార్లు నమలాలి. ఆ తర్వాతే ఆహారాన్ని ఒక్క గుట కలో మింగేయాలి.

### ఊబకాయం తగ్గించుకోవచ్చా?

మనం తినే ఆహారంపైన పరిమితి విధించుకునే సందర్భంలో మన మనసు దానికి అంగీకరించదు. అయితే, మన బుద్ధి పూర్తిగా సహకరించకపోతే మనం పనీ చేయలేం. అందుకే చాలామంది బరువు తగ్గినట్టే తగ్గి మళ్లీ పెరుగు తారు. కొన్ని సందర్భాల్లో మునుపటి కంటే ఎక్కువ కొవ్వు వాళ్లలో చేరుతుంది. అందుకే మనస్ఫూర్తిగా ఆహార నియంత్రణ పాటించ టానికి సిద్ధం కావాలి. డైటింగ్ చేస్తున్న సమయ ంలో మనసులో ఆయా ఆహారపదార్థాల గురించిన చింతనను పక్కన పెట్టాలి. అప్పుడే ఆశించిన ఫలితాలు వస్తాయని గుర్తించాలి.

### ఎలాంటివి తినాలి?

గతంలో అతిథులను ఇంటికి ఆహ్వానించినప్పుడు వారికి షడ్రసోపేతమైన విందు ఇచ్చామని చెప్పుకొనేవారు. అంటే, షడ్రుచులతో కూడిన భోజనం వారికి అందించారని దీని అర్థం. అసలు షడ్రుచులు అంటే ఏమిటి?తీపి (మధురం) ,పులుపు (ఆమ్లం), ఉప్పు (లవణం), కారం (కటువు),చేదు (తిక్తం), వగరు (కషాయం) తరతరాలుగా ఆయుర్వేద నిపుణులు పోషక విలువలను కాపాడుకునేలా ఆహారపదార్థాలను స్వీకరించాలని,జీర్ణప్రక్రియని ఉత్తేజపరిచేలా శిక్షణఇవ్వాలని చెబుతూ వస్తున్నారు.

# రాగి పాత్రలో నీళ్లను నిల్వ చేస్తే

## అసలు ఏం జరుగుతుంది..? ఆ నీళ్లను ఎందుకు తాగాలి..?

పూర్వం ఒకప్పుడు మన ఇళ్లలో కేవలం రాగి పాత్రల్లోని నీటినే తాగేవారు. కానీ ఇప్పుడు మనం ప్లాస్టిక్ బాటిల్స్‌ను నీటి కోసం ఉపయోగిస్తున్నాం. వీటి వల్ల రోగాలను కొని తెచ్చుకుంటున్నాం. పూర్వం ఒకప్పుడు మన ఇళ్లలో కేవలం రాగి పాత్రల్లోని నీటినే తాగేవారు. కానీ ఇప్పుడు మనం ప్లాస్టిక్ బాటిల్స్‌ను నీటి కోసం ఉపయోగిస్తున్నాం. వీటి వల్ల రోగాలను కొని తెచ్చుకుంటున్నాం. కానీ ఇలా ప్లాస్టిక్ వాటర్ బాటిల్స్‌లో నిల్వ ఉంచిన నీటిని తాగడం ఆరోగ్యకరం కాదని ఆయుర్వేదం చెబుతోంది. రాగి పాత్రల్లో రాత్రంతా నిల్వ ఉంచిన నీళ్లను రోజూ ఉదయం కనీసం ఒక సారి అయినా సరే తాగాలని వైద్య నిపుణులు చెబుతున్నారు. అయితే రాగి పాత్రలో నీళ్లను ఉంచితే అసలు ఏం జరుగుతుంది..? అంటే.. రాగి పాత్రలో ఒక రాత్రంతా లేదా సుమారుగా 12 గంటల పాటు నీళ్లను నిల్వ ఉంచితే ఆ నీటిలోకి రాగి అణువులు చేరుతాయి. ఇవి యాంటీ బ్యాక్టీరియల్ గుణాలను కలిగి ఉంటాయి. అలాగే ఆ నీటికి చెందిన ఆల్కలైన్ స్వభావం పెరుగుతుంది. అలాంటి నీళ్లను తాగితే మన శరీర పీహెచ్ విలువ సమ స్థాయిలో ఉంటుంది. దీంతో రోగాలు రాకుండా రక్షించుకోవచ్చు.

### రోగ నిరోధక శక్తికి..

రాగి పాత్రలో నిల్వ ఉంచిన నీళ్లను తాగితే శరీర రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. శరీరం బ్యాక్టీరియా, వైరస్, ఫంగస్‌లకు వ్యతిరేకంగా పోరాడుతుంది. దీంతో రోగాలు రాకుండా చూసుకోవచ్చు. రాగి పాత్రలో నీళ్లను నిల్వ ఉంచడం వల్ల ఆ నీళ్లలోకి చేరే రాగి అణువులు రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. ఈ నీరు జీర్ణక్రియను కూడా మెరుగు పరుస్తుంది. మనం తిన్న ఆహారం సులభంగా జీర్ణం అయ్యేలా చేస్తుంది. రాగి పాత్రలో ఉంచిన నీళ్లను సేవించడం వల్ల శరీరానికి రాగి సమృద్ధిగా లభిస్తుంది. ఇది అనేక జీవక్రియలను సక్రమంగా నిర్వహించేందుకు ఉపయోగపడుతుంది. రాగి పాత్రలోని నీళ్లను తాగితే చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. మృదువుగా మారి కాంతివంతంగా తయారవుతుంది. చర్మం తేమగా ఉంటుంది. చర్మం పొడిబారకుండా చూసుకోవచ్చు. ఎల్లప్పుడూ యవ్వనంగా కనిపిస్తారు.

### మెటబాలిజం..

రాగి పాత్రలో రాత్రంతా నిల్వ ఉంచిన నీళ్లను ఉదయం తాగితే శరీర మెటబాలిజం పెరుగుతుంది. దీంతో క్యాలరీలు వేగంగా ఖర్చవుతాయి. ఫలితంగా కొవ్వు కరుగుతుంది. దీంతో అధిక



బరువు తగ్గుతారు. బరువు తగ్గాలనుకునే వారు కచ్చితంగా రాగి నీళ్లను సేవించాలని వైద్య నిపుణులు చెబుతున్నారు. రాగి పాత్రలో ఉంచి నీళ్లు యాంటీ బ్యాక్టీరియల్ గుణాలను కలిగి ఉంటాయి. ఇవి మన శరీరంలో ఉండే బ్యాక్టీరియా, ఇతర క్రిములను నిర్మూలిస్తాయి. దీంతో రోగాలు రాకుండా సురక్షితంగా ఉంటాము.

### సూచనలు తప్పనిసరి..

రాగి పాత్రలోని నీటిని తాగడం శ్రేయస్కరమే అయినప్పటికీ రాగి పాత్రలను తరచూ శుభ్రం చేస్తుండాలి. లేదంటే పాత్రలో అడుగు భాగంలో నాచులా పేరుకుపోతుంది. అలాంటి నీళ్లను తాగితే వ్యాధులు వస్తాయి. కనుక రాగి పాత్రలో నీళ్లను నిల్వ ఉంచి తాగాలనుకునే వారు కచ్చితంగా ఈ సూచనను పాటించాలి. కొందరికి రాగి నీళ్లను సేవిస్తే అలర్జీలు వచ్చే అవకాశం ఉంటుంది. అలాంటి వారు ఈ నీళ్లను తాగకూడదు.

# మండుటెండలకు.. సహజ సిద్ధమైన పానీయాలతో ఆరోగ్యానికి ఎంతోమేలు..

మార్చి ఆరంభంలోనే ఎండలు మండిపోతున్నాయి. ఉదయం 9గంటలు అయ్యిందంటే ప్రజలు ఎండలను తట్టుకోలేక ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఇబ్రహీంపట్నం,మార్చి 15 : మార్చి ఆరంభంలోనే ఎండలు మండిపోతున్నాయి. ఉదయం 9 గంటలు అయ్యిందంటే ప్రజలు ఎండలను తట్టుకోలేక ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. భానుడి ప్రతాపానికి బయటకు రావాలంటే ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ క్రమంలో ప్రకృతి సహజసిద్ధంగా లభించే కొన్ని రకాల పానీయాలు, ఆహార పదార్థాలు తీసుకోవటం ద్వారా ఆరోగ్యానికి ఎంతో మేలు చేకూరుతుందని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. ప్రకృతిలో సహజసిద్ధంగా లభించే కొబ్బరి బొండం, చెరకురసం, వివిధ రకాల పండ్ల రసాలు తీసుకోవటం ద్వారా ఆరోగ్యానికి ఎంతో ఉపశమనంగా ఉంటుందని చెబుతున్నారు. అందులో భాగంగా నేనీటిశాతం ఎక్కువగా లభించే కీరదోసతో ఆరోగ్యానికి ఎన్నో లాభాలున్నందున ప్రజలు శీతల పానీయాలపై మొగ్గు చూపకుండా చెరకురసం, నిమ్మరసం, కొబ్బరిబోండాంతో పాటు ప్రకృతిలో సహజ సిద్ధంగా లభించే వాటిని తీసుకోవటం ఆరోగ్యానికి ఎంతో మేలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

### పోషకాల గని కొబ్బరి బోండాం



ఎండాకాలంలో కొబ్బరిబోండాన్ని అమృత బాండంగా చెప్పుకోవచ్చు. కల్తీలేని కొబ్బరినీటిలో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఎండాకాలంలో వేసవి తాపం నుంచి తక్షణ ఉపశమనం పొందాలన్న, అలసట నుంచి తక్షణ శక్తిని పొందాలన్న తప్పనిసరి కొబ్బరినీళ్లు తాగాల్సిందే. మనిషి, అనారోగ్యానికి గురైతే గ్లూకోజ్ ఎక్కిస్తారు. గ్లూకోజ్‌లో ఉండే పోషకాలకంటే అధికంగా కొబ్బరిబోండంలో లభిస్తాయని వైద్యులు చెబుతున్నారు. కొబ్బరి నీళ్లలో పోషక పదారాలతో పాటు మనిషి శరీరంలో రోగ నిరోదక శక్తి పెరుగుతుంది. రక్తాన్ని శుద్ధి చేసే గుణం కొబ్బరి నీళ్లలో ఉంటాయి. కడుపులో అప్పుడ ప్పుడు వచ్చే మంటలను తగ్గించడానికి టానిక్‌లా పనిచేస్తుంది. మనిషి శరీరంలో లవణాల శాతాన్ని పెంచడానికి కూడా ఈ నీళ్లు ఎంతో ఉపయోగపడుతాయి. కొబ్బరి బోండం కల్తీ చేయడానికి అవకాశంలేదు. కొబ్బరినీళ్లను ఎప్పుడైనా ఎవరైనా తాగవచ్చునని డాక్టర్లు సూచిస్తున్నారు. కొబ్బరిబోండంలో సోడియం, పొటాషియం, కాల్షియం, పాస్ఫరస్, ఐరన్, సల్ఫర్, క్లోరైడ్, ప్రోటీన్స్, ఇతర ఖనిజాలు పుష్కలంగానే ఉంటాయి. పాలలోని ప్రోటీన్ల కంటే అధికశాతం కొబ్బరి నీళ్లో ఎక్కువగా ఉంటాయని శరీరంలో లవణాలశాతం పడిపోయినప్పుడు కొబ్బరినీళ్లు తాగినప్పుడు లవణాల శాతం పెరిగే అవకాశం ఉంటుందని డాక్టర్లు సూచిస్తున్నారు. మూత్రపిండాల సమస్య ఉంటే కొంత మేరకు తగ్గించి శరీరానికి చల్లదనం ఇస్తుంది. మార్కెట్‌లో దొరికే వివిధ రసాయనలతో తయారు చేసిన చల్లని పానియాలకంటే వందరెట్లు ఆరోగ్యం పంచే కొబ్బరిబోండం మేలని అంటున్నారు.

### దివ్యౌషధం చెరుకు రసం

కల్తీలేకుండా స్వచ్ఛమైన పానీయాల్లో కొబ్బరిబోండం ఒకటికాగా, రెండోది చెరుకురసం. అనాధిగా వస్తున్న చెరుకు రసాన్ని అన్ని కాలాల్లో తయారుచేసి విక్రయిస్తుంటారు. ప్రధానంగా వేసవిలో దీని విక్రయాలు జోరుగా సాగుతుంటాయి. ప్రస్తుతం పల్లె, పట్టణం తేడాలేకుండా చెరుకు రసాన్ని విక్రయిస్తున్నారు. ధర అందుబాటులో ఉండి, ఆరోగ్యాన్ని ఇచ్చే చెరుకు రసంలో పోషకాలు పుష్కలంగాఉన్నాయని, మండుటెండల నుంచి ఉపశమనంపొందేందుకు చెరుకు రసం ఎంతో ఉపయోగపడుతుందని వైద్యాధికారులు అంటున్నారు. చెరుకురసం తీసుకోవడం ద్వారా జీర్ణక్రియ పెరగడంతో పాటు ఎలాంటి వ్యాదులు దరిచేరవని ప్రతి ఒక్కరుక్రమంగా చెరుకు రసాన్ని తీసుకోవాలి.

# మీ పిల్లలకు ఈ పోషకాలు ఉండే ఆహారాలను ఇస్తున్నారా..? లేదా..?

మనం తినే ఆహారంలో అన్ని పోషకాలు ఉన్నాయా, లేదా.. అని చూసుకోవడం మాత్రమే కాదు, పిల్లలకు కూడా అన్ని పోషకాలు లభిస్తున్నాయా.. లేదా.. అనే విషయాన్ని కూడా పరిశీలించాలి. మనం తినే ఆహారంలో అన్ని పోషకాలు ఉన్నాయా, లేదా.. అని చూసుకోవడం మాత్రమే కాదు, పిల్లలకు కూడా అన్ని పోషకాలు లభిస్తున్నాయా.. లేదా.. అనే విషయాన్ని కూడా పరిశీలించాలి. వారికి పెట్టే ఆహారంలో విటమిన్లు, మినరల్స్‌తోపాటు ప్రోటీన్లు, కొవ్వులు, పిండి పదార్థాలు, ఫైబర్, ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు, యాంటీ ఆక్సిడెంట్లు వంటివన్నీ లభిస్తున్నాయా, లేదా అనేది చూసుకోవాలి. వారికి సమతుల ఆహారాన్ని అందించినప్పుడే వారు చదువుల్లో రాణిస్తారు. తెలివి తేటలు పెరుగుతాయి. అలాగే క్రీడల్లోనూ ప్రతిభ చూపిస్తారు. కనుక పిల్లల ఆహారం విషయంలో కచ్చితంగా జాగ్రత్తలను పాటించాలి. చిన్నారుల శరీరం పెరిగేందుకు ప్రోటీన్లు ఎంతో ముఖ్యపాత్ర పోషిస్తాయి. ఇవి రోగ నిరోధక శక్తిని కూడా పెంచుతాయి. కనుక ప్రోటీన్లను అధికంగా ఇవ్వాలి.

### ప్రోటీన్లు..

గాయాలు తగిలినప్పుడు ప్రోటీన్లను ఎక్కువగా అందిస్తే త్వరగా కోలుకుంటారు. కోడిగుడ్లు, పప్పు దినుసులు, చికెన్, మటన్, బాదంపప్పు, చిక్కుడు జాతి గింజలు, మొలకెత్తిన విత్తనాలు వంటి వాటిల్లో ప్రోటీన్లు అధికంగా ఉంటాయి. అలాగే తక్షణ శక్తి కోసం పిండి పదార్థాలను కూడా అందించాలి. చిరు ధాన్యాలు, బియ్యం, గోధుమలు వంటివి ఈ కోవకు చెందుతాయి. మీ పిల్లలకు పిండి పదార్థాలు లభించాలంటే ఓట్స్ కూడా ఇవ్వవచ్చు. ఇక పిల్లలకు కొవ్వు పదార్థాలతోనూ ఎంతో మేలు జరుగుతుంది. శరీరంలోని ముఖ్య భాగాలైన మూత్రపిండాలు, గుండె లాంటి వాటికి కొవ్వులు అవసరం అవుతాయి. ఆరోగ్యకరమైన కొవ్వులు ఉండే ఆహారాలను తినాలి. వెన్న, నెయ్యి, పాలు, పల్లీలు, గింజలు, విత్తనాలు వంటి వాటిల్లో ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. వీటిని కూడా చిన్నారులకు రోజూ ఇవ్వాలి.



### మినరల్స్..

పిల్లలకు కచ్చితంగా రోజుకు 1 కోడిగుడ్డును ఇవ్వాలి. ఇది వారికి ఆరోగ్యాన్ని అందిస్తుంది. రోజుకు ఒక కోడిగుడ్డును పిల్లలకు తినిపిస్తే వారికి పోషణ సమృద్ధిగా లభిస్తుంది. గుడ్డులో మన శరీరానికి కావల్సిన పోషకాలు దాదాపుగా అన్నీ ఉంటాయి. కనుక పిల్లల్లో పోషకాహార లోపం ఏర్పడుతుందన్న భయం ఉండదు. కోడిగుడ్డులో 11 రకాల ఆమ్లాలు ఉంటాయి. ఇవి పిల్లల పెరుగుదలకు ఎంతో దోహదం చేస్తాయి. కనుక రోజుకు ఒక కోడిగుడ్డును వారికి తినిపించాలి. అలాగే పిల్లలకు మినరల్స్ కూడా అందేలా చూడాలి. మినరల్స్ వల్ల వారిలో ఎముకలు, దంతాలు సరిగ్గా, ఆరోగ్యంగా పెరుగుతాయి. శరీర నిర్మాణం సరిగ్గా ఉంటుంది. మినరల్స్ లోపం ఏర్పడితే వారిలో ఎముకలు బలహీనంగా మారే చాన్స్ ఉంటుంది. అలాగే రక్తం తగ్గుతుంది. నాడీ మండల వ్యవస్థ చురుగ్గా ఉండదు. వారు ఎల్లప్పుడూ చురుగ్గా ఉండలేరు. బద్ధకంగా ఉంటారు. ఈ లక్షణాలన్నీ మినరల్స్ లోపాన్ని తెలియజేస్తాయి. అలాంటి పిల్లలకు మినరల్స్ ఉండే ఆహారాలను ఇస్తే ఫలితం ఉంటుంది.

### అయోడిన్ కూడా..

మినరల్స్ ఎక్కువగా మాంసం, గుడ్లు, చేపలు, పాలు, కూరగాయలు, పండ్లు, తృణ ధాన్యాలు, ఖర్జూరా, నట్స్, విత్తనాల్లో ఉంటాయి. వీటిని పిల్లలకు రోజూ తినిపిస్తే మేలు జరుగుతుంది. అలాగే పిల్లలకు సరైన మోతాదులో అయోడిన్ లభించేలా చూడాలి. అయోడిన్ థైరాయిడ్ గ్రంథి పనితీరు సరిగ్గా ఉండేలా చూస్తుంది. అయోడిన్ లభించకపోతే పిల్లలకు భవిష్యత్తులో థైరాయిడ్ సమస్యలు వచ్చే అవకాశాలు ఉంటాయి. అయోడిన్ ఎక్కువగా చేపలు, కోడిగుడ్లు, రొయ్యలు తదితర ఆహారాల్లో లభిస్తుంది. అలాగే మొలకెత్తిన విత్తనాలను కూడా పిల్లలకు రోజూ పెట్టాలి. దీంతో ప్రోటీన్లు, మినరల్స్ సమృద్ధిగా లభిస్తాయి. ఇవి వారి శరీర నిర్మాణానికి, రోగ నిరోధక వ్యవస్థ పటిష్ట తకు దోహదం చేస్తాయి. ఇలా ఆయా ఆహారా లను పిల్లలకు తినిపిస్తుంటే వారు ఎంతో చురుగ్గా ఉంటారు, ఉత్సాహంగా చదువుతారు, క్రీడల్లోనూ యాక్టివ్‌గా పాల్గొంటారు. శరీరంలో శక్తి, సామర్థ్యాలు పెరుగుతాయి.

# సబ్జా గింజలను నీటిలో నానబెట్టి తినండి.. చెప్పలేనన్ని లాభాలను పొందవచ్చు..



వేసవి కాలంలో మనం సహజంగానే చల్లని మార్గాల వైపు పరుగులు పెడుతుంటాం. ఎండలో తిరుగుతుంటే లస్సీ, ఫలాదా వంటివి తాగుతాం. అయితే వీటిల్లో వేసే చిన్నపాటి గింజలను మీరు గమనించే ఉంటారు వేసవి కాలంలో మనం సహజంగానే చల్లని మార్గాల వైపు పరుగులు పెడుతుంటాం. ఎండలో తిరుగుతుంటే లస్సీ, ఫలాదా వంటివి తాగుతాం. అయితే వీటిల్లో వేసే చిన్నపాటి గింజలను మీరు గమనించే ఉంటారు. వాటినే సబ్జా గింజలు అంటారు. ఇలాంటి చల్లని పానీయాల్లో ఈ గింజలను ఎక్కువగా వేస్తుంటారు. ఎందుకంటే ఇవి మన శరీరానికి ఎంతో మేలు చేస్తాయి. ఇవి నీటిలో నానితే మెత్తని జెల్ లాంటి పదార్థంలా మారుతాయి. ఈ గింజల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. సబ్జా గింజలను ఎక్కువగా పానీయాలు లేదా తీపి వంటకాల తయారీలో ఉపయోగిస్తుంటారు. సబ్జా గింజలను తినడం వల్ల ఆకలి అదుపులో ఉంటుంది. బరువు తగ్గేందుకు ఈ గింజలు సహాయం చేస్తాయి.

### జీర్ణ సమస్యలకు చెక్..

సబ్జా గింజలను ఒక టీస్పూన్ మోతాదులో తీసుకుని నీటిలో సుమారు 4 గంటలపాటు నానబెట్టాలి. తరువాత వాటిని నేరుగా తినవచ్చు లేదా మజ్జిగలో కలిపి తీసుకోవచ్చు. మీరు తినే పండ్ల ముక్కలపై చల్లి కూడా తినవచ్చు. సబ్జా గింజల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. ముఖ్యంగా మలబద్దకం తగ్గుతుంది. అలాగే గ్యాస్, కడుపు ఉబ్బరం, అసిడిటీ నుంచి ఉపశమనం లభిస్తుంది. సబ్జా గింజలను నానబెట్టి జ్యూస్‌లలో కలిపి కూడా తాగవచ్చు. అంత సమయం లేదనుకుంటే నీటిలో 10 నిమిషాలు అయినా నానబెట్టాలి. తరువాత ఆ నీళ్లను సేవించాలి.ఇలా చేస్తే ఆకలి త్వరగా నియంత్రణలోకి వస్తుంది.జంక్ ఫుడ్ తినకుండా ఉంటారు దీంతో బరువు తగ్గడం సులభతరం అవుతుంది.

### వ్యర్థాలు బయటకు..

సబ్జా గింజలను ఆహారంలో భాగం చేసుకుంటే శరీరంలోని వ్యర్థాలు, టాక్సిన్లు బయటకు పోతాయి. ఈ గింజల్లో అల్ఫా లినోలెనిక్ యాసిడ్ ఉంటుంది. ఇది వృద్ధాప్య ఛాయలను తగ్గిస్తుంది. దీంతో చర్మం కాంతివంతంగా మారి యవ్వనంగా కనిపిస్తారు. చర్మానికి సహజసిద్ధ మైన నిగారింపు వస్తుంది. సబ్జా గింజలను తినడం వల్ల శరీరంలోని కొలెస్ట్రాల్ స్థాయిలు కూడా తగ్గుతాయి. దీంతో రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. ఫలితంగా గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా ఈ గింజలు రక్షిస్తాయి. ఈ గింజలను ఆహారంగా తింటే వినికిడి సంబంధిత సమస్యలు కూడా తగ్గుతాయి. చెవుల్లో ఉండే నొప్పి తగ్గిపోతుంది. ఇన్ఫెక్షన్ల నుంచి బయట పడవచ్చు.

### వేడి తగ్గుతుంది..

వేసవిలో సబ్జా గింజలు మనకు ఎంతో మేలు చేస్తాయి. ఇవి శరీరంలోని వేడిని తగ్గిస్తాయి. శరీరం చల్లగా ఉండేలా చేస్తాయి. వేసవి తాపం నుంచి ఉపశమనం లభిస్తుంది. ఎండ దెబ్బ బారిన పడకుండా ఉంటారు. డీహైడ్రేషన్ సమస్య రాకుండా చూసుకోవచ్చు. ఈ గింజలను తినడం వల్ల చెమటకాయల సమస్య సైతం తగ్గుతుంది. సబ్జా గింజలను నీటిలో నానబెట్టి కాస్త చక్కెర కలిపి తినవచ్చు. లేదా కొబ్బరి నీటిలోనూ కలిపి తాగవచ్చు. పైనాపిల్, యాపిల్, ద్రాక్ష వంటి పండ్ల రసాల్లోనూ ఈ గింజలను వేసి కలిపి తాగవచ్చు. దీంతో వడదెబ్బ రాకుండా రక్షిస్తాయి. ఈ గింజలను ధనియాల రసంతో సేవిస్తే జ్వరం తగ్గుతుంది. అధిక బరువు తగ్గాలనుకునే వారు రోజూ సబ్జా గింజలను తింటుంటే ఫలితం ఉంటుంది. ఇలా ఈ గింజలతో మనం అనేక లాభాలను పొందవచ్చు.

# రాహుల్ ద్రవిడ్ టెక్నిక్‌ని కాపీ చేశా షాకిచ్చిన బ్రిటన్ మాజీ ప్రధాని



భారత సంతతికి చెందిన బ్రిటన్ మాజీ ప్రధాని రిషి సునక్‌కి క్రికెట్ అంటే ఎంత అభిమానమో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఓ మీడియా ఛానల్ నిర్వహించిన వరల్డ్ సమ్మిట్ 2025లో పాల్గొన్న సందర్భంగా తన క్రికెట్ ప్రేమను, ముఖ్యంగా భారత క్రికెట్ దిగ్గజం రాహుల్ ద్రావిడ్‌పై తనకున్న అభిమానాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా, తాను ద్రావిడ్ బ్యాటింగ్ టెక్నిక్‌ను కాపీ చేయడానికి కూడా ప్రయత్నించానని వెల్లడించి, షాకిచ్చాడు.రిషి సునక్ ఆరాధ్య క్రికెటర్ ద్రవిడ్.క్రికెట్‌తో తన అనుబంధం గురించి రిషి సునక్ మాట్లాడుతూ, క్రికెట్ తన జీవితంలో ఒక భాగమని తెలిపారు. ఆయన ఇంగ్లాండ్‌లోని అత్యంత క్రికెట్ అభిమానులు ఉన్న ప్రాంతమైన యార్క్‌షైర్ నుంచే ప్రాతినిధ్యం వహించడం వలన, క్రికెట్ ఎప్పుడూ తన జీవితంలో ఉంటుందని చెప్పారు. ఈ క్రమంలో, తన బాల్యంలో తనకు అత్యంత ఇష్టమైన ఆటగాళ్ళలో రాహుల్ ద్రావిడ్ ఒకరని సునక్ వెల్లడించారు."నేను చిన్నప్పుడు రాహుల్ ద్రావిడ్‌ను ఎంతగానో అభిమానించేవాడిని. ఆయన అద్భుతమైన బ్యాటింగ్ టెక్నిక్‌ను నేను కాపీ చేయడానికి కూడా ప్రయత్నించాను," అని రిషి సునక్ పేర్కొన్నారు. ద్రావిడ్ స్థిరత్వం, క్లాసిక్ టెక్నిక్ అంటే తనకు చాలా ఇష్టమని తెలిపారు.6,6,6,6.. 9 సిక్సర్లు, 5 ఫోర్లు.. 62 బంతుల్లోనే సెంచరీ27 సిక్సర్లు, 30 ఫోర్లు.. టీ20ల్లో ట్రిపుల్ సెంచరీతో రికార్డ్.. ట్రోఫీ దొంగకు దూల తీరిందిగా.. పెళ్లి రిసెప్షన్‌లోడిన్నర్ పార్టీకి స్పెషల్ కార్‌లో ఎంట్రీ ఇచ్చిన గంభీర్ శిష్యుడుఇంగ్లాండ్‌కు మద్దతు, కానీ భారత్‌పై 'సాఫ్ట్ స్పాట్'..రిషి సునక్ ఇంగ్లాండ్‌కు చెందిన వ్యక్తి అయినప్పటికీ, భారత్‌పై తనకు ఒక 'సాఫ్ట్ స్పాట్' ఉందని చెప్పారు. తాను ఇంగ్లాండ్‌ను ఉత్సాహ పరుస్తానని, అయితే భారత్ అంటే తనకి ప్రత్యేక అభిమానం అని తెలిపారు. అంతేకాకుండా, ఇండియన్ ప్రీమియర్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టుకి తాను పెద్ద అభిమానినని, అందుకే ద్వారా తన క్రికెట్ "ఫిక్స్" అవుతుందని నవ్వుతూ చెప్పారు.జో రూట్, జేమ్స్ అండర్సన్‌పై ప్రశంసలు.ప్రస్తుత క్రికెటర్ల గురించి అడిగినప్పుడు, ఇంగ్లాండ్‌కు చెందిన బ్యాట్స్‌మెన్ జో రూట్‌ను సునక్ ప్రశంసించారు. జో రూట్ ప్రస్తుతం ప్రపంచంలోనే అత్యుత్తమ ఇంగ్లీష్ బ్యాట్స్‌మెన్ అని, ఎక్కువ పరుగులు చేసిన ఘనత ఆయనకు దక్కుతుందని చెప్పారు.బౌలర్ల ఎంపిక విషయంలో ఇంగ్లాండ్ దిగ్గజం జేమ్స్ అండర్సన్, భారత్ పేసర్ జస్ప్రీత్ బుమ్రాలో ఎవర్ని ఎంచుకుంటారని అడగగా, బుమ్రా 'అద్భుతమైన' బౌలర్ అయినప్పటికీ, తాను అండర్సన్‌ను ఎంచుకుంటానని రిషి సునక్ తెలిపారు. అండర్సన్ అంకితభావం, వినయం అసాధారణమైనవని ఆయన కొనియాడారు. అండర్సన్‌కు నైట్‌హుడ్ బిరుదు సిఫార్సు చేయడంలో తాను పాలుపంచుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు.భారత్ గర్వించదగిన శక్తి.ఐపీఎల్ క్రికెట్‌ను పూర్తిగా మార్చేసిందని, ప్రపంచంలోని ప్రతి క్రికెటర్ ఇప్పుడు ఐపీఎల్‌లో ఆడాలని ని ఆయన అన్నారు. అంతేకాక, వంద సంవత్సరాల తర్వాత ఒలింపిక్స్‌లో క్రికెట్ తిరిగి చోటు సంపాదించడానికి భారతే ప్రధాన కారణమని రిషి సునక్ అభిప్రాయపడ్డారు. ఇది 21వ శతాబ్దంలో భారత్ ఎంతటి ప్రభావిత శక్తిగా మారుతుందో తెలియజేస్తుందని ఆయన వ్యాఖ్యానించారు.

## ఫిట్‌గా ఉంటే జట్టులోనే కాదు, ప్లేయింగ్ 11లో ఉండేవాడు





భారత క్రికెట్ జట్టు సీనియర్ పేసర్ మహమ్మద్ షమీ జట్టులో లేకపోవడంపై ఇటీవల చెలరేగిన చర్చకు బీసీసీఐ చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ స్పష్టత ఇచ్చారు. ఓ కార్యక్రమంలో అగార్కర్ మాట్లాడుతూ.. షమీ గనుక పూర్తి ఫిట్‌గా ఉండి ఉంటే, అతడు తప్పకుండా జట్టులో ఉండేవాడని తేల్చి చెప్పాడు.ఆస్ట్రేలియాతో జరగబోయే వన్డే సిరీస్‌కు షమీని ఎంపిక చేయకపోవడంపై విమర్శలు వెల్లువెత్తాయి. దీనిపై షమీ కూడా స్పందిస్తూ, తాను రంజీ ట్రోఫీలో ఆడుతున్నానని, అంటే తాను ఫిట్‌గానే ఉన్నానని, సెలక్టర్లకు తన ఫిట్‌నెస్ గురించి అప్‌డేట్ ఇవ్వడం తన పని కాదని పరోక్షంగా అసంతృప్తి వ్యక్తం చేశాడు. ఈ నేపథ్యంలో అజిత్ అగార్కర్ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.అగార్కర్ ఏమన్నారంటేషమీ విషయంపై అగార్కర్‌ను ప్రశ్నించగా, ఆయన ఇలా జవాబిచ్చారు: "షమీ అద్భుతమైన ఆటగాడు, భారత్‌కు గొప్ప ప్రదర్శన ఇచ్చాడు. అతను ఫిట్‌గా ఉండి ఉంటే, తప్పకుండా జట్టులో ఉండేవాడు. ఇంగ్లండ్ పర్యటనకు ముందే మేం ఈ విషయాన్ని చెప్పాం. దురదృష్టవశాత్తూ అప్పుడు అతను ఫిట్‌గా లేడు. ఆస్ట్రేలియా పర్యటనకు కూడా అతడు ఉండాలని మేమంతా ఎంతగానో కోరుకున్నాం, కానీ అప్పుడు కూడా అతడి ఫిట్‌నెస్ సరిగా లేదు" అని తెలిపాడు.డిన్నర్ పార్టీకి స్పెషల్ కార్‌లో ఎంట్రీ ఇచ్చిన గంభీర్ శిష్యుడు"అతను గనుక నాకు నేరుగా ఈ విషయం గురించి మాట్లాడితే, నేను బదులిస్తాను. గత కొన్ని నెలలుగా నేను అతడితో చాలా సార్లు మాట్లాడాను. ఏదైనా సమస్య ఉంటే అది మేమిద్దరం మాట్లాడుకోవాల్సిన విషయం" అంటూ చెప్పుకొచ్చాడు"మా దేశీయ సీజన్ ఇప్పుడే మొదలైంది. అతను తగినంత ఫిట్‌గా ఉన్నాడో లేదో మేం చూస్తాం. రంజీ ట్రోఫీలో మరో రెండు మ్యాచ్‌ల్లో అతను ఎలా బౌలింగ్ చేస్తాడో పరిశీలిస్తాం. షమీ లాంటి నాణ్యమైన బౌలర్‌ను ఎవరు మాత్రం జట్టులో వద్దనుకుంటారు?" అంటూ తెలిపాడు. ఫిట్‌నెస్ సెలక్షన్ వివాదం.మహమ్మద్ షమీ 2023 వన్డే ప్రపంచకప్ తర్వాత చీలమండ, మోకాలి గాయాలకు గురై, శస్త్రచికిత్స చేయించుకున్నాడు. ప్రస్తుతం అతను బెంగాల్ తరపున రంజీ ట్రోఫీలో ఆడుతున్నాడు. రంజీ మ్యాచ్‌లు ఆడటానికి సిద్ధంగా ఉన్నప్పుడు, వన్డేలకు కూడా ఫిట్‌గా ఉన్నట్లేనని షమీ అభిప్రాయపడ్డాడు.అయితే, చీఫ్ సెలెక్టర్ అగార్కర్ మాత్రం, అంతర్జాతీయ స్థాయిలో ఆడటానికి కావాల్సిన పూర్తి మ్యాచ్ ఫిట్‌నెస్‌ను షమీ నిరూపించుకోవాలని, సెలక్షన్ ప్యానెల్ అతని ప్రదర్శనను నిశితంగా పరిశీలిస్తుందని స్పష్టం చేశారు. ఆటగాడి ఫిట్‌నెస్ స్థాయి, దేశీయ క్రికెట్‌లో ప్రదర్శన ఆధారంగానే తిరిగి జాతీయ జట్టులోకి అవకాశం ఉంటుందని అగార్కర్ తన వ్యాఖ్యల ద్వారా సూచించారు

# ఆ ఇద్దరి ఆట చూడాలని



.పెర్త్: భారత క్రికెట్ వెటరన్ స్టార్ ప్లేయర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలకిదే చివరి ఆస్ట్రేలియా పర్యటనగా అంతా భావిస్తున్నారు. ఈనేపథ్యంలో 19 నుంచి టీమిండియా ఆడే మూడు వన్డేల సిరీసపై అక్కడి ఫ్యాన్స్ అమితాసక్తిని చూపిస్తున్నారు. ఇద్దరు దిగ్గజ ఆటగాళ్ల బ్యాటింగ్ నైపుణ్యాలను ప్రత్యక్షంగా తిలకించాలనే ఉద్దేశంతో టిక్కెట్ల కోసం పోటీపడుతున్నారు. దీంతో ఇప్పటికే ఈ సిరీసకు సంబంధించి లక్షా 75 వేల టిక్కెట్లు అమ్ముడుపోయినట్టు సమాచారం. మరోవైపు ఈ మూడు వన్డేల సిరీస్ కోసం జరిగిన ఫొటో సెషన్‌లో ఆసీస్ నుంచి హెడ్, స్టార్క్ భారత్ నుంచి ధ్రువ్ జురెల్, నితీశ్ కుమార్ పాల్గొన్నారు. ఇక రెండో రోజు శుక్రవారం కూడా భారత ఆటగాళ్లు నెట్స్‌లో చెమటోడ్చారు. ప్రాక్టీస్‌లో భాగంగా వారంతా ఫీల్డింగ్ డ్రిల్స్‌పై దృష్టి సారించారు. రన్నింగ్‌తో పాటు క్యాచ్‌లను సాధన చేశారు. ఇదిలావుండగా.. జట్టులో అపార అనుభవజ్ఞులైన విరాట్, రోహిత్ ఉండడం కొత్త కెప్టెన్ గిల్‌కు ఎంతగానో ఉపయోగపడుతుందని స్పిన్నర్ అక్షర్ పటేల్ అభిప్రాయపడ్డాడు. వారి సూచనలు, సలహాలతో తను నాయకత్వంలో మరింతగా రాటుదేలుతాడని ఆశించాడు. అలాగే డ్రెస్సింగ్ రూమ్‌లో యువ ఆటగాళ్లు కూడా వారి నుంచి చాలా నేర్చుకోవచ్చని తెలిపాడు.వన్డే ఫార్మాట్‌లో రోహిత్, కోహ్లీ అద్భుత ఆటగాళ్లని ఆసీస్ ఓపెనర్ ట్రావిస్ హెడ్ కొనియాడాడు. ఈ ఇద్దరిలో విరాట్ అత్యుత్తమమైతే.. రోహిత్ కూడా అతడికి సమీపంలోనే ఉన్నట్టు చెప్పాడు. 'ఓపెనర్‌గా రోహిత్ తనదైన ముద్ర వేశాడు. అయితే ఆ ఇద్దరూ ఏదో ఒక దశలో ఆట నుంచి తప్పుకోవాల్సిందే. కానీ 2027 వన్డే వరల్డ్‌కప్ ఆడాలనే ప్రయత్నంలో వారున్నారు. నేను కూడా ఆ ఇద్దరు మెగా టోర్నీలో ఆడతారనే ఆశిస్తున్నా' అని హెడ్ తెలిపాడు.

# మెరిసిన బ్యాంకింగ్, చమురు షేర్లు



దేశీయ స్టాక్ మార్కెట్లు వరుస లాభాల్లో కొనసాగుతున్నాయి. శుక్రవారం సూచీలు ఒడిదొడుకులకు లోనైనప్పటికీ మదుపరుల కొనుగోళ్ల మద్దతుతో నిలబడ్డాయి. ఈ క్రమంలోనే బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 484.53 పాయింట్లు లేదా 0.58 శాతం ఎగబాకి 83,9 52.19 వద్ద ముగిసింది. జూన్ 27 నుంచి ఈ స్థాయిని సూచీ తాకడం ఇదే తొలిసారి. నిజానికి ఇంట్రా-డేలో 704.58 పాయింట్లు పుంజుకొని 84 వేల మార్కుకు ఎగువన 84,172.24 వద్దకు వెళ్లింది. అయితే అమ్మకాల ఒత్తిడితో ఎంతో సమయం ఈ ఉత్సాహం కొనసా గలేకపోయింది. అలాగే నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ సైతం 124.55 పాయింట్లు లేదా 0.49 శాతం ఎగసి 52 వారాల గరిష్ఠాన్ని తాకుతూ 25,709.85 వద్ద నిలిచింది. సెన్సెక్స్ షేర్లలో ఏషియన్ పెయింట్స్ అత్యధికంగా 4.18 శాతం పెరిగింది. మహీంద్రా అండ్ మహీంద్రా, భారతీ ఎయిర్‌టెల్, ఐటీసీ, హిందుస్థాన్ యునీలివర్, ఐసీఐసీఐ బ్యాంక్, రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లూ మెప్పించాయి. రంగాలవారీగా కన్స్యూమర్ డ్యూరబుల్స్, ఎఫ్ఎంసీజీ, ఆటో, హెల్త్‌కేర్, బ్యాంకింగ్, టెలికం, ఆర్థిక సేవలు, చమురు షేర్లు ఆకట్టుకున్నాయి. అయితే బీఎస్ఈ స్మాల్‌క్యాప్ సూచీ 0.49 శాతం, మిడ్‌క్యాప్ సూచీ 0.43 శాతం పడిపోయాయి. ఇదిలావుంటే ఈ వారం మొత్తంగా సెన్సెక్స్ 1,451.37 పాయింట్లు లేదా 1.75 శాతం, నిఫ్టీ 424.5 పాయింట్లు లేదా 1.67 శాతం లాభపడ్డాయి.దేశీయ మదుపరుల హవాఇక విదేశీ సంస్థాగత మదుపరులు (ఎఫ్ఐఐ) పెట్టుబడుల జోష్‌తో ఉన్నారు. గురువారం రూ.997.29 కోట్ల విలువైన ఈక్విటీ షేర్లను కొనుగోలు చేశారు. అయితే దేశీయ సంస్థాగత మదుపరులు (డీఐఐ) రూ.4,076.20 కోట్ల పెట్టుబడుల్ని పెట్టారు. గతకొంత కాలం నుంచి విదేశీ మదుపరులు భారతీయ మార్కెట్లపట్ల నిరాసక్తిని ప్రదర్శిస్తున్నా.. దేశీయ మదుపరులు మాత్రం విశ్వాసాన్ని చూపుతున్నారు. ఇదిలావుంటే జపాన్, చైనా, హాంకాంగ్ సూచీలు నష్టాల్లో ముగిశాయి. దక్షిణ కొరియా సూచీ లాభపడింది.మిడ్‌వెస్ట్ ఐపీవోకి 88 రెట్ల బిడ్డింగ్రాష్ట్రానికి చెందిన ప్రముఖ గ్రానైట్ గనుల నిర్వహణ సంస్థ మిడ్‌వెస్ట్ లిమిటెడ్ ఐపీవోకి పెట్టుబడిదారుల నుంచి విశేష స్పందన లభించింది. కంపెనీ జారీ చేసిన షేర్లకు 88 రెట్ల బిడ్డింగ్ దాఖలయ్యాయి. రూ.451 కోట్ల నిధుల సేకరణ కోసం 31,17,460 షేర్లను విక్రయానికి పెట్టగా, వీటికి 27,39,83,178 షేర్ల బిడ్డింగ్ దాఖలయ్యాయి. నికరంగా 87.89 రెట్ల అధికంగా బిడ్డింగ్ నమోదైందని ఎన్ఎస్ఈ డాటా వెల్లడించింది. ఇప్పటికే నాన్-ఇనిస్టిట్యూషనల్ ఇన్వెస్టర్ 168.07 రెట్ల సబ్‌స్క్రైబ్ కాగా, అలాగే క్వాలిఫైడ్ ఇనిస్టిట్యూషన్ బయ్యర్లు(క్యూఐబీ) 139.87 రెట్లు, రిటైల్ ఇండివిజ్వల్ ఇన్వెస్టర్లు 24.26 రెట్లు బిడ్డింగ్‌లు దాఖలయ్యాయి. షేరు ధరల శ్రేణిని రూ.1,014-1,065 మధ్యలో నిర్ణయించింది. ఈ ఐపీవోల భాగంగా తాజా షేర్లను విక్రయించడం ద్వారా రూ.250 కోట్లు, ఆఫర్ ఫర్ సేల్ రూట్‌లో మరో రూ.201 కోట్లు సమీకరించినట్టు అయింది. తెలంగాణతోపాటు ఆంధ్రప్రదేశ్‌ల్లో 16 గ్రానైట్ గనులు ఉన్నాయి.

# దీపావళి ఆఫర్లతో మీ సిబిల్ స్కోర్ మటాష్



ఆఫర్‌లకు ఆశపడి క్రెడిట్ కార్డులు, పర్సనల్ లోన్స్ తీసుకుంటే జరిగే నష్టాలు ఏమిటి..? క్రెడిట్ లిమిట్‌లో 30శాతం కంటే ఎక్కువ వాడకూడదు వంటి ఆర్థిక నిబంధనలను ఎందుకు పాటించాలి..? సకాలంలో బిల్లులు కట్టకపోతే భవిష్యత్తులో లోన్స్ దొరకడం కష్టమవుతుంది కాబట్టి ఈ పండుగ వేళ ఆర్థికంగా జాగ్రత్తలు ఎలా తీసుకోవాలో తెలుసుకుందాం.దీపావళి పండుగ సందర్భంగా దేశవ్యా ప్తంగా మార్కెట్లన్నీ షాపింగ్‌తో కళకళలాడుతున్నాయి. ఈ పండుగ సీజన్‌లో దుకాణాలు, షోరూమ్‌లు రకరకాల డిస్కౌంట్లు, ఆకర్షణీయమైన ఆఫర్‌లు ప్రకటిస్తుంటాయి. ముఖ్యంగా క్రెడిట్ కార్డులపై వచ్చే ఆఫర్‌లు కస్టమర్‌లను మరింతగా ఆకర్షిస్తాయి. అయితే ఈ ఆఫర్‌ల ఉచ్చులో పడి చాలామంది తమ క్రెడిట్ స్కోర్‌ను దెబ్బతీసుకుంటున్నారు. మీ దీపావళి షాపింగ్ ఆనందం మీ ఆర్థిక భవిష్యత్తుపై ప్రభావం చూపకుండా గుర్తుంచుకోవాలి.బడ్జెట్‌లోనే షాపింగ్ చేయండిపండుగ సీజన్‌లో ఆఫర్‌లు చూసి చాలామంది భారీగా కొనుగోళ్లు చేస్తుంటారు. కొన్నిసార్లు అవసరం లేని వస్తువులను కూడా డిస్కౌంట్ల కోసం కొనేస్తారు. క్రెడిట్ కార్డ్ ఆఫర్‌ల కోసం కార్డు పరిమితిని పూర్తిగా లేదా అధికంగా ఉపయోగించడం క్రెడిట్ స్కోర్‌ను నేరుగా ప్రభావితం చేస్తుంది. మీరు మీ క్రెడిట్ కార్డు పరిమితిలో 30శాతం కంటే ఎక్కువ వినియోగించకుండా చూసుకోవాలి. మీ బడ్జెట్‌లో మాత్రమే షాపింగ్ చేయండి.సకాలంలో బిల్లులు.పండుగ ఉత్సాహంలో క్రెడిట్ కార్డుల సహాయంతో ఇష్టానుసారం కొనేయడం జరుగుతుంది. దీనివల్ల నెల నెలా వచ్చే క్రెడిట్ కార్డ్ బిల్లులు బడ్జెట్‌ను దెబ్బతీస్తాయి. బిల్లు భారీగా ఉండటం వలన నెలాఖరులో చెల్లించలేకపోతే, అది మీ క్రెడిట్ స్కోర్‌ను నేరుగా తగ్గిస్తుంది. లేట్ ఛార్జీలు కూడా అదనంగా చెల్లించాల్సి వస్తుంది. ఎంత షాపింగ్ చేసినా, దాన్ని నిర్ణీత గడువులోగా పూర్తిగా చెల్లించడానికి సిద్ధంగా ఉండాలి. లేదంటే క్రెడిట్ కార్డు వాడకాన్ని నియంత్రించుకోండి.పర్సనల్ లోన్స్‌పై తొందర వద్దుకొంతమంది పండుగ అవసరాల కోసం, ముఖ్యంగా షాపింగ్ కోసం, తొందరపడి పర్సనల్ లోన్స్ తీసుకుంటారు. ఈ రుణాలను తీసుకునేటప్పుడుచెల్లింపుల గురించి సరిగ్గా ప్లాన్ చేసుకోరు. ఈఎంఐకి తగ్గట్టుగా తమ నెలవారీ బడ్జెట్‌ను సిద్ధం చేయరు. చెల్లించలేకపోతే ఆ లోపాలు మీ క్రెడిట్ స్కోర్‌పై ప్రతికూల ప్రభావాన్ని చూపుతాయి. భవిష్యత్తులో గృహ రుణాలు లేదా కారు రుణాలు తీసుకోవడం ష్టమవుతుంది.ఆఫర్‌లు కేవలం తాత్కాలికమే.. కానీ బలమైన క్రెడిట్ స్కోర్ మీకు దీర్ఘకాలిక ఆర్థిక భద్రతను ఇస్తుంది. అందుకే దీపావళి షాపింగ్‌ను ప్లాన్ చేసుకునేటప్పుడు, క్రెడిట్ స్కోర్‌ను కాపాడుకోవడంపై కూడా దృష్టి పెట్టడం చాలా ముఖ్యం.

# ధన త్రయోదశి ఎఫెక్ట్ రికార్డు స్థాయికి బంగారం ధర



అంతర్జాతీయ పరిస్థితులు, దేశీయంగా పండుగ సీజన్ నెలకొనడంతో బంగారం ధరలు గత వారం రోజులుగా పెరుగుతూనే ఉన్నాయి. శుక్రవారం తొలిసారిగా రూ1.35 లక్షల ఆల్ టైమ్ రికార్డు స్థాయిని చేరి ఆ తరువాత కాస్త తగ్గాయి. ఈ ఏడాదిలో ఇప్పటివరకూ రేట్లు ఏకంగా 58 శాతం పెరిగాయి. గుడ్ రిటర్న్ వెబ్‌సైట్ ప్రకారం, నేడు (శనివారం) ఉదయం 6.30 గంటలకు 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రూ.1,32,780గా ఉంది ాఞ%, 2025). 22 క్యారెట్ 10 గ్రాముల బంగారం రూ.1,21,710 వద్ద తచ్చాడుతుండగా 18 క్యారెట్ 10 గ్రాముల బంగారం రూ.9,959ల ధర పలుకుతోంది. ఇక వెండి ధరలో తగ్గుదల కనిపించింది. కిలో వెండి రేటు ప్రస్తుతం రూ. 1,84,900గా ఉంది. అంతర్జాతీయ మార్కెట్‌లో కూడా స్పాట్ గోల్డ్ ధరలు ఔన్స్‌కు (31.10 గ్రాములు) 4,300 డాలర్ల వద్ద తచ్చాడుతున్నాయి.ధరలు ఇంతలా పెరుగుతున్నా డిమాండ్‌కు ఢోకా లేదని దేశంలోని జువెలర్స్ సంస్థలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నాయి. కుటుంబాల్లో నగదు లభ్యత పెరగడం, జీఎస్టీ సంస్కరణలు, పే కమిషన్ ఏరియర్స్ చెల్లింపులు, ద్రవ్యోల్బణం తగ్గుదల వంటివన్నీ ప్రజలను బంగారం కొనుగోళ్లకు ప్రోత్సహిస్తున్నాయి. ఓవరాల్ డిమాండ్ అధికంగానే ఉందని ప్రముఖ జెవెలర్స్ సంస్థలు చెబుతున్నాయి. బంగారం విక్రయాలు మరింత పెంచేందుకు పలు ప్రమోషనల్ ఆఫర్లు, రేట్ గ్యారెంటీలు వంటివి కూడా ప్రకటిస్తున్నాయి. చిన్న చిన్న బంగారు కాయిన్స్‌ను ఇళ్లకు కూడా డెలివరీ చేస్తున్నారు

# దీపావళి సంబరాలు మార్కెట్ షెడ్యూల్ విడుదల



దీపాల పండుగ నేపథ్యంలో నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ 'దివాళి 2025' ట్రేడింగ్ షెడ్యూల్‌ను విడుదల చేశాయి. సెలవు దినాలు, ముహూ ర్తం ట్రేడింగ్ సెషన్‌కు సంబంధించిన వివరాలను వెల్లడిం చాయి. ఆ షెడ్యూల్ ప్రకారం.. (శనివారం) ధంతేరాస్‌ను పురస్కరించుకుని స్టాక్ మార్కెట్‌కు సెలవు ఉండనుంది. ఆదివారం సాధారణ సెలవు కావటంతో ఆ రోజు కూడా స్టాక్ మార్కెట్ బంద్ ఉండనుంది. సోమవారం రోజున స్టాక్ మార్కెట్ తిరిగి ప్రారంభం అవుతుంది. నాడు లక్ష్మీ పూజ సందర్భంగా స్టాక్ మార్కెట్‌కు సెలవు ఉండనుంది. అయితే, ముహూర్తం ట్రేడింగ్ సెషన్ కోసం మాత్రం కొద్ది సేపు మార్కెట్ ఓపెన్‌లో ఉంటుంది. బుధవారం కూడా స్టాక్ మార్కెట్ బంద్‌లో ఉంటుంది. దీపావళి పండుగలో ఎంతో ప్రాముఖ్యత కలిగిన 'బలిప్రతిపాద'ను పురస్కరించుకుని బుధవారం స్టాక్ మార్కెట్‌కు సెలవు ఉండనుంది. ఎన్ఎస్సీ, బీఎస్సీ, మల్టీ కమాడిటీ ఎక్స్ఛేంజ్ ( లు బంద్‌లో ఉండనున్నా యిముహూర్తం ట్రేడింగ్ వివరాలు.ఈ ఏడాది ముహూర్తం ట్రేడింగ్ సెషన్ మంగళవారం మధ్యాహ్నం జరగనుంది. ప్రీ ఓపెన్ సెషన్ మధ్యహ్నం 1.30 గంటల నుంచి 1.45 వరకు సాగనుంది. మెయిన్ ట్రేడింగ్ సెషన్ 1.45 గంటల నుంచి 2.45 గంటల వరకు కొనసాగనుంది.

# డ్యూడ్ రివ్యూ ప్రదీప్ రంగనాథన్ హ్యాట్రిక్ కొట్టాడా



యూత్ అభిరుచులు ఎప్పటికప్పుడు మారిపోతుంటాయి. వాళ్ల పల్స్ అందరికీ అందదు. అయితే ఈ విషయంలో ఒక కొత్త ఫార్ములాతో వచ్చాడు ప్రదీప్ రంగనాథన్. యూత్ కి నచ్చేలా లవ్ టుడే, డ్రాగన్ సినిమాలతో విజయాలు అందుకున్నాడు. ఇప్పుడు 'డ్యూడ్' ప్రమోషనల్ కంటెంట్‌లో కూడా అదే వైబ్ కనిపించింది. పైగా మైత్రీ మూవీ మేకర్స్ లాంటి పెద్ద సంస్థ నుంచి వస్తున్న సినిమా కావడంతో ఈసారి అంచనాలు కూడా పెరిగాయి. మరి ప్రదీప్ హిట్ ఫార్ములా మరోసారి వర్క్ అయ్యిందా..? తన ఖాతాలో హ్యాట్రిక్ పడిందా..?కథ:గగన్ (ప్రదీప్ రంగనాథ్) కుందన (మమిత బైజు) బావమరదళ్లు. చిన్నప్పటి నుంచి ఫ్రెండ్స్ లా పెరుగుతారు. కాలేజ్ డేస్ తర్వాత గగన్ కి లవ్ ప్రపోజ్ చేస్తుంది కుందన. అయితే తనపై లవ్ లాంటి ఫీలింగ్ లేదని ఫ్రెండ్ గానే చూశానని చెప్తాడు గగన్. కుందన చాలా బాధపడుతుంది. కుందన దూరమైన తర్వాత గగన్ కి తనపై లవ్ ఫీలింగ్స్ స్టార్ట్ అవుతాయి. మేనమామ కూతురే కావడంతో ఇంట్లో పెళ్లికి కూడా ఏర్పాట్లు చేసేస్తారు. సడన్ గా కుందన, గగన్ కి ఓ షాకింగ్ మేటర్ చెబుతుంది. ఏమిటా మేటర్? ఈ జంట ఒక్కటైయిందా? కుందన జీవితంలోకి వచ్చిన ఓ కొత్త వ్యక్తి కారణంగా ఈ కథ ఎలాంటి మలుపులు తిరిగిందనేది మిగతా కథ.విశ్లేషణ :యూత్ ఫుల్ కోటింగ్ వేసిన 'పరువు హత్య' జానర్ కథ ఇది. ఈ కథకు స్ఫూర్తి ఆర్య 2 సినిమా అని స్వయంగా దర్శకుడు కీర్తి ఈశ్వరన్ చెప్పాడు. నువ్వే కావాలి లాంటి ప్రేమకథకి పరువు హత్య అనే కాన్సెప్ట్ జోడించి ఆర్య 2 ట్రాక్‌ని ఫిట్ చేస్తే తయారైన కథ ఇది. గగన్ పెళ్లి మండపంలో చేసే అల్లరితో కథ మొదలౌతుంది. గగన్ కుందన కెమిస్ట్రీ, శరత్ కుమార్ ట్రాక్, కొన్ని యూత్ ఫుల్ ఎలిమెంట్స్ తో బిగినింగ్ లో సరదాగానే సాగుతుంది. ఎప్పుడైతే పరువు, హత్య కోణం తెరపైకి వస్తుందో. ఈ యూత్ ఫుల్ కంటెంట్ కన్ఫ్యూజన్ లో పడుతుంది. అటు కామెడీకి ఫిట్ కాక ఇటు సీరియస్ నెస్ లేకుండా ఒక డైలమాలోకి చేరుతుంది. ఇందులో రెండు ప్రేమకథలు వున్నాయి. గగన్, కుందన పాత్రల్లో వుండే కెమిస్ట్రీ మరో ప్రేమకథలో కనిపించదు. దీంతో ఆ ట్రాక్ అంతా బహీనంగా మారుతుంది. క్లైమాక్స్ కి వచ్చేసరికి ఎమోషనల్ ఎడింగ్ ఇవ్వాలనే ప్రయత్నం చేశారు. అయితే అక్కడ భావోద్వేగాలకు సరైన అవకాశం దొరకలేదు. దీనికి కారణం కూడా ఈ రెండు ప్రేమకథలని సరిగ్గా డీల్ చేయలేదు. అటు హానర్ కిల్లింగ్ పాయింట్ కూడా ఎలివేట్ కాలేదు. చివర్లో ఒక మెసేజ్ ఇచ్చే ప్రయత్నం జరిగింది. అయితే అది కేవలం డైలాగ్ కి పరిమితమైనట్లు కనిపించింది. దానికి సన్నివేశ బలం దొరికుంటే సినిమా ఇంకా బెటర్ గా మెరుగ్గా వుండేది

నటీనటులు నటనగగన్ పాత్రలో ప్రదీప్ ఒదిగిపోయాడు. తన ఎనర్జీ ఈ సినిమాకి ప్లస్. మమిత కూడా ఆకట్టుకుంది. నిజానికి మంచి జోడి ఇది. వీరి మధ్య ప్రేమకథకి పెద్ద పీటవేసుకుంటే బావుండేది. పార్ధు పాత్రలో కనిపించిన నటుడికి కథలో భాగం వుంది కానీ నటనలో లేదు. శరత్ కుమార్ పాత్ర హైలెట్. ఈ కథని కొత్త మలుపు తిప్పిన పాత్ర ఆయనది. రోహిణీ సహజంగా కనిపించింది. మిగతా నటులు పరిధిమేర కనిపించారు.

టెక్నికల్ గాసాయి అభ్యంకర్ సంగీతం తాజా ఫీల్ అందించేలా సాగుతుంది. బూమ్ బూమ్ పాటని వాడుకుతున్న తీరు బావుంది. నేపథ్య సంగీతం ఎనర్జిటిక్ గా చేశాడు. నికేత్ బొమ్మి కెమరా వర్క్ రిచ్ గా వుంది. ప్రొడక్షన్ డిజైన్, కాస్ట్యూమ్స్ అన్ని డిపార్ట్మెంట్స్ లో మైత్రీ మూవీ మేకర్స్ క్యాలిటీ కనిపించింది.ప్లస్ పాయింట్స్.. ప్రదీప్, మమిత నటనకొన్ని మూమెంట్స్‌నేపథ్య సంగీతం, ప్రొడక్షన్ క్యాలిటీమైనస్ పాయింట్స్ ప్రేమకథల్లో బలం లేకపోవడంఎమోషనల్ కనెక్షన్ మిస్ కావడంరేటింగ్: 2.75/ 5

# తెలుసు కదా' మూవీ రివ్యూ




సినిమా పేరు: తెలుసు కదా తారాగణం: సిద్ధు జొన్నలగడ్డ, రాశీఖన్నా, శ్రీనిధిశెట్టి, వైవా హర్ష. దర్శకత్వం: నీరజా కోనా డీవోపీ: జ్ఞానశేఖర్సంగీతం: తమన్‌నిర్మాతలు: టీజీ విశ్వప్రసాద్, కృతి ప్రసాద్‌అందమైన హీరోయి న్లు రాశీఖన్నా, శ్రీనిధి శెట్టి. జోష్‌ఫుల్ హీరో సిద్ధు జొన్నలగడ్డ. భారీ నిర్మాణ సంస్థ.. వీటన్నింటితోపాటు తమన్ సంగీత దర్శకత్వంలో విడుదలైన పాటలు.. ముఖ్యంగా 'మల్లిక గంధా..' సాంగ్.. ఇవన్నీ 'తెలుసు కదా'పై విడుదలకు ముందే అంచనాలు పెంచాయి. స్టార్ క్యాస్టూమ్ డిజైనర్ కోనా నీరజా ఈ సినిమా ద్వారా దర్శకురాలిగా పరిచయం కావడం ఈ సినిమా విషయంలో మరో ఆసక్తికరమైన విషయం. ఎట్టకేలకు ఈ దీపావళి కానుకగా భారీ కాంపిటేషన్ నడుమ 'తెలుసు కదా' సినిమా ఈ శుక్రవారం విడుదలైంది. మరి ఈ సినిమా అందరి అంచనాలనూ నిజం చేసిందా? అందరికీ నచ్చేలా కోనా నీరజా ఈ సినిమా తీసిందా? ఈ ప్రశ్నలకు సమాధానం తెలియాలంటే ముందు కథలోకి వెళ్దాం.కథవరుణ్(సిద్ధు జొన్నలగడ్డ) అనాధగా పెరిగి, ఆర్థికంగా ఎదిగిన కుర్రాడు. తనకంటూ ఓ మంచి కుటుంబాన్ని ఏర్పరచుకోవాలనే కలలు కంటూ ఉంటాడు. ఈ ప్రయత్నంలోనే ఓ అమ్మాయికి దగ్గరవుతాడు. కానీ కొన్ని కారణాలవల్ల అది బ్రేక్ అప్ అవుతుంది. దాంతో మానసికంగా డిస్టబ్ అవుతాడు. మళ్లీ కొత్త లైఫ్ లీడ్ చేయాలనుకుంటాడు. ఈ ప్రయత్నంలో భాగంగా అంజలి(రాశీఖన్నా)ను పెళ్లి చేసుకుంటాడు. వైవాహిక జీవితం ఆనందంగా గడిచిపోతూ ఉంటుంది. అంతలో ఊహించని ట్విస్ట్.. అంజలి గర్భసంచిలో సమస్య ఉన్న కారణంగా తను బిడ్డను మోయలేదని డాక్టర్లు తేల్చేస్తారు. కుటుంబం కోసం తపించే వరుణ్ ఈ వార్తను భరించలేకపోతాడు. అంజలి వేరే మార్గాలను అన్వేషించే క్రమంలో డాక్టర్ రాగా(శ్రీనిధి)ని కలుస్తుంది. తమ బిడ్డనే మరొక స్త్రీ గర్భం ద్వారా సరోగసీ విధానంతో పొందవచ్చని తెలుసుకుంటుంది. తమ బిడ్డను మోసేందుకు సహకరించే స్త్రీ కోసం అంజలి అన్వేషిస్తున్న సమయంలో డాక్టర్ రాగా అందుకు ఒప్పుకుంటుంది. నిజానికి ఈ డాక్టర్ రాగా ఎవరో కాదు. వరుణ్ ఎక్స్ లవర్. తాను చేసిన తప్పును దిద్దుకునేందుకే వరుణ్ బిడ్డను మోసేందుకు అంగీకరిస్తుంది. ఆ తర్వాత జరిగిన పరిణామాలేంటి? తన బిడ్డను మోసేది తాను ప్రేమించిన అమ్మాయే అని తెలిసిన తర్వాత వరుణ్ రియాక్షన్ ఏంటి? రాగా, వరుణ్‌ల ప్రేమ వ్యవహారం అంజలికి ఎలా తెలిసింది? తెలిశాక పరిణామాలేంటి? ఈ ప్రశ్నలకు సమాధానమే మిగతా కథ.విశ్లేషణచాలాకాలం తర్వాత తెలుగు తెరపై కనిపించిన కొత్త కథ ఇది. దూరమైన ప్రియురాలే, తాను ప్రేమించిన వ్యక్తి భార్యకు సరోగసీ ద్వారా బిడ్డను కనిపెట్టడం ఇంతవరకూ తెలుగుతెరపై రాలేదు. ఇంత కొత్తగా ఆలోచించిన దర్శకురాలు కోనా నీరజను మాత్రం కచ్చితంగా అభినందించాల్సిందే. కథ కొత్తది కావడంతో ఆటోమేటిగ్గా సన్నివేశాలన్నీ ఫ్రెష్‌గానే కనిపిస్తాయి. ఇప్పటివరకూ తెలుగుతెరపై చూడని ఓ వింత సంఘర్షణ ఈ సినిమాలో చూడొచ్చు. ముఖ్యంగా ప్రథమార్ధం సినిమా చాలాబాగుంది. ప్రతి సన్నివేశాన్నీ కోనా నీరజ చాలా చక్కగా రాసుకున్నది. ముఖ్యంగా ఆమె రైటింగే సినిమాకు ప్రధాన బలం. ముగ్గురు వ్యక్తుల చుట్టూ అద్భుతమైన భావోద్వేగాలతో కథ సాగింది. విచిత్రమైన వ్యక్తిత్వాలు, తత్ఫలితంగా ఊహించని మలుపులు.. సాఫీగా సాగుతుందిలే అనుకునేలోపు అనుకోని ట్విస్ట్.. ప్రథమార్థం ఆడియన్స్‌ని సీట్ ఎడ్జ్‌లో కూర్చోబెట్టింది దర్శకురాలు కోనా నీరజా. ఇక ద్వితీయార్ధం హీరో పాత్రచిత్రణ సర్కాస్టిగ్గా అనిపిస్తుంది. కట్టుకున్న ఇల్లాలు ఒకవైపు.. తమ బిడ్డను తన కడుపులో మోస్తూ తన తప్పును దిద్దుకున్న ఎక్స్ లవర్ ఒకవైపు.. వీరిద్దరి విషయంలో కృతజ్ఞతాభావంతో ఉండాల్సిన హీరో వారిద్దరి దగ్గర సర్కాస్టిగ్గా బిహేవ్ చేస్తుంటాడు. అసలు తనెందుకు అలా బిహేవ్ చేస్తున్నాడు? అనే విషయాన్ని డైరెక్టర్ సరిగ్గా కన్వే చేయలేకపోయారేమో అనిపిస్తుంది. అసలు హీరో మనసులో ఉద్దేశం ఏంటి? అనేది మనకు అర్థం కాదు. భార్య అంటే ఇష్టం అంటాడు. ఎక్స్ లవర్‌ని ఇంకా ప్రేమిస్తున్నానంటాడు. భార్య సమక్షంలోనే ఎక్స్ లవర్‌తో చనువుగా ఉంటాడు.. ఈ చర్యలన్నీ ఇబ్బందిగా అనిపిస్తాయి. అసలు ప్రథమార్థంలో చూపించిన కథకు కొనసాగింపు ఇది కాదేమో అనిపిస్తుంది ద్వితాయార్థం చూస్తే. ఏదిఏమైనా సెకండాఫ్‌లో కొన్ని సన్నివేశాలు మాత్రం ఆకట్టుకుంటాయి. ముక్కోణపు ప్రేమకథలు మనం ఎన్నో చూశాం. కానీ ఇది విభిన్నమైన ముక్కోణపు ప్రేమకథ. నటీనటులుసిద్ధు ఎప్పటిలాగే తనదైన జోష్‌తో చెలరేగిపోయాడు. ఆద్యంతం అద్భుతమైన నటనతో కట్టిపడేశాడు. టిల్లూ స్క్వేర్‌కు ఇది పూర్తి భిన్నమైన పాత్ర. ఆ పాత్రకు తగ్గట్టు డిగ్నిటీగా, ట్కస్టైలిష్‌గా, సెటైరికల్‌గా, ఎమోషనల్‌గా తనలోని మంచి నటుడ్ని ఆవిష్కరించాడు సిద్ధు. ఇక రాశీఖన్నా తాను మంచి నటిని అని మరోసారి నిరూపించింది. ముఖ్యంగా భర్త గురించి నిజం తెలిశాక, ఆ సంఘర్షణను ఆమె వ్యక్తపరిచిన తీరు చాలాబావుంది. ఇష్టం, కోపం, ప్రేమా అన్నింటినీ పలికించేందుకు అవకాశం ఉన్న పాత్ర రాశీఖన్నాది. ఇక శ్రీనిధి చాలా అందంగా ఉంది. తనది కూడా కథలో చాలా ఇంపార్టెంట్ రోల్. తన పాత్రలో కూడా ఎన్నో సంఘర్షణలుంటాయి. తాను కూడా తన పాత్రకు పూర్తిస్థాయిలో న్యాయం చేసింది. ఇక ఈ ఎమోషన్స్ మధ్య వైవా హర్ష ఆడియన్స్‌కి ఓ రిలీఫ్. కనిపించిన ప్రతిసారీ నవ్వించారు.

సాంకేతికంగాకోనా నీరజ చాలా ట్కస్టైలిష్‌గా ఈ సినిమా తీశారు. మంచి కథ రాసుకున్నారు. డైలాగులు కూడా చాలా చక్కగా, శబ్దసౌందర్యంతో ఉన్నాయి. అయితే.. ద్వితీయార్థం విషయంలో కాస్త జాగ్రత్త పడితే బావుండేదనిపించింది. ఇక ఈ సినిమాకు ప్రధాన బలం తమన్ సంగీతం. పాటలు, నేపథ్య సంగీతం నిజంగా సూపర్. జ్ఞానశేఖర్ ఓ అందమైన పెయింటింగ్‌లా ఈ సినిమాను మలిచారు. ఆయన ఛాయాగ్రహణం ఈ సినిమాకు ఓ ఎస్సెట్. సెకాండాఫ్‌లో ఎడిటింగ్ అవసరం అనిపించింది.మొత్తంగా 'తెలుసుకదా' మంచి షనల్ జర్నీ. యూత్‌కే కాదు, సగటు ప్రేక్షకులకు కూడా నచ్చే అంశాలు ఈ సినిమాలో ఉన్నాయి.బలాలుకథ, ప్రథమార్థం, సంభాషణలు, నటీనటుల నటన, సంగీతం, కెమెరా. బలహీనతలుద్వితీయార్థం, సెకాండాఫ్ స్క్రీన్‌ప్లే, ఎడిటింగ్.రేటింగ్ : 3/5

# బంతి పూలతోటలో ముద్దబంతిలా



యూట్యూబ్ స్టార్ అనన్య శర్మ గురించి ఎంత చెప్పినా తక్కువే. 30 వెడ్స్ 21 అనే వెబ్ సిరీస్‌తో ఈ ముద్దుగుమ్మ మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకుంది. ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ చిన్నది తాజాగా సింపుల్ లుక్‌లో తన క్యూట్‌నెస్‌తో అందరినీ ఆకట్టుకుంటుంది. మరి మీరు కూడా ఆ ఫొటోస్ పై ఓ లుక్ వేయండి.అందాల ముద్దుగుమ్మ అనన్య శర్మ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఈ బ్యూటీ చాయ్ బిస్కెట్, బాయిస్ ఫార్ముల ఛానెల్స్‌లోని షార్ట్ ఫిలిమ్స్‌తో మంచి పాపులారిటీ సంపాదించుకుంది. ముఖ్యంగా 30 వెడ్స్ 21 వెబ్ సిరీస్‌లో ఈమె నటనకు అందరూ ఫిదా అయిపోయారు. ఈ సిరీస్‌తోనే తనకంటూ ఓ స్పెషల్ ఇమేజ్ క్రియేట్ చేసుకుంది ఈ బ్యూటీ.అందాల ముద్దుగుమ్మ అనన్య శర్మ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఈ బ్యూటీ చాయ్ బిస్కెట్, బాయిస్ ఫార్ముల ఛానెల్స్‌లోని షార్ట్ ఫిలిమ్స్‌తో మంచి పాపులారిటీ సంపాదించుకుంది. ముఖ్యంగా 30 వెడ్స్ 21 వెబ్ సిరీస్‌లో ఈమె నటనకు అందరూ ఫిదా అయిపోయారు. ఈ సిరీస్‌తోనే తనకంటూ ఓ స్పెషల్ ఇమేజ్ క్రియేట్ చేసుకుంది ఈ బ్యూటీ.ఈ అమ్మడు వరంగల్ జిల్లా కు చెందినది. కానీ చెన్నైలో వీఐటీలో ఇంజనీరింగ్ చదువుతుంది. చిన్నప్పటి నుంచే ఈ బ్యూటీకి నటన అంటే చాలా ఇష్టం. దీంతో యూట్యూబ్ ఛానెల్‌లో వచ్చిన అవకాశాన్ని అందిపుచ్చుకొని ఇప్పుడు ఏకంగా స్టార్ హీరోల సినిమాల్లో కీలక పాత్రల్లో మెరుస్తుంది.ఈ అమ్మడు వరంగల్ జిల్లా కు చెందినది. కానీ చెన్నైలో వీఐటీలో ఇంజనీరింగ్ చదువుతుంది. చిన్నప్పటి నుంచే ఈ బ్యూటీకి నటన అంటే చాలా ఇష్టం. దీంతో యూట్యూబ్ ఛానెల్‌లో వచ్చిన అవకాశాన్ని అందిపుచ్చుకొని ఇప్పుడు ఏకంగా స్టార్ హీరోల సినిమాల్లో కీలక పాత్రల్లో మెరుస్తుంది.ఈ బ్యూటీ తన నటనతో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది. దీంతో యూట్యూబ్ షార్ట్ ఫిల్మ్‌లో చాలా ఆఫర్స్ రావడంతో చాలా వాటిల్లో నటించి, యూట్యూబ్ స్టార్‌గా పాపులారిటీ సంపాదించుకుంది. తర్వాత సిల్వర్ స్క్రీన్ పై ఎంట్రీ ఇచ్చి, పలు సినిమాల్లో తన నటనతో అందరినీ ఆకట్టుకుంటుంది.ఈ బ్యూటీ తన నటనతో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది. దీంతో యూట్యూబ్ షార్ట్ ఫిల్మ్‌లో చాలా ఆఫర్స్ రావడంతో చాలా వాటిల్లో నటించి, యూట్యూబ్ స్టార్‌గా పాపులారిటీ సంపాదించుకుంది. తర్వాత సిల్వర్ స్క్రీన్ పై ఎంట్రీ ఇచ్చి, పలు సినిమాల్లో తన నటనతో అందరినీ ఆకట్టుకుంటుందిఈ బ్యూటీ ఏకంగా రామ్ చరణ్, గేమ్ చేంజర్, లక్కీ భాస్కర్ వంటి సినిమాల్లో కీలక పాత్రలో నటించి మెప్పించింది. అంతే కాకుండా ప్రస్తుతం ఈ చిన్నది వెబ్ సిరీస్‌లే కాకుండా పలు సినిమాల్లో కూడా ఛాన్స్ కొట్టేసి, వరస ప్రాజెక్ట్‌లతో ఫుల్ బిజీగా ఉన్నట్లు టాక్.ఈ బ్యూటీ ఏకంగా రామ్ చరణ్, గేమ్ చేంజర్, లక్కీ భాస్కర్ వంటి సినిమాల్లో కీలక పాత్రలో నటించి మెప్పించింది. అంతే కాకుండా ప్రస్తుతం ఈ చిన్నది వెబ్ సిరీస్‌లే కాకుండా పలు సినిమాల్లో కూడా ఛాన్స్ కొట్టేసి, వరస ప్రాజెక్ట్‌లతో ఫుల్ బిజీగా ఉన్నట్లు టాక్.ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ ముద్దుగుమ్మ, తాజాగా సింపుల్ లుక్‌లో ఉదయకిరణాలలో తన అంద చందాలతో అందరినీ ఆకట్టుకుంటుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. మరి మీరు కూడా ఆఫొటోస్ పై ఓ లుక్ వేయండి.ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ ముద్దుగుమ్మ, తాజాగా సింపుల్ లుక్‌లో ఉదయకిరణాలలో తన అంద చందాలతో అందరినీ ఆకట్టుకుంటుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. మరి మీరు కూడా ఆఫొటోస్ పై ఓ లుక్ వేయండి.

# మరోసారి గొప్ప మనసు చాటుకున్న 'బేబీ' నిర్మాత



టాలీవుడ్ ప్రముఖ నిర్మాత ఎస్కేఎన్ అలియాస్ శ్రీనివాస్ కుమార్ గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. బేబీ సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకున్నారాయన. ప్రస్తుతం ప్రభాస్ ది రాజాసాబ్ తో పాటు పలు సినిమాలను నిర్మించే పనుల్లో బిజీగా ఉంటున్నారు. సినిమాల సంగతి పక్కన పెడితే తన ఉపన్యాసాలు, కామెంట్స్, సోషల్ మీడియా పోస్టులతో తరచూ వార్తల్లో నిలుస్తుంటారు ఎస్కేఎన్. ఒక్కోసారి ట్రోలింగ్, విమర్శలు కూడ ఎదుర్కొంటుంటారు. అయితే ఒక్క విషయంలో మాత్రం ఎస్కేఎన్ ను మెచ్చుకోవచ్చు. కుడి చేత్తో చేసిన సాయం ఎడమ చేతికి కూడా తెలియకూడదన్న మాటను నిజం చేస్తూ గుప్త దానాలు చేస్తుంటారు ఎస్కేఎన్. కష్టాల్లో ఉన్న ఎంతో మందికి ఆపన్న హస్తం అందించారీ నిర్మాత. ఇబ్బందుల్లో ఉన్నామని ఎవరైనా సోషల్ మీడియాలో పోస్ట్ పెడితే చాలు వెంటనే రెస్పాండ్ అవుతారు ఎస్కేఎన్. అన్ని విషయాలు కనుక్కుని మరీ సాయం చేస్తారు. తాజాగా మరోసారి గొప్ప మనసు చాటుకున్నారీ నిర్మాత.ఇటీవల మహేష్ బాబు వీరాభిమాని రాజేష్ అనే వ్యక్తి మరణించాడు. దీంతో ఆయన స్నేహితులు రాజేష్ ఈ విషయాన్ని సోషల్ మీడియాలో షేర్ చేశారు. రాజేష్ కు ఇద్దరు పిల్లలు ఉన్నారని, దాతలు తన కుటుంబాన్న ఆదుకోవాలని బ్యాంక్ కు సబంధించిన వివరాలను షేర్ చేశారు. ఈ పోస్ట్ కాస్త ఎస్కేఎన్ దృష్టి కూడా వెళ్లడంతో వెంటనే ఆయన స్పందించారు.'ఒక హీరో అభిమానిగా నేను మరొక అభిమాని భావోద్వేగాలను, ఉద్వేగాలను అర్థం చేసుకోగలను.

# పవన్ కళ్యాణ్, తారక్, రిజక్ట్ చేసిన సినిమాలతో సూపర్ హిట్ కొట్టిన హీరో



చిత్ర పరిశ్రమలో ఒకరి కోసం రాసుకున్న కథతో మరో హీరో సినిమా చేసి బ్లాక్ బస్టర్ హిట్ అందుకోవడం కామన్. ఇలా చాలా వరకు అందరి హీరోల విషయంలో జరుగుతూనే ఉంటుంది. అంతే కాకుండా ఒక హీరో రిజక్ట్ చేసిన మూవీతో మరో హీరో సూపర్ హిట్ అందువకోవడం కూడా కామన్. అయితే ఓ హీరో ఏకంగా, టాలీవుడ్ స్టార్ హీరోలైన పవన్ కళ్యాణ్, తారక్, అల్లు అర్జున్ రిజక్ట్ చేసిన సినిమాలతో ఏకంగా బ్లాక్ బస్టర్స్ అందుకున్నాడంట. మరి ఇంతకీ ఆ హీరో ఎవరో చూసేద్దామా?టాలీవుడ్ మాస్ మహారాజ్ రవితేజ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఈ హీరో చిత్ర పరిశ్రమలోకి ఎంట్రీ ఇచ్చిన తొలినాళ్లలో చాలా కష్టాలు ఎదుర్కొని, ఇప్పుడు స్టార్‌హీరోగా తన సత్తా చాటుతున్నాయి. అయితే ఈ హీరో పవన్ కళ్యాణ్, తారక్, బన్నీ రిజక్ట్ చేసిన సినిమాలతో ఏకంగా ఆరు బ్లాక్ బస్టర్ హిట్స్ తన ఖాతాలో వేసుకున్నాడంట. ఇంతకీ అవి ఏ సినిమాలంటే?టాలీవుడ్ మాస్ మహారాజ్ రవితేజ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఈ హీరో చిత్ర పరిశ్రమలోకి ఎంట్రీ ఇచ్చిన తొలినాళ్లలో చాలా కష్టాలు ఎదుర్కొని, ఇప్పుడు స్టార్‌హీరోగా తన సత్తా చాటుతున్నాయి. అయితే ఈ హీరో పవన్ కళ్యాణ్, తారక్, బన్నీ రిజక్ట్ చేసిన సినిమాలతో ఏకంగా ఆరు బ్లాక్ బస్టర్ హిట్స్ తన ఖాతాలో వేసుకున్నాడంట. ఇంతకీ అవి ఏ సినిమాలంటే?రవితేజ సినిమాలంటేనే అందరికీ ముందుగా గుర్తు వచ్చే సినిమా ఇడియట్. ఈ మూవీ థియేటర్లలో రిలీజై హిస్టరీ క్రియేట్ చేసిందనే చెప్పాలి. ఇప్పటికి కూడా ఇడియట్ మూవీ టీవీల్లో వస్తుందంటే చాలా మంది టీవీలకే అతుక్కపోతారు. అంతలా ఈ మూవీ ప్రేక్షకులను ఆకట్టుకుంది. అంతే కాకుండా ఈ సినిమాతోనే రవితేజ ఓవర్ నైట్ స్టార్ హీరోల క్లబ్‌లో చేరిపోయాడు. అయితే ఈ మూవీని ముందుగా దర్శకుడు పవన్ కళ్యాణ్‌తో తీయాలి అనుకున్నాడంట. కానీ పవర్ స్టార్ ఈ మూవీని రిజక్ట్ చేయడంతో రవితేజ ఈ సినిమా తీసి బ్లాక్ బస్టర్ హిట్ తన ఖాతాలో వేసుకున్నాడు.రవితేజ సినిమాలంటేనే అందరికీ ముందుగా గుర్తు వచ్చే సినిమా ఇడియట్. ఈ మూవీ థియేటర్లలో రిలీజై హిస్టరీ క్రియేట్ చేసిందనే చెప్పాలి. ఇప్పటికి కూడా ఇడియట్ మూవీ టీవీల్లో వస్తుందంటే చాలా మంది టీవీలకే అతుక్కపోతారు. అంతలా ఈ మూవీ ప్రేక్షకులను ఆకట్టుకుంది. అంతే కాకుండా ఈ సినిమాతోనే రవితేజ ఓవర్ నైట్ స్టార్ హీరోల క్లబ్‌లో చేరిపోయాడు. అయితే ఈ మూవీని ముందుగా దర్శకుడు పవన్ కళ్యాణ్‌తో తీయాలి అనుకున్నాడంట. కానీ పవర్ స్టార్ ఈ మూవీని రిజక్ట్ చేయడంతో రవితేజ ఈ సినిమా తీసి బ్లాక్ బస్టర్ హిట్ తన ఖాతాలో వేసుకున్నాడు.రవితేజ మూవీస్‌లో అమ్మ నాన్న ఓ తమిళమ్మాయి అనే మూవీ చాలా మందికి ఇష్టం ఉంటుంది. ఈ మూవీ కూడా రిలీజై సూపర్ హిట్ అందుకుంది. అయితే ఈ మూవీ కూడా పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ రిజక్ట్ చేయడంతో రవితేజ వరకు వెళ్లిందంట, అలాగే మాస్ మహారాజ్ కెరీర్‌లోనే బిగ్గెస్ట్ హిట్ మూవీస్‌లో భద్ర ఒకటి. ఈ మూవీని బోయపాటి శ్రీనివాస్ తెరకెక్కించాడు. అయితే ఈ మూవీని దర్శకుడు ముందుగా బన్నీతో తీయాలి అనుకున్నాడంట. కానీ అల్లు అర్జున్ ఈ చిత్రాన్ని డేట్స్ కుదరకపోవడంతో రిజక్ట్ చేయడంతో ఈ ఛాన్స్ రవితేజకు వెళ్లింది. ఈ మూవీతో మరో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్నాడు.రవితేజ మూవీస్‌లో అమ్మ నాన్న ఓ తమిళమ్మాయి అనే మూవీ చాలా మందికి

# అవెంజర్స్‌ని తలపించేలా జై హనుమాన్



'జై హనుమాన్'లో హనుమంతుడిగా రిషబ్‌శెట్టి స్టిల్స్ విడుదలైన నాటినుంచి ఈ సినిమాను ఎప్పుడెప్పుడు చూస్తామా అని ఆడియన్స్ ఆతృతగా ఎదురుచూస్తున్నారు. ఇన్నాళ్లూ ఈ సినిమా ప్రీప్రొడక్షన్ వర్క్ మాత్రమే జరిగింది. బౌండ్ స్క్రిప్ట్ కూడా సిద్ధమైంది. రిషబ్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడమే ఆలస్యం షూటింగ్ మొదలుపెట్టేందుకు దర్శకుడు ప్రశాంత్‌వర్మ రెడీగా ఉన్నారు. ఎట్టకేలకు అందరి ఎదురు చూపులకూ తెరదించుతూ.. ఇన్నాళ్లు 'కాంతార: చాప్టర్ 1' షూటింగ్‌లో బిజీగా ఉన్న రిషబ్.. ఇక 'జై హనుమాన్' సెట్‌లోకి ఎంట్రీ ఇచ్చేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు.డిసెంబర్ నుంచి ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ మొదలుకానున్నది. ఇదొక కల్పిత కథ అని, సంభ్రమాశ్చర్యాలకు లోను చేసేలా ఇందులోని కథ, కథనాలుంటాయని, హాలీవుడ్ 'అవైంజర్స్' చిత్రాన్ని తలపించేలా ఈ చిత్రం తెరకెక్కనున్నదని ఫిల్మ్‌నగర్ సమాచారం.


Published by Goli Sammi reddy , Owned by VIJETHA PUBLICATIONS, H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209, Printed at VIJETHA GRAPHICS & OFFSET PRINTERS, H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209 and Published at H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209 Editor: Pittala Ravinder, Associate Editor NAYANI RAJESH, RNI.No.APTEL/1998/02685, email: charcha123@gmail.com